
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 236, పేజీలు : 10+6 వెల : 6.50



బ్రామ్మాణితో హైదరాబాద్ ఐటి ఉద్యోగుల భేటీ 3లో
కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి: జంగా గౌతమ్ 6లో


# చంద్రబాబు రిమాండ్

## మరో 11 రోజులు

### అక్టోబర్ 5 దాకా జైలులోనే మాజీ సిఎం

### బాబు అభిప్రాయాలు వర్చువల్‌గా విన్న జడ్జి

### బెయిలు పిటిషన్‌పై నేడు విచారణ

### ఇన్నర్ రింగ్‌రోడ్, ఫైబర్‌నెట్ స్కాంల సిఐడి పిటిషన్లపై కూడా నేడు విచారణ

### తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించలేదని జడ్జి ప్రశ్నకు జవాబుగా చెప్పిన బాబు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి జ్యూడిషియల్ రిమాండ్‌ను అక్టోబర్ 5వ తేది వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది. చంద్రబాబు నాయుడు స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఈ నెల 10వ తేది నుంచి ఉంటున్నారు. ఎసిబి కోర్టు స్కిల్ స్కామ్‌లో వచ్చిన అభియోగాల దృష్ట్యా ఆయనకు 14 రోజులు రిమాండ్‌ను విదించింది. ఈ క్రమంలో ఆయనను అయిదు రోజుల కస్టడీకి సిఐడి కోరింది. ఈ పిటిషన్ విచారించడానికి ముందు చంద్రబాబుకు ఈ నెల 22న ఎసిబి కోర్టు ఈ రోజు వరకు రిమాండ్ విధించింది. ఆ సమయంలో నెల 23, 24తేదిలో సిఐడి కస్టడీకి ఎసిబి కోర్టు న్యాయమూర్తి అనుమతినిచ్చారు. నిబంధనలకు లోబడి ఆయనను ఈ నెల 23, 24కస్టడీకి తీసుకుని విచారించాలని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాది, సిఐడి న్యాయవాది విచారణలో ఉండాలని ఎసిబి న్యాయమూర్తి వెల్లడించారు. కేవలం రెండు రోజులపాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని



ఆదేశించింది. న్యాయమూర్తి ఆదేశాలకు అనుగుణంగా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే సిఐడి అధికారులు విచారణ చేపట్టారు. శనివారం, ఆదివారం సీఐడీ చంద్రబాబు దాదాపు 30 గంటల పాటు ఆయన న్యాయవాది సమక్షంలోనే విచారణ నిర్వహిం చింది. సిఐడి అధికారుల చంద్రబాబును 130వరకు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. చంద్రబాబు విచారణ సందర్భంలో సిఐడి అధికారులను తనపై ఆరోపణలకు ఆధారాలు ఏమిటని ఎదురు ప్రశ్నలు వేసారు. దాంతో సిఐడి అధికారులు కొన్ని ఆధారాలను ఆయన ముందుంచా రంటున్నారు.

విచారణ సందర్భంలో సిఐడి అధికారులు స్కిల్ స్కామ్‌లోని కుట్రకోణం. డొల్ల కంపెనీలు, ఇతర రాష్ట్రాల అధికారులను ఎందుకు ఈ వ్యవహారంలో కీలకంగా తీసుకుని వచ్చారు, ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించారంటూ చంద్రబాబును అడిగారంటున్నారు. కీలకంగా అచ్చెన్ననాయుడి పాత్రను ప్రశ్నించి నట్లు తెలిపారు. ఈక్రమంలో న్యాయమూర్తి ఆదేశించి నట్లుగానే విచారణ సందర్భంలో ఫోటోలు ≫2




చెన్నై-విజయవాడ వందేభారత్ రైలు ప్రారంభం సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో జ్యోతి ప్రజ్వలనచేస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

## చెన్నై-విజయవాడ 'వందేభారత్' ప్రారంభం

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

### విజయవాడ స్టేషన్‌లో జెండా ఊపిన కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** చెన్నై-విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీస్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 9వందేభారత్ రైళ్లను భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. వీటిలో చెన్నై-విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉంది. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే డివిజన్ ఆధ్వ ≫2




## ఇక టిడిపి రాజకీయ కార్యాచరణ కమిటీ

### 14 మంది సీనియర్లతో ఏర్పాటు

### సభ్యులలో బాలకృష్ణ, లోకేష్, అచ్చెన్నాయుడు, యనమల ప్రభృతులు

### జనసేనతో సమన్వయంతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తాజా పరిణామాలకు అనుగుణంగా రాజకీయ కార్యక్రమాల పర్యవేక్షణకు టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. 14 మందితో ఈ కమిటీని పార్టీ ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్ననాయుడు ఏర్పాటు చేసారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వివిధ నేరారోపణలతో సిఐడి కేసు నమోదు చేసిన నేపథ్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై జనసేన పార్టీని సమన్వయం చేసుకుంటూ ఆందోళన చేయాలని, సిఎం జగన్‌కు వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లాలని టిడిపి నిర్ణయం తీసుకున్నాయి.

ఈ క్రమంలో ఇందుకు సంబంధించి నాదెండ్ల మనోహర్ సమన్వకర్తగా జనసేన పార్టీ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో నారా లోకేష్, బీద రవిచంద్ర యాదవ్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కాలువ శ్రీనివాస్, నక్కా ఆనంద్ బాబు, నిమ్మల రామా ≫2

## గ్రామీణ యువతకు 'ఉన్నతి'

### ● 100 రోజుల పాటు వివిధ ఉపాధి కల్పన కోర్సుల్లో శిక్షణ ● శిక్షణ కాలంలో రోజుకు రూ. 272 స్టయిపెండ్ చెల్లింపు ● ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో గరిష్టంగా 18-45 యేళ్ల మధ్య, ఇతర సామాజిక వర్గాల్లో 18-35 యేళ్ల మధ్య వయసు వారికి శిక్షణ ● మొదటి దశలో 25 వేల మందికి శిక్షణ : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువత ఉపాధి కోసం "ఉన్నతి" కార్యక్రమాన్ని ప్రభుత్వం పకడ్బంది అమలు చేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీపథకంపై ఆధారపడ్డ కుటుంబాలకు చెందిన యువతకు 'ఉన్నతి' ద్వారా స్వయం ఉపాధి, వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణను అందించాలని సంకల్పం ప్రభుత్వానిది. ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి జగన్ సంబంధిత అధికార యంత్రానికి మార్గదర్శకాలు జారీ చేసారు.

సిఎంవో కార్యాలయ, సమాచార, పౌరసంబంధాల శాఖ వర్గాల నుంచి లభించిన వివరాలను అనుసరించి గ్రామాల్లో లక్ష్యాలకు మించిన పనిదినాలతో ఉపాధి కూలీలకు అవకాశాలు కల్పించాలి. వారికి నిర్దేశిత దినాలకు అనుగుణంగా ప్రతినిత్యం పనులు అందుబాటులో ఉంచాలి. తద్వారా సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేయాలి. ఇదే సందర్భంలో ఉపాధి కూలీల కుటుంబాలకు చెందిన యువతకు ఆయా వృత్తుల్లో నిపుణ్యతను పెంచాలి. సాధ్యమైనంత వరకు పేద కుటుంబాలనుంచి విద్యారంగం వైపు అత్యధికులను ఆకర్షించాలి. వృత్తి పనుల పట్ల, స్వయం ఉపాధి రంగాల్లో ఆసక్తిని చూపించే యువతకు శాశ్వత జీవనోపాధి కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇందుకు ఉన్నతి కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవాలి. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు, టూవీలర్స్, ఏసీ మెషిన్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రిపేర్, సర్వీసింగ్, ఇంటర్నెటట్ సేవలకు సంబంధించిన సాంకేతిక సేవల తదితర 192 రకాల ఉపాధి, వృత్తి విద్యాకోర్సుల్లో 25వేల మంది యువతీ, యువకులకు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా శిక్షణను ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.

శిక్షణ కాలాన్ని 100రోజులుగా నిర్దేశించుకోవాలి. ఈ పరిమిత కాలంలో రోజుకు రూ. 272 చొప్పున శిక్షణ పొందే యువతకు స్టైఫండ్ చెల్లిస్తారు. ఇదొక నిరంతర ప్రక్రియగా సాగుతుంది. ఈ శిక్షణ కోసం ఇప్పటి వరకు రాష్ట్రంలో 4.75 లక్షల మంది పేద కుటుం బాలకు చెందిన యువతను ప్రాథమికంగా గుర్తించారు. మొదటి దశలో 25వేల మందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యచరణను చేపట్టారు.

ఉన్నతి కార్యక్రమంలో ఆయా ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సుల్లో శిక్షణ పూర్తిగా ఉచితంగా అందజేస్తారు. అంతే కాకుండా వారికి రోజుకు ఉపకార వేతనాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. గరిష్టంగా 100 రోజుల పాటు ఉపకారవేతనం అందజేస్తారు. అయితే ఈ ఉపకారవేతనం అందాలంటే సంబంధిత శిక్షణపొందే యువత శిక్షణాకాలంలో కనీసం 75శాతంహాజరు ఉండాలనే నిబం ≫2



## మళ్లీ 'యువగళం' పాదయాత్రకు సిద్ధం

### రాష్ట్రంలో అరాచక పరిస్థితి: లోకేష్

**విజయవాడ, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉత్తర కోరియా తరహా అరాచక పరిస్థితులు నెలకొన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. జగన్ ఎన్ని అక్రమాలకు పాల్పడినా చంద్రబాబు అరెస్టకు వ్యతిరేకంగా తలెత్తున్న ప్రజాందోళనలను అణచివేయలేడన్నారు. వచ్చేవారం యువగళం పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తానని తెలిపారు. ఆదివారం ఎక్స్‌సామాజిక మాధ్యమం వేదికగాను, పత్రికా ప్రకటనలోను, పార్టీ ముఖ్యనేతలతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లోను ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టను నిరసిస్తూ ఐటీ ఉద్యోగులు ర్యాలీ చేపట్టాలని ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. ఈ ర్యాలీ హైదారాబాద్‌నుంచి రాజమండ్రి వరకు ఉద్దేశించ బడిందన్నారు. తెలంగాణా ≫2



## దేశీయ ఉత్పత్తులనే కొనండి

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** పండుగ సీజన్‌లో ప్రతి ఒక్కరు దేశంలో తయారైన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని 'మన్ కీ బాత్'లో సూచించిన ప్రధాని మోడీ, ప్రపంచ వాణిజ్యానికి ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ కారిడార్ దశాబ్దాల పాటు ఆధారంగా నిలుస్తుం దని అన్నారు. చంద్రయాన్-3 విజయం, జి-20 సదస్సు నిర్వహణ దేశంలో ప్రతి పౌరుని ఆనందాన్ని రెట్టింపు చేశాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా కీలకమైె అంశాలపై ప్రసంగిస్తుంటారు. దీనిలోభాగంగా ఆయన హైద ≫2

## నాలుగు రాష్ట్రాల్లో గెలుపు కాంగ్రెస్‌దే

### వచ్చే ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ధీమా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఈ యేడాది ఆఖరున జరుగనున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికప్పుడు చెప్పాల్సి వస్తే, తెలంగాణలో గెలిచే అవకాశం ఉందని అన్నారు. అలాగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో తప్పనిసరిగా గెలుస్తామని, ఇకపోతే రాజస్థాన్‌లో విజయానికి చాలా చేరువలో ఉన్నామని ఆదివారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన అన్నారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించడం, కాంగ్రెస్ పార్టీ తమ వాదనను చెప్పుకునే అవకాశం ఇవ్వకపోవడం ద్వారా బిజెపి గెలుస్తూ వచ్చిందని రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గ్రహించిందని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికే తాము భారత్ జోడో యాత్ర చేపట్టాల్సి వచ్చిందన్నారు. అయితే తమ యాత్రను తప్పుదారి పట్టించాలని జాతీయ మీడియా, బిజెపి ప్రయత్నం ఎంత ప్రయత్నం చేసినా జనాన్ని నేరుగా కలవడంతో వారి యత్నాలు ఫలించలేదని రాహుల్ గాంధీ అన్నారు. కులగణన యోచన నుంచి నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు



బిజెపి ఎంపి రమేశ్ బిధూడీ లోక్‌సభలో బిఎస్‌పి ఎంపి డానిష్ అలీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఇది బిజెపి పక్కా వ్యూహంలో భాగమేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కేవలం కులగణన ఆలోచన నుంచి దారి మళ్లించేందుకు బిధూడి, నిశికాంత్ దూబె చేసిన ప్రయత్నాలను సభలో అంతా గమనించారని చెప్పారు.

**'ఒక దేశం - ఒకే ఎన్నిక' ఎత్తుగడ కూడా ఇదే..**

దేశంలో ప్రధానమైన అంశాలు ఎన్నో ఉన్నాయని, ఆరోగ్యం, సంపద మధ్య అసమతౌల్యం, తీవ్రమైన నిరుద్యోగం, దిగువ తరగతి కులాలు, ఒబిసిలు, గిరిజన తెగలనుపట్టించుకోకపోవడం అనే పలు అంశాలు ఉన్నాయని ఆయన ≫2

## ప్రమాదంలో రాష్ట్ర భవిష్యత్

### చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయించి జగన్ పైశాచిక ఆనందం

### 'స్కిల్' కేసులో ఆరోపణలపై 'యనమల' సుదీర్ఘ వివరణ



**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలతో హాహాకారాలు చేస్తుంటే, ఆధారాలు లేని స్కామ్‌ల పేరుతోచంద్రబాబును అరెస్టు చేయించి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని, అన్నిరంగాలు నేలమట్టం అయ్యాయని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. వ్యవసాయం సంక్షోభంలోపడిపోయిందని, రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు.. రైతాంగం కష్టాలు అధికమయ్యాయని తెలిపారు.. ఆకాశాన్నంటిన నిత్యా వసరాలధరలు, పన్నుల భారం, యువతను చుట్టుముట్టిన నిరుద్యోగం, ఎయిడెడ్ విద్యాసంస్థల మూసివేత, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లీం మైనారిటీ సబ్ కాంపొనెంట్ నిధుల మళ్లింపు, విద్యుత్ చార్జీల పెంపు, తీవ్ర ఆర్థిక సంక్షోభవం వంటి అంశాలన్నింటిపై సమగ్ర చర్చ జరగాలినస ఉందన్నారు. కానీ ప్రభుత్వం ఈ సమస్యలన్నింటినీ వదిలేసి చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి అసెంబ్లీలో సంబరాలు చేసుకుంటోందన్నారు.

ఏనాడూ అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చ జరిగిన దాఖలాలు లేవన్నారు.. సభలోసమస్యలు వదిలేసి స్తోత్కర్శకాలు విన్పిస్తున్నారన్నారు. అన్నీ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకున్నట్టే అసెంబ్లీలో కూడ తమ పరిపాలనను, తప్పులను ఎవరూ ప్రశ్నించరాదనే ఉద్దేశ్యంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆధారాలు లేని స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో తన వాదన చెప్పుకునే అవకాశం కూడ ఇవ్వకుండా అర్ధాంతరంగా అరెస్టు చేసి కోర్టుల ముందు అబద్ధాలుపెట్టి నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ పోకడ ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాష్ట్ర భవిష్యత్‌కు ప్రమాదంగా మారుతుందన్నారు.. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను చంద్రబాబు కేబినేట్‌కు తెలియకుండా నెలకొల్పారనే ఆరోపణనుద్దేశించి యనమల స్పందిస్తూ అధికారులు ఫైలు పెట్టేముందు జీవో ఇచ్చి తర్వాత కేబినేట్‌లో రాటిఫికేషన్ చేద్దామని రాస్తే సంతకంపెట్టారన్నారు. అదే ఫైలులో విద్యాశాఖ కార్యదర్శి నీలం సహాని, ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్ కల్లాం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు కూడ సంతకాలు పెట్టారన్నారు.. ఆ తర్వాత దఫాలుగా డబ్బులు అడిగేటపుడు విద్యాశాఖ, ఆర్థిక శాఖలో క్రిందిస్థాయి అధికారులు కేబినేట్ రాటిఫికేషన్ చేయలేదని ఎత్తిచూపారని, అయినా పై ముగ్గురు అధికారులు పట్టించుకోలేదని, దీనికి వారిని విచారించరు, వారిని శిక్షించరు.. అప్పటి సిఎంను మాత్రం రహస్యంగా కార్పొరేషన్ పెట్టి ఏదేదో చేసేశారని జైలులో పెడతారని అన్నారు. విశేషమేమిటంటే ఈ ఫైలు కాగితాలు ఎసిబి కోర్టులోసిఐడి దాఖలు చేసిన పత్రాల్లోనే ఉన్నాయని, ఎక్కడా వెతకనక్కర్లేదని కానీ ఎవరూ పట్టించుకోరనిఅన్నారు. అడ్వాన్స్‌గా రూ. 370 కోట్లు ≫2

సప్తగిరుల్లో నేడు కన్నులపండువగా శ్రీవారి రథోత్సవం 2లో



విజయవాడలో ప్రారంభమైన రైలు రెస్టారెంట్

# ‘వందేభారత్’ ప్రారంభం

≫ ర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసారు. రైలు ప్రారంభ సూచకంగా ప్రధాని నరేంద్రమోడీని వర్చువల్‌గా అనుసరిస్తూ పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీ రైల్వే రవాణా వ్యవస్థలో సంచలనాత్మక మార్పులకు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఒకేసారి ఈ రోజు తొమ్మిది ట్రైన్స్ ప్రారంభించి, ఆయన చరిత్రను లిఖించారన్నారు. భారతీయ రైల్వేలకు గర్వకారణ మైన ఈ రైలు రెండు దక్షిణాది రాజధానులైన విజయవాడ- చెన్నైలను కలుపుతుందన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మధ్య మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తాను ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.
స్వదేశీ సెమీ హైస్పీడ్‌తో ఈ రైలు ఉంటుందన్నారు. విజయవాడ- చెన్నైల నడుమ 6.40గంటల వ్యవధిలో ఇది ప్రయాణిస్తుందన్నారు. మార్గ మధ్యంలో ఈ రైలు తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషనుల్లో ఆగుతుందన్నారు. సరికొత్త అత్యాధునిక సాంకేతిక లక్షణాలతో నిండిన ఈ రైలు రెండు దక్షిణాది రాష్ట్రాలను కలుపుతున్న ప్రయాణీకులకు అత్యంత అనుకూలమైనదన్నారు. దేశంలో రైల్వే రంగంలో వస్తున్న సంస్కరణలు, దేశీయ పరిజ్ఞానంతో వస్తున్న సర్వీసులు ప్రధాని మోడీ కృషి ఫలితంగానే చోటు చేసుకున్నాయన్నారు. రైళ్లలో ట్రావెలింగ్ అంటే గతంలో ప్రయాణికులు ఇబ్బందిగా భావించే వారన్నారు. ఇప్పుడు ప్రయాణం సౌకర్యయుతంగా ఉంటుందనే భావన ప్రయాణీకుల్లో పెరిగిందన్నారు. విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్, విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ ఇతర రైల్వే ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆకట్టుకుంటున్న రైలు రెస్టారెంట్**

విజయవాడ రైల్వేస్టేషన్‌కు మరొక ఆకర్షణీయం అంశంగా రైలు రెస్టారెంట్ మారింది. రైలును స్టేషన్ ప్రాంగణంలో నమూనా తరహా స్థిరంగా ఉంచి ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేసారు. పూర్తిగా రైలుగా తరహాలో బోగిలు, బోగిలున్న ఈ రెస్టారెంట్‌లో అత్యాధునిక సదుపాయాలున్నాయి. ఆధునీక విధానంలో షిటింగ్, ఓ స్టార్ హోటల్‌లోని రెస్టారెంట్‌లో ఉండే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసారు. రాష్ట్రీయ వంటకాలతో పాటు వివిధ రాష్ట్రాలు. అంతర్జాతీయ రెస్పీలు ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్ ఈ రెస్టారెంట్‌ను సందర్శించి అబ్బురపడ్డారు. రెస్టారెంట్ పర్యాటకులను ఆకర్షించే దిశలో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఇటీవలే ఈ రెస్టారెంట్‌ను ప్రయాణీకులతో పాటు, ఇతరులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

# చంద్రబాబు రిమాండ్

≫ గాని, వీడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరికను న్యాయవాదులుగాని, అధికారులుగాని పాటించాలని. ఆదివారం సాయంత్రం కస్టడీ ముగిసిన తరువాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ రోజు సిఐడి చంద్రబాబు విచారణ ముగిసిన వెంటనే చంద్రబాబును సిఐడి అధికారులు ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు ముందు వర్చువల్‌గా హాజరు పరిచారు. ఆ వెంటనే ఎసిబి న్యాయమూర్తి హిమబిందు కస్టడీ ముగిసినందున సిఐడి అధికారులు అక్కడ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. వారు వెళ్లిపోయిన తరువాత న్యాయమూర్తి హిమబిందు చంద్రబాబును ఉద్దేశించి "విచారణ సందర్భంగా సిఐడి అధికారులు ఏమైనా ఇబ్బంది పెట్టారా?, థర్డ్ డిగ్రీ ప్రయోగించారా.?, ఏమైనా ఆరోగ్యం కలిగిందా? వైద్య పరీక్షలు చేయించారా?, న్యాయవాదితో మీకు మాట్లాడే అవకాశం కల్పించారా. అని ప్రశ్నించారు. విచారణలో తనకు అధికారులు ఎటువంటి ఇబ్బంది పెట్టలేదని చంద్రబాబు జడ్జికి చెప్పారు. తాను ఈ కేసులో నిర్దోషినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. అక్రమ కేసులో జైలులో ఉంచి మానసిక క్షోభకు గురిచేస్తున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులకు తాను విచారణలో సహకరించానన్నారు. ఈ కేసులో మీపైన ఆరోపణలు ప్రాథమికమేనని, దీనిపై జ్యుడిషియల్ విచారణ జరుగుతుందని, ఈ విషయంలో ఆయన ఆందోళన చెందాల్సిన అవసరంలేదని న్యాయమూర్తి చంద్రబాబుతో వ్యాఖ్యానించారు. సిఐడి అధికారులు 600వరకు వివిధ ఆరోపణాంశాలపై 2000పేజీల నోట్‌ఫైల్ ఉందని, దీనిపై విచారణ జరుగాల్సి వుందని న్యాయమూర్తి చంద్రబాబుకు స్పష్టం చేసారు. అందుకోసమే చంద్రబాబు రిమాండ్ విధిస్తున్నామని స్పష్టం చేసారు. ఆయనకు రిమాండ్‌లో ఇబ్బందులు వచ్చిన ఎసిబి కోర్టు తెలియజేయాలని న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై రేపు విచారిస్తామని న్యాయమూర్తి తెలిపారు. ఆ తరువాత ఆయనకు మరో 11 రోజులు అంటే అక్టోబరు 5వరకు రిమాండ్‌ను విధిస్తూ ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో సిఐడి చంద్రబాబు మరి కొన్ని రోజులు కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ వేయాలని తన న్యాయమూర్తులతో సమాలోచన చేస్తుంది. చంద్రబాబుపై సిఐడి ఎసిబి కోర్టులో ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్ స్కామ్‌లకు సంబంధించిన పీటీ వారెంట్లపై ఎసిబి విచారించనున్నది. చంద్రబాబు క్వాష్ పిటిషన్ సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వస్తుంది. ఇక సిఐడి చంద్రబాబు రిమాండ్ పిటిషన్‌పై మెమో దాఖలు చేసిన సందర్భంలో ఆయన న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. న్యాయమూర్తి ఈ రోజు వివిధంశాలకు సంబంధించి చంద్రబాబు న్యాయవాదులు వరుస పిటిషన్లు దాఖలు చేస్తుండటం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# గ్రామీణ యువతకు ‘ఉన్నతి’

≫ ధన కచ్చితంగా పాటించాల్సి ఉంది. ఏడాదిలో 100 రోజుల పనులు పూర్తి చేసుకున్న కుటుంబాలను గుర్తించి ఆయా కుటుంబాల్లో యువతకు శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో గరిష్టంగా 18-45 ఏళ్ల మధ్య, ఇతర సామాజిక వర్గాల్లో 18-35 ఏళ్ల మధ్య వయస్సు గలవారు, ఈ శిక్షణ కార్యక్రమాలకు అర్హులుగా నిర్ధారించారు, గరిష్టంగా 100 రోజుల పాటు ఉపాధిపనులకు వెళ్లేకుటుంబాల్లో 4,75,327మంది యువతీ, యువకులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారికి ఎస్ఇఇడిఎపి (సీడాప్), ఆర్ఎస్ఇటిఐ, కేవికే సంస్థల ద్వారా ప్రభుత్వ శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయించారు. ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధి హామీ పథకం సిబ్బంది సాయంతో సంబంధిత కుటుంబాలకు ప్రత్యక్షంగా సందర్శించి శిక్షణ పొందేందుకు ఆసక్తిగల యువత పేర్లను నమోదు చేసుకుంటారు. ఆ తరువాత అర్హులైన వారికి శిక్షణను అందిస్తారు. ఇదే సందర్భంలో గ్రామీణ యువతకు కనీసంగా 10వ తరగతి విద్యార్హత ఉండేలా చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. వివిధ కారణాలతో పాఠశాల విద్యలోను డ్రాపావుట్స్‌గాఉన్న యువతను గుర్తించి వారిని చదువుదిశగా మోటీవేట్ చేయాల్సి వుంటుంది. వారిని సార్వత్రిక పాఠశాల ద్వారా ఓపెన్ టెన్త్‌కు ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన రీతిలో వారికి అవగాహనకల్పించాలి. కీలకంగా ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీతోఫాలకు 10వ తరగతిని కనీస అర్హతగా చేసింది. ఈ విషయాన్ని వివరించి, ప్రతి యువకుడు 10వ తరగతిచదివేవిధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లోను కచ్చితంగా 10వ తరగతి, ఇంటర్ కనీస అర్హతగా ఉన్న క్రమంలో వారిని సార్వత్రికవిద్యావిధానం దిశలోనే వాటిని పూర్తి చేయించాల్సి వుంది. ప్రభుత్వం పాఠశాల విద్యావిధానం తీసుకుని వచ్చిన విద్యావిధానంలో సంస్కరణలను గ్రామాల్లో వివరించి. పేద కుటుంబాల పిల్లలు విధిగా బడులకు వెళ్ళే దిశలో ప్రోత్సహించాలి. ప్రభుత్వ నూతన విద్యా ముసాయిదాలో చదువు పూర్తయిన వెంటనే ఉపాధి, ఉద్యోగాలు రాష్ట్రీయం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందువలన పేద కుటుంబాల విద్యార్థులు చదువు దిశలో ప్రోత్సహించాలని సిఎం జగన్ ఆదేశించారు.




ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీకి అస్సామీ ‘సొరై’ని బహూకరిస్తున్న దృశ్యం

# కార్యాచరణ కమిటీ

≫ నాయుడు, నందమూరి బాలకృష్ణ, పయ్యావుల కేశవ్, ఎం.ఏ షరీఫ్, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కింజరపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడులు సభ్యులుగా టిడిపి పోలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది, ఈ కమిటీ జనసేన పార్టీ సమన్వయ కమిటీతో కోఆర్డినేట్ అవుతుంది, ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుంది. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు, ఇతర కార్యక్రమాల విషయంలో టిడిపి పోలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది. కీలకంగా పార్టీని విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తుంది, చంద్రబాబు అరెస్ట్ అక్రమని ప్రజలకు ఈ కమిటీ వివరిస్తోంది. ఈ క్రమంలో జనసేనతో కలిసి ఐక్య కార్యక్రమాలు చేస్తోంది. మరో వారంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర తిరిగి ఆరంభమవుతున్నందున ఈ కార్యక్రమానికి ఆటంకాలు రాకుండా కార్యచరణ చేపడతారు.

# పాదయాత్రకు సిద్ధం

≫ ప్రభుత్వం ర్యాలీకి అనుమతించినా, ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు నిబంధనల పేరిట అడ్డుకున్నారన్నారు. ఓ ఐటి ఉద్యోగి కారులో వెళ్తుండగా ఆపిన పోలీసులు అతని ల్యాప్‌టాప్‌ను చెక్ చేస్తున్న వీడియోను లోకేష్ విడుదల చేసారు. ఐటి ఉద్యోగుల కారు ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారని పేర్కొన్నా రన్నారు. పౌరుల ఫోన్‌లలోని వాట్సాప్ మెసెంజర్ యాప్‌ను పోలీసులు తనిఖీ చేయడం దారుణమన్నారు. ఇవి ఆందోళనలను కలిగించే పరిస్థితులన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోను ఒక వ్యక్తి యొక్కగోప్యతను హరించవద్దన్నారు. ఏపిలో ఆ విధంగా జరుగడం లేదన్నారు. ఉత్తర కొరియాలో తరహాలో ఏపిలో ప్రజాస్వామ్య సూత్రాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారన్నారు. ఐటీ ఉద్యోగులు ర్యాలీని ఆపేందుకు పోలీసుల మోహరింపు సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అరెస్ట్, ప్రభుత్వ విధానాలపై ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలన్నారు. తాను పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేసారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:24/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 961785
2nd Prize Rs.7000/- 96806
3rd Prize Rs.3500/-
01638 02924 27685 39156 61040
66358 71555 84373 86051 98275
4th Prize Rs.200/-
0290 1658 1678 2873 3668 4731 4852
4903 6422 6982
5th Prize Rs.100/-
2024 2572 4193 4271 4676 6618 8729
8802 9337 9769
6th Prize Rs.50/-
0126 1979 3354 4915 6549 7885 8955
0166 1991 3384 4974 6557 7930 9006
0750 2306 3425 5133 6573 7999 9069
0773 2381 3457 5274 6612 8216 9187
0850 2386 3750 5275 6951 8236 9313
0881 2472 4213 5464 7030 8245 9366
0900 2478 4324 5550 7335 8264 9416
1073 2585 4399 5715 7485 8373 9508
1108 2650 4435 5792 7496 8395 9587
1219 2737 4452 5797 7533 8422 9755
1313 2774 4575 5979 7639 8481
1437 2882 4734 6038 7650 8549
1448 2901 4799 6346 7733 8777
1539 3116 4812 6479 7738 8787
1953 3202 4843 6521 7811 8953

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 423169
2nd Prize Rs.7000/- 05813
3rd Prize Rs.3500/-
06376 06652 26935 32778 63575
71442 73630 77154 85295 92100
4th Prize Rs.200/-
0230 2863 3482 3699 4027 4291 5535
7830 9376 9484
5th Prize Rs.100/-
0104 0985 1903 3965 4485 6013 7719
8466 8988 9994
6th Prize Rs.50/-
0194 1334 3272 4692 6113 7114 8456
0357 1384 3352 4732 6252 7146 8477
0399 1494 3478 4866 6256 7167 8664
0540 1562 3560 4940 6278 7171 8823
0551 1730 3618 5040 6386 7201 9015
0592 1731 3623 5131 6439 7318 9477
0775 1732 3632 5142 6485 7543 9538
1025 1893 3935 5334 6522 7736 9571
1043 2024 4089 5699 6585 7785 9572
1078 2072 4193 5747 6757 7814 9597
1160 2341 4225 5750 6947 7854
1219 2342 4245 5756 6963 8003
1281 2468 4446 5796 7002 8006
1317 2496 4468 5869 7003 8270
1333 2870 4593 5913 7083 8455

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:24/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 132314
2nd Prize Rs.7000/- 10210
3rd Prize Rs.3500/-
02284 14445 21647 34097 35650
46755 64985 73884 76665 96306
4th Prize Rs.200/-
0247 0342 1554 4379 4589 5418 5838
6829 7339 9205
5th Prize Rs.100/-
0696 2446 2470 2592 2790 2896 7438
7926 8795 9970
6th Prize Rs.50/-
0006 1283 2880 3757 6173 7554 9152
0518 1296 2882 4073 6198 7575 9204
0540 1511 2928 4143 6363 7698 9230
0580 1552 2949 4321 6663 7748 9307
0594 1741 2952 4322 6721 7775 9324
0609 1750 2992 4780 6744 7986 9511
0866 1814 3002 4818 6824 7989 9898
1074 1823 3014 5333 6876 8168 9926
1143 2130 3070 5360 6936 8242 9977
1187 2375 3118 5381 7053 8478 9987
1218 2580 3281 5464 7162 8525
1232 2661 3310 5525 7178 8655
1257 2739 3401 5611 7346 8839
1269 2744 3668 5716 7378 8887
1281 2757 3702 6115 7463 8992

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 689927
2nd Prize Rs.7000/- 72784
3rd Prize Rs.3500/-
05218 05827 22569 27474 37367
47053 54114 60813 73309 95883
4th Prize Rs.200/-
0640 4339 4624 5023 5429 5601 6363
6695 8046 8321
5th Prize Rs.100/-
1509 2500 3276 3283 4222 4237 4768
8400 9213 9313
6th Prize Rs.50/-
0035 1345 2918 4949 5994 7174 8780
0235 1459 2945 4986 6051 7288 8883
0277 1506 3005 5008 6092 7358 8931
0382 1573 3101 5074 6109 7433 9024
0413 1646 3321 5097 6424 7538 9084
0427 1909 3497 5172 6441 7762 9158
0498 1926 3596 5279 6565 7782 9247
0759 1983 3774 5350 6611 7971 9423
0812 2120 3839 5443 6643 7984 9565
0894 2208 3957 5467 6696 8120 9900
0944 2319 4083 5623 6896 8231
0951 2590 4270 5652 6963 8448
0970 2792 4285 5739 7028 8613
1076 2824 4513 5916 7117 8633
1112 2889 4618 5988 7151 8672

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:24/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 365210
2nd Prize Rs.7000/- 79120
3rd Prize Rs.3500/-
04932 05189 06825 45421 58825
69117 69401 74645 92403 99180
4th Prize Rs.200/-
0022 1269 2176 3251 4605 6011 8191
8743 9167 9904
5th Prize Rs.100/-
0366 1683 2430 5209 5808 6325 6942
7560 8318 9361
6th Prize Rs.50/-
0014 1579 3157 4682 5841 7116 8755
0183 1920 3178 4788 5954 7318 8919
0293 2145 3280 4956 6068 7393 9015
0309 2148 3306 5012 6084 7437 9257
0326 2162 3359 5127 6341 7505 9318
0419 2244 3407 5265 6370 7601 9355
0508 2340 3451 5275 6372 7622 9364
0520 2391 3820 5281 6523 7699 9687
0888 2466 3882 5379 6548 7700 9735
0939 2616 4024 5386 6646 7709 9842
0961 2677 4172 5388 6759 8247
0985 2721 4291 5494 6810 8522
0995 3037 4408 5572 6987 8684
1407 3040 4542 5595 7072 8705
1571 3094 4610 5730 7098 8752

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 479526
2nd Prize Rs.7000/- 76488
3rd Prize Rs.3500/-
26852 34931 38232 52580 67689
76054 86805 91344 92706 93854
4th Prize Rs.200/-
1690 2775 3408 3422 5053 6665 7438
7498 7670 7751
5th Prize Rs.100/-
0274 0415 0622 1755 2371 3371 3489
3720 6291 6574
6th Prize Rs.50/-
0161 1143 2801 4143 5672 7175 8952
0192 1406 2821 4167 5680 7284 9025
0209 1489 2865 4184 5720 7432 9127
0279 1711 2920 4205 5955 7458 9324
0316 1759 3055 4289 6014 7521 9521
0369 2142 3253 4294 6331 7567 9627
0426 2232 3439 4318 6498 7654 9738
0449 2278 3601 4541 6695 7721 9739
0471 2484 3633 4596 6723 7922 9744
0475 2485 3668 4637 6743 8072 9823
0799 2563 3915 5159 6798 8165
0825 2643 3997 5385 6884 8181
0857 2720 4000 5517 6976 8349
1008 2766 4007 5546 7019 8409
1092 2789 4090 5585 7107 8791

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:24/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 675833
2nd Prize Rs.7000/- 78094
3rd Prize Rs.3500/-
17593 25226 27132 35843 35971
54319 59359 75590 76883 82170
4th Prize Rs.200/-
0582 1512 2369 2571 3790 5918 7119
8067 9074 9886
5th Prize Rs.100/-
0242 0328 1091 1380 2572 5781 6571
6962 9198 9799
6th Prize Rs.50/-
0079 1561 2913 4980 6226 7916 9523
0265 1608 2947 4992 6244 8102 9528
0289 1626 3224 5086 6277 8248 9565
0589 1650 3329 5115 6301 8307 9589
0606 1651 3376 5141 6597 8383 9714
0663 1662 3411 5341 6605 8641 9773
0789 2070 3525 5411 6644 8653 9834
0857 2191 3612 5451 6733 8741 9883
0944 2295 4027 5500 6889 8932 9898
0993 2410 4117 5538 7348 9114 9996
1013 2503 4189 5618 7556 9131
1134 2558 4474 5622 7636 9205
1173 2703 4542 5692 7884 9234
1248 2899 4567 5774 7904 9254
1510 2904 4800 5812 7909 9311

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 719189
2nd Prize Rs.7000/- 16507
3rd Prize Rs.3500/-
05285 50116 53824 60913 67757
68992 85699 88940 91641 95887
4th Prize Rs.200/-
0296 1156 1425 1979 2737 5882 5900
6375 7490 9436
5th Prize Rs.100/-
0500 0732 1171 1340 2312 2938 3387
5057 7052 8897
6th Prize Rs.50/-
0142 1549 2753 4243 5652 6892 8568
0432 1657 2794 4269 5838 7007 8749
0519 1810 3104 4402 5854 7082 8769
0623 1827 3139 4424 5931 7109 8965
0656 1858 3223 4543 5941 7127 9089
0683 2098 3357 4613 6000 7132 9157
0769 2281 3428 4783 6070 7164 9371
0777 2378 3483 4885 6079 7269 9400
0838 2409 3540 4950 6251 7631 9493
0901 2438 3675 5080 6285 7844 9935
1003 2440 3712 5143 6611 8059
1038 2492 3730 5209 6613 8082
1357 2549 4083 5369 6718 8321
1361 2600 4098 5428 6827 8468
1379 2724 4193 5538 6830 8505

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:24/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 853249
2nd Prize Rs.7000/- 39416
3rd Prize Rs.3500/-
06789 12222 15780 25239 38736
58283 60447 70969 71729 75006
4th Prize Rs.200/-
0105 1503 2062 3580 4086 4488 5016
7686 8006 9141
5th Prize Rs.100/-
0917 1750 4023 5621 5734 5753 6140
6571 7355 8860
6th Prize Rs.50/-
0342 1874 2598 3740 5407 6679 8760
0356 1894 2733 3909 5467 6729 8798
0487 1927 2756 3919 5555 7035 8946
0510 1928 2931 3929 5568 7047 9012
0921 1993 2944 4149 5735 7119 9310
0947 2006 3012 4248 5974 7228 9382
0968 2031 3055 4497 6002 7291 9409
1004 2053 3066 4502 6072 7404 9470
1058 2102 3092 4525 6150 7581 9601
1126 2131 3289 4701 6301 7649 9666
1256 2288 3313 4808 6351 7946
1273 2371 3368 4830 6439 8106
1434 2392 3486 4899 6538 8107
1781 2477 3658 4976 6551 8295
1856 2500 3669 5030 6585 8411

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 362700
2nd Prize Rs.7000/- 45348
3rd Prize Rs.3500/-
05574 10345 16386 21355 45244
46872 75695 81952 84621 85654
4th Prize Rs.200/-
1413 3027 4881 5189 7043 7386 8413
8446 8826 9319
5th Prize Rs.100/-
0136 1491 2817 3616 3997 5418 5811
7428 7835 9888
6th Prize Rs.50/-
0178 2376 3850 5098 6838 8013 9260
0285 2397 3887 5145 6889 8059 9282
0297 2472 4120 5217 6940 8519 9396
0729 2583 4201 5349 7005 8543 9521
1024 2653 4204 5583 7073 8660 9526
1088 2838 4257 6051 7133 8726 9544
1155 2860 4287 6076 7222 8748 9715
1246 2948 4292 6098 7413 8804 9794
1550 3063 4634 6130 7465 8842 9845
1811 3303 4659 6257 7545 8857 9933
1872 3319 4744 6309 7636 8883
1880 3332 4797 6452 7729 9022
2039 3421 4817 6538 7849 9045
2116 3511 4848 6583 7959 9155
2151 3615 5091 6657 7999 9199

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:24/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 514816
2nd Prize Rs.7000/- 93632
3rd Prize Rs.3500/-
14308 25517 36823 47114 58222
69245 71356 71921 82441 93220
4th Prize Rs.200/-
0252 1399 2309 4482 6469 7283 7511
8741 8852 9150
5th Prize Rs.100/-
0736 1748 2870 3547 4170 4510 4535
7697 8130 9174
6th Prize Rs.50/-
0080 1441 3113 5373 6446 8029 9499
0091 1565 3160 5395 6486 8212 9522
0151 1740 3255 5433 6555 8279 9554
0251 1874 3391 5446 6865 8615 9557
0355 1904 3569 5465 7017 8680 9602
0451 1913 3652 5557 7046 8831 9667
0504 1994 3712 5794 7059 8870 9680
0620 2082 4056 5804 7213 8918 9708
0830 2318 4083 5922 7533 9002 9799
0841 2428 4692 5960 7535 9305 9930
1156 2749 4773 6042 7537 9310
1241 2798 4847 6055 7546 9333
1264 2807 4986 6194 7628 9358
1300 2883 5054 6203 7892 9449
1416 2912 5333 6312 8015 9473

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 135994
2nd Prize Rs.7000/- 79765
3rd Prize Rs.3500/-
13721 24309 35677 46479 57198
68260 68607 79212 81711 92237
4th Prize Rs.200/-
0714 0746 1837 2948 4152 4361 5163
5386 8170 8271
5th Prize Rs.100/-
1834 2159 3551 3898 6331 6488 7134
7691 8873 9875
6th Prize Rs.50/-
0011 0990 3208 4695 6533 7813 9236
0027 1093 3344 4809 6663 8042 9350
0168 1442 3470 4943 6680 8250 9415
0283 1669 3529 4988 6713 8264 9430
0382 1690 3540 5188 6803 8279 9578
0482 1720 3630 5215 6942 8303 9603
0493 1848 3727 5282 7016 8436 9624
0512 2248 4163 5308 7032 8576 9823
0562 2394 4298 5569 7281 8736 9885
0662 2614 4426 5751 7313 8827 9970
0747 2707 4457 5942 7391 8851
0753 2772 4495 6179 7502 8880
0839 2803 4559 6340 7549 9027
0920 2840 4580 6351 7567 9131
0921 3161 4647 6436 7701 9191

# ప్రమాదంలో రాష్ట్ర భవిష్యత్

≫ విడుదల చేసి కోట్ల కుంభకోణానికి చంద్రబాబు కుట్ర పన్నారనే ఆరోపణకు యనమల సమాధానంగా చెబుతూ, సిఐడి అన్ని కోర్టులను ఇదే వాదనతో నమ్మించాలని చూస్తోందని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో విచారణలో మనీలాండరింగ్ చట్ట సెక్షన్ 50కింద సాక్ష్యం ఇస్తూ అప్పటి స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ప్రేమ్ చంద్రారెడ్డికి రూ.370 కోట్లు తానే విడుదలచేశానని, ఆర్థిక శాఖకు చెప్పి కేంద్ర సంస్థతో మదింపు చేయించానని తర్వాత తన రిటైర్‌మెంట్ తర్వాత వచ్చిన అధికారులు పర్యవేక్షణకు బాధ్యులని చెప్పారన్నారు. ఈ నిధుల చెల్లింపునకు సంబంధించిన ఫైళ్లు కూడ ఎసిబి కోర్టు దాఖలు చేసిన పనరతాల్లోఉన్నాయన్నారు. ఎవరూ పట్టించుకోరని అన్నారు. ప్రేమ్‌చంద్రారెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో లేనపుడు ఆ నిధులు విడుదల చేసిన ఐవైఆర్‌కృష్ణారావు, అజయ్ కల్లాం, పివి రమేష్, సునీత ఎవరూ బాధ్యులు కానపుడు అప్పటి సిఎం చంద్రబాబు మాత్రమే బాధ్యుడు అవుతారని అనటం దుర్మార్గపు వాదన కాదా? అని యనమల స్పందించారు. ఆదాయపు పన్నుకేసులో మనోజ్ అనే వ్యక్తి చంద్రబాబుకు డబ్బులు ఇచ్చానని చెప్పారు. అనే ఆరోపణపై యనమల మాట్లాడుతూ, ఆదాయపుపన్ను పై మీ సంజాయిషీ ఏమిటని రెండేళ్ల క్రితం నోటీసులు ఇచ్చారని, అదే మనోజ్ అనే వ్యక్తి తనను మానసిక ఒత్తిడికి గురిచేసి, భయపెట్టి ఆ స్టేట్‌మెంట్‌పై సంతకం పెట్టించారని కేంద్రప్రభుత్వానికి అపుడే తెలియజేశాడని అన్నారు. అలా వచ్చిన నోటీసులో రెండు సంవత్సరాల నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని, అదాయపు పన్ను శాఖ ఇంతవరకూ ఏ రకమైన చర్యలు తీసుకోలేదన్నారు.. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చందమామ కథలు అల్లుతూ సిఐడి చేత చిలకపలుకులు పలికిస్తోందన్నారు. చంద్రబాబుకు పిఎస్‌గా పనిచేసిన పెండ్యాల శ్రీనివాస్ ఆగస్టు నెలాఖరు వరకు సెక్రటేరియట్‌లో ప్లానింగ్ విభాగంలో ఉద్యోగ బాధనయతలు నిర్వర్తించారని, గత రెండేళ్లుగా సిఐడి ఏ రోజు ఆయన్ని పిలవలేదని, ఆయన ఆరోగ్యరీత్యా సెలవు దరఖాస్తు పెట్టి అమెరికాలోబంధువలు సహకారంతో వైద్యపరీక్షల కోసం వెళితే ఆయన విదేశాలకు పారిపోయాడని మీడియాలోనూ, కోర్టుల ముందు విపరీతమైన దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. స్కిల్ కార్పొరేషన్ మీద దర్యాప్తు చేస్తున్న సిఐడి సంస్థ లేదా విజిలెన్స్ లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శ్రీనివాస్‌కు నోటీసులు ఇచ్చారని, ఆగస్టు 23న సెలవు దరఖాస్తు పెట్టి అమెరికా వెళ్తుతున్నానని తెలియజేశారని అన్నారు. తర్వాత సెలవుని నిర్ధారిస్తూ ఉత్తరాలు రాశాడంటూ, ఏదో ఆయన శాశ్వతంగా వెనుకకు రాడు అన్నట్టుగా ఆయన పేరును ఇష్టం వచ్చినట్టు వాడు తున్నారని, రెండేళ్లుగా సెక్రటేరియట్‌లో ఉద్యోగం నిర్వహిస్తున్నపుడు ఆయన్ని ఎందుకు విచారించలేదో, ఇపుడు ఆయనపై ఎందుకు దుష్ప్రచారం చేస్తున్నారో సిఐడి చెప్పాలన్నారు.

# దేశీయ ఉత్పత్తులనే కొనండి

≫ రాబాద్‌కు చెందిన ఆకర్షణ సతీశ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆకర్షణ సతీశ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతోంది. పుస్తక పఠనం ఉన్న ఆసక్తితో ఇతరులను కూడా చదివించాలని ప్రయత్నిస్తోంది. తండ్రి డా. సతీశ్‌కుమార్ ప్రోత్సాహంతో పుస్తకాలను సేకరించడం అలవాటు చేసుకుంది. అంతేకాకుండా ఆస్పత్రి అధికారుల అనుమతితో ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో, పలు ప్రాంతాలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. చిన్న వయసులోనే సమాజానికి తన వంతు కృషి చేస్తున్నందుకు ఈ కార్యక్రమం ద్వారా ఆకర్షని ప్రధాని మోడీ అభినందించారు. ‘ఆకర్షణ సతీశ్ చదవడం, కొత్త విషయాలను నేర్చుకోవడంతో ఉన్న ఆనందాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ బాలిక కృషికి నా అభినందనలు. ఆకర్షణను చూసి గర్విస్తున్నాను’ అని అన్నారు. చిన్నారి ప్రయత్నానికి మెచ్చిన రాష్ట్రపతి ముర్ము నుంచి కూడా గతంలోనూ ఆ బాలికకు ప్రశంసలు లభించాయి.

# నాలుగు రాష్ట్రాల్లో గెలుపు కాంగ్రెస్‌దే

≫ అన్నారు. ఈ అంశాలపై బిజెపి ఎటువంటి పట్టింపు లేకుండా ఉన్నదని ఆయన తెగేసి చెప్పారు. ఇదిలా ఉండగా ఈ సమస్యలన్నీ పక్కనపెట్టి ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ అనే అంశాన్ని లేవనెత్తడం వెనుక బిజెపి ఉద్దేశాలు తాము గ్రహించగలమని అన్నారు. వ్యాపారవేత్తల నుంచి ఎలాంటి మద్దతు లేకుండా తమపై (కాంగ్రెస్ పార్టీ) ఆర్థిక దాడులు జరిపించారని ఆరోపించారు. ‘ఇవాళ దేశంలోని ఏ వ్యాపారవేత్తనైనా అడగండి.. ఒక విపక్ష పార్టీకి మద్దతు చేస్తే వారికి ఏం జరిగిందో తెలుసుకోండి. మాపై ఆర్థిక దాడులు జరిగాయి. మీడియా దాడులు జరిగాయి. మేము ఇప్పుడు ఒక రాజకీయ పార్టీగా పోరాటం చేయడం లేదు. దేశం కోసం, ఐడియా ఆఫ్ ఇండియా కోసం పోరాడుతున్నామన్నారు.

# సప్తగిరుల్లో నేడు కన్నులపండువగా శ్రీవారి రథోత్సవం

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరుగుతున్న స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగింపుఘట్టానికి చేరుకున్నాయి. పవిత్రమైన తొమ్మిదిరోజుల ఉత్సవాలలో ఎనిమిదివరోజు నేడు ఉదయం రథోత్సవం జరుగుతుంది. ఉదయం బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధానమైన మరోఘట్టం రథోత్సవం కావడంతో ఉభయదేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్టింపజేస్తారు. ఆలయమాడవీధులలో భక్తులే గుర్రాలుగా రథాన్ని లాగి భక్తిపారవశ్యులవుతారు. శ్రీవారికి ఆలయం వద్దనుంచి ఆలయ తిరుమాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పిస్తారు. గోవిందనామ సంకీర్తనలు, పలు రకాల భజనల నినాదాలు తిరుమలగిరులను మిన్నుముట్టుతాయి. శ్రీవారు గరుడధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన రథంపై విహరిస్తాడు. రథోత్సవం సందర్భంగా టిటిడి అనేక జాగ్రత్తలు తీసుకుంది. రథానికి తాళ్లుకట్టి వీధులలో భక్తులు, టిటిడి అధికారులు అందరూ సేవకులుగా ముందుకులాగి గోవిందుని సేవలో తరిస్తారు.

## వారం - వర్జ్యం

**25-9-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి రా.2.51; ఉత్తరాషాఢ ఉ.11.54
వర్జ్యం: మ.3.32-4.59
దుర్ముహూర్తం: మ.12.23-1.11
మరల మ.2.47-3.36
శుభ సమయం: ఉ.6.00-6.40
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అనుకూలం. స్వల్ప ధన లాభ సూచన. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**వృషభం:** నిదానమే ప్రధానమన్న విధంగా వ్యవహరిస్తారు. బ్యాంక్ లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం:** ఆర్థికంగా బాగుంటుంది. బ్యాంక్ లావాదేవీలు లాభిస్తాయి. విభేదాలు సద్దుమణుగుతాయి.

**కర్కాటకం:** లీజులు, కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆధ్యాత్మిక చింతన కలిగి వుంటారు. ఖర్చులు అధికం.

**సింహం:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు సానుకూల పడతాయి.

**కన్య:** కష్టించే తత్వం అలవరచుకుంటారు. ఇతరులకు మీ వంతు సహాయం అందిస్తారు.

**తుల:** వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. పనులు సానుకూల పడతాయి. స్వల్ప ధన లాభం.

**వృశ్చికం:** దీర్ఘాలోచనలు సాగిస్తారు. పరపతి కలిగిన వారితో పరిచయం. వాహనం కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగాల్లో సానుకూలం. సందర్భోచితమైన ప్రసంగాలు చేస్తారు.

**మకరం:** సమస్యలు పరిష్కరించుకుంటారు. ఓర్పు, నేర్పులతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** కొత్తదనం కోరుకుంటారు. గోప్యంగా వ్యవహరిస్తారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు.

**మీనం:** కచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులకు సంబంధించిన వస్తువులు, పత్రాలు దగ్గర వుంచుకోకండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-09Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:20 AM Page 1



# చంద్రబాబుకు మీ మద్దతు చూసి గర్వపడుతున్నా


రాజమహేంద్రవరంలో నారా బ్రాహ్మణిని కలిసిన హైదరాబాద్ ఐటిఉద్యోగులు

## రాజమహేంద్రవరానికి తరలివచ్చిన హైదరాబాద్ ఐటి ఉద్యోగులతో నారా బ్రాహ్మణి

## పోలీసులు వాహనదారుల ఫోన్ చాటింగ్‌లు చెక్‌చేయటం షాక్‌కు గురిచేసింది

## ఎపిలో పోలీసులు ఆంక్షలు, బెదిరింపులతో ఇబ్బందులు పెట్టారు: హైదరాబాద్ ఐటి ఉద్యోగులు వెల్లడి

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో వివిధ కంపెనీల్లోపనిచేస్తున్న ఐటి రంగ ఉద్యోగులు ఆదివారం రాజమండ్రికి వచ్చిన నారా బ్రాహ్మణిని కలిసి చంద్రబాబు అరెస్టు పూర్తిగా అక్రమమని, ఒక విజనరీ లీడర్‌ను జైలులో పెట్టటం చాలా బాధ కల్గిస్తోందని అన్నారు. హైదరాబాద్ ఐటి రంగ ఉన్నతికి ఎంతోకృషి చేసి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు నాయుడు అరెస్టు కక్షపూరిత చర్యఅని ఐటి ఉద్యోగులు అన్నారు. చంద్రబాబు అరెస్టును ఏ ఒక్కరు కూడ జీర్ణించుకోలేకపోతున్నారని, తెలుగుజాతి కోసం, యువత కోసం నిత్యం శ్రమించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు.. హైదరాబాద్‌లో పనిచేస్తున్న తాము రాజమహేంద్ర వరం వస్తుంటే ఎపి పోలీసులు అనేక ఆంక్షలు పెట్టి ఇబ్బందులుపెట్టారని అన్నారు. సొంత రాష్ట్రానికి వస్తుంటే అడ్డంకులు, కేసులు పెడతాం అనే బెదిరింపులు ఏంటో అర్థం కావటం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.. తమ ఫోన్లు కూడ పోలీసులు తీసుకున్నారని, వాట్సాప్ చాటింగ్ కూడ చెక్ చేశారని హైదరాబాద్ నుంచి వచ్చిన ఆ ఉద్యోగులు తెలిపారు.. ఇక్కడ హోటల్ రూంలోదిగితే పోలీసులు వచ్చి తమను రూంలోపెట్టి తాళాలు వేశారని, అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందోకూడా అర్థం కావటం లేదని అన్నారు. సైబరాబాద్ నిర్మాణంలోచంద్రబాబు చేసిన కృషిని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.. 25 ఏళ్ల క్రితం రాళ్లు, రప్పలతో ఉన్న ప్రాంతం నేడు ఈస్థాయిలో అభివృద్ధిచెంది లక్షల మందికి ఉపాధి నిచ్చే కేంద్రంగా మారటం వెనుక ఉన్న చంద్రబాబు కృషిని ఎవరూ చెరిపివేయలేరని ఉద్యోగులు నారా బ్రాహ్మణితో చెప్పారు.

ఈసందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ, తమకు మద్దతు తెలిపేందుకు హైదరాబాద్ నుంచి వస్తున్న ఐటి ఉద్యోగులపై ఆంక్షలు , బెదిరింపులు దారుణం అన్నారు..వారి చాట్‌లు పరిశీలించటం షాక్‌కు గురిచేసిందన్నారు. పోలీసుల చర్య వ్యక్తిగత గోపత్య హక్కును హరించటమే అన్నారు.. సామాన్య ప్రజల ఫోన్‌లు చెక్ చేసే హక్కు పోలీసులుకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.. అసలు ఏ కారణంతో, హక్కుతోఉద్యోగుల రాకపై ఆంక్షలు పెట్టారో చెప్పాలన్నారు. మీకు తెలిసి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఎపుడైనా ఉందా? అని బ్రాహ్మణి అన్నారు. చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు అనేక వ్యయప్రయాసలు ఓర్చి , ప్రభుత్వ నిర్బంధాలను దాటుకుని వచ్చిన ఉద్యోగులను చూసి తాను గర్వపడుతున్నానని అన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబునాయుడు ఈ కష్ట సమయాన్ని అధిగమిస్తారని, సంక్షోభాలను అవకాశంగా మార్చుకునే శక్తివంతమైన నాయకుడు ఆయన అని అన్నారు. యువత అంతా తమ ఓటు చెక్‌చేసుకోవాలని, రానున్న రోజుల్లో ఓటు హక్కుతో ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఓటు నమెదు చేసుకోవటంతోపాటు, అక్రమంగా ఎవరూ తమ ఓట్లు తొలగించకుండా ప్రజలను చైతన్యపరిచే బాధ్యత తీసుకోవాలని తనను కలిసిన ఉద్యోగులను బ్రాహ్మణి కోరారు.



## చంద్రబాబును అరెస్టు చేసి జగన్ భయపడటం సిగ్గుచేటు

### రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోవటం ఆయన తాత వల్ల కూడా కాదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతనిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబును అరెస్టుచేసి జగన్‌రెడ్డి భయపడటం సిగ్గుచేటని, చంద్రబాబుకు దేశ వ్యాప్తంగా వస్తున్న మద్దతు చూసి జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజల ఆదరణ భయంతోనే ఐటి ఉద్యోగుల కార్ల ర్యాలీని అడ్డుకున్నారని విమర్శించారు.. రాజకీయాల్లో జగన్‌లాంటి పిరికిపందను ఇంతవరకు చూడలేదని అన్నారు.

కార్ల ర్యాలీని అడ్డుకోవటానికి పోలీసులతో సామాన్య ప్రజల్ని ఇబ్బందులు పెడతారా? రాక్షసులకు రాక్షసత్వం నేర్పిందికూడా జగనే అన్నవిధంగా పాలన సాగిస్తు న్నారన్నారు.. అసూయతో రగలిపోయే వారు ఏమీ చేయలేరని, ఇపుడు అధికారబలంతో ర్యాలీని అడ్డుకో వచ్చునేమోకానీ, వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోవటం జగన్ తాతవల్లకూడా కాదన్నారు.

# 'ఉండవల్లి' అవినీతిని బయటపెడతాం



## నీతిమంతుడని నిరూపించుకోగలరా?: బుద్దా వెంకన్న

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ అవినీతిని బయటపెడతానని, ఆయన నీతిమంతుడని నిరూపించుకోగలరా? అంటూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న సవాల్ విసిరారు.. ఉండవల్లిని చూసిఊసరవెల్లికూడ సిగ్గుపడుతోందని ఆయన ఎద్దేవా చేశారు.. ఆదివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుపై సిబీఐ విచారణ, చేయాలని వైకాపా నాయకులు పిల్ వేయటం కక్షసాధింపు చర్యల్లోభాగమే అని అన్నారు. చంద్రబాబుకు స్కిల్‌డెవలప్‌మెంట్ అవినీతిలో ఎటువంటి సంబంధం లేదన్నారు.. కంపెనీలతో ఎటువంటి డీల్ జరగలేదన్నారు. అలాంటపుడు పిల్ వేయటంలో అర్థం లేదన్నారు. లక్షలాది మందికి ఉపాధికల్పిస్తున్న చంద్రబాబుపై బ్లాక్ మెయిల్ రాజకీయాలు మొదలుపెట్టారన్నారు. రాజమండ్రి మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆస్తులన్నీ హైదరాబాద్‌లో ఉంటాయని, రాజమండ్రిలో ఏమీ ఉండవని అన్నారు., సామాన్యుడిలా నాటకాలు ఆడుతుంటారన్నారు. రామోజీరావును ఇబ్బంది పెట్టిన వ్యక్తుల్లో ఉండవల్లి ఒకరని అన్నారు. ఉండవల్లిని చూసి ఊసరవెల్లి కూడ సిగ్గుపడు తోందనిఅన్నారు. ఉండవల్లికి తాడేపల్లి ప్యాలెస్ నుంచి ముడుపులు ముట్టాయనేది అక్షరాల నిజం అని అన్నారు.. మచ్చలేని చంద్రబాబుపై రాజకీయ కక్ష ఎందుకో ఉండవల్లికి అని ప్రశ్నించారు. ఆయన ప్రచారం పిచ్చిఎక్కువ అని అన్నారు.. ఆయన అబద్ధాలను కట్టిపెట్టాలని అన్నారు. బాలకృష్ణ మీసం మీద చేయివేస్తే మీకొచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు.. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో వైఎస్సార్సీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.

రోజా , జోగిరమేష్, కాకాని గోవర్ధన్, గుడివాడ అమర్నాద్‌లకు వారిశాఖలపై ఏమాత్రం పరిజ్ఞానం లేదన్నారు. చంద్రబాబు కుటుంబం నిప్పులాంటిదని, నిప్పుకు ఏనాడూ తుప్పుపట్టదని అన్నారు. ఉండవల్లి జాతకం అంతా బయటపెడతామని, ..దోచుకోలేదని చర్చకు రాగలవా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని, టిడిపి అధికారంలోకి రాగానేఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదనివెంకన్న పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో నెల తరువాత జనం తాకిడి


సన్నిధివీధిలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు, ట్రాఫిక్ చిత్తడిలో సతమతం

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** 'నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన శివయ్య సన్నిధి రెండు రోజులుగా జనంతో కళ కళ లాడుతుంది. ఆదివారం రాహుకేతుదోష నివారణ పూజలు ఓ మోస్తరుగా జరిగాయి. సోమవారం నుంచి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆడినెల సందర్భంగా తమిళనాడు వాసులు ఆలయానికి రాలేదు. దాంతో ఆలయం వెల వెల బోయింది. వారం రోజులుగా రాహుకేతుదోష నివారణ పూజలు 1500 దాట లేదు. ఆదివారం భక్తులు కదలి వచ్చారు. ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఆదివారం 3806 పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. వచ్చిన భక్తుల దర్శనాలకు అవకాశం కల్పిస్తూ అడ్డదారి దర్శనాలతో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు పర్యవేక్షించారు. దాంతో కొంత కట్టడి ఏర్పడింది. అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు. శివరాత్రిని మరపించాయి. ఏ గేటు నుంచి చూసినా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**రికార్డు స్థాయిలో పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2339 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలుచేసుకున్న వారి సంఖ్య 1037 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 219, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవార 712, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 39 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 74 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 18 ఇక శనీశ్వరాభిషేకాలు 10 జరిగాయి. ప్రసాదాలు సుమారు 20వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్నుతున్నారు -పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి కొత్త రాజ్యాంగం రాస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గంలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఆదివారం మాజీ మంత్రి పరిటాల సునీత రాయదుర్గం వెళ్లి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును పరామర్శించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు ఆరోగ్యంగా వున్నారని చెప్పినప్పటికి బలవంతంగా ఆయన దీక్షను భగ్నం చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై రోడ్డెక్కితే పోలీసులు అరెస్టులు చేస్తారు..ఇప్పుడు శాంతియుతంగా ఆమరణ దీక్షలు చేస్తుంటే కూడా అడ్డుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ కుట్రలు పన్ని ఇలా అక్రమంగా అరెస్ట్‌లు చేయించారని ఆరోపించారు. దీనిపై కేవలం ఒక్క ఏపిలోనే కాకుండా ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా అక్కడంతా నిరసనలు తెలియచేస్తున్నారన్నారు.

# గ్యారేజీలో టిటిడి విద్యుత్ ధర్మరథం బస్సు చోరీ

## ఆలస్యంగా గుర్తించి నాయుడుపేటలో పట్టుకున్న పోలీసులు



**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై అత్యంత భద్రత నడుమ జరుగుతున్న దేవుని బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం తెల్లవారుజామున భక్తులను ఉచితంగా తరలించే విద్యుత్ ధర్మరథం (విద్యుత్ బస్సు)చోరీకి గురైంది. నిరంతరం టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, నిఘాలో ఉండే తిరుమలలోని టిటిడి రవాణావిభాగం గ్యారేజీ ప్రాంతం, జిఎన్‌సి టోల్‌గేట్ ప్రాంతంలో దొంగలు తెలివిగా చాకచక్యంగా ధర్మరథాన్ని తీసుకెళ్లారంటే కొండపై భద్రత వైఫల్యం ఏ పాటిదో మరోలా చెప్పవలసిన అవసరం లేదనేది భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలోని టిటిడి గ్యారేజీ వద్ద అర్థరాత్రి తరువాత విద్యుత్‌తో నడిచే ఉచిత బస్సులు (ధర్మరథాలు) ఉంచుతారు. ఇక్కడే వాటికి ఛార్జింగ్ పాయింట్లు ఉన్నాయి. 10బస్సులు కొండపై నడుస్తున్నాయి. వీటిలో ఒక బస్సును దొంగలు సులభంగా తీసుకెళ్లిపోవడం, టోల్‌గేట్‌లో సిబ్బంది నిద్రమత్తులో ఉండటం చేతివాటంగా మారింది. ఉదయం 6గంటల సమయంలో గ్యారేజీ సిబ్బంది గమనించి మరో ధర్మరథం బస్సు లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన తిరుమల పోలీసులు సమాచారాన్ని తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల పోలీసులకు తెలియజేశారు. ఈ బస్సుకు జిపిఎస్ వ్యవస్థ ఉండటంతో దొంగలు బస్సును గూడూరువైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే గూడూరు, నాయుడుపేట పోలీసులను అప్రమత్తం చేయడంతో రోడ్డుపైకి పోలీసులు చేరేలోపు దొంగలు నాయుడుపేట సమీపంలో ధర్మరథాన్ని వదలిపరారయ్యారు. పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ బస్సుకు విద్యుత్‌ఛార్జింగ్ లేకపోవడంతో దొంగలు అక్కడే వదలిపెట్టి పరారయ్యారు.

కాగా నిత్యం భద్రత వలయంలో ఉండే తిరుమలలో ఏకంగా టిటిడి బస్సునే దొంగలు చోరీచేశారంటే ఇక భక్తులకు భద్రత ఎలాకల్పిస్తారనేది ఇప్పుడు అందరిలోనూ విస్మయం కలిగించేవిషయం. ఇప్పటికే తిరుమలలో భద్రతా వైఫల్యాలపై ఉన్నతాధికారులు కూడా చేతులు దులుపేసు కుంటున్నారు. అంతా సవ్యంగా జరిగితే మావైపు కఠోర శ్రమ, నిరంతరం పర్యవేక్షణ ఉందని, ఇలా ఏదో ఒకటి వైఫల్యాలు జరిగితే సర్దుబాటు ధోరణితో వెళ్లిపోతున్నారనే విమర్శలు, ఆరోపణలు మాత్రం ఖాతరుచేయడం లేదు. మొత్తంమీద బ్రహ్మోత్సవాల వేళ విద్యుత్ బస్సు చోరీ వెనుక రవాణా సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హస్తం ఉందా?అనే కోణంలోనూ విచారణ చేపట్టాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## 'రామకృష్ణ గోవిందుడు'గా సూర్యప్రభపై దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు మలయప్ప స్వామి సూర్యమండల మధ్యస్తుడై హిరణ్మయస్వరూపుడిగా రామకృష్ణగోవింద అలంకారంలో భక్తులను కటాక్షించారు. శ్రీనివాసుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు ఆదివారంఉదయం సప్తగిరీశుడు సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ఉదయం సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభను వాహనంగా చేసుకుని శీమలయప్పస్వామి వాహన మండపం వద్ద నుండి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణ చేశారు.

స్వామివారి వాహనముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బోర్డు సభ్యులు సీతారెడ్డి, అశ్వర్థనాయక్, సుబ్బరాజు, శేషుబాబు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.



## శోభాయమానంగా స్నపన తిరుమంజనం

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల దేవుడు ఉత్సవమూర్తులు రంగురంగుల గాజులు, అఫ్రికాట్ ఫలాలు, వట్టివేరు, కురువేరు, రోజామాలలతో శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్ప స్వామి స్నపనతిరుమంజనంలో శోభాయమానంగా మెరిశారు. సప్తగిరుల్లో వేడుకగా జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు ఆదివారం మధ్యాహ్నం 1గంట నుండి 3గంటలవరకు రంగనాయకుల మండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి విశేష స్నపనతిరుమంజన వేదపండితుల వేదమంత్రోచ్చరణలతో జరిపించారు. పాలు, పెరుగు, పవిత్రజలం, చందనం, కొబ్బరి జలం, తేనె, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూపదీపకర్పూర హారతులిచ్చారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు, దాతలు తమిళనాడులోని తిరుపూర్‌కు చెందిన రాజేందర్ ఈ మాలలను విరాళంగా ఇవ్వగా, హైదరాబాద్‌కు చెందిన శ్రీహరి, శ్రీధర్, శ్రీనివాస్ విరళాలతో రంగనాయకుల మండపాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

## చంద్రప్రభపై శ్రీకృష్ణుడి అలంకారంలో మలయప్ప


**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తనను శరణుజొచ్చిన వారిని కటాక్షించి కోరిన కోర్కెలు తీర్చే చల్లనిదేవుడుగా...ఆపదమొక్కులవాడుగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీనివాసుడు సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి చంద్రప్రభవాహనంపై దర్శనమిచ్చాడు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహరించాడు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## రేపే శ్రీనివాసుడి 'చక్రస్నాన మహోత్సవం'



**తిరుమల, సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామివారికి వేడుకగా జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం(రేపు)ఉదయంతో ముగింపునకుచేరుకుంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా నేటి రాత్రి అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. రేపు ఉదయం 6-9గంటల మధ్య చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనే ఉన్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్నటువంటిపుష్కరిణిలో జరుగుతుంది. యజ్ఞాంతంలో ఆచరింపబడే అపభృథస్నానమే చక్రస్నానమహోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. చక్రస్నానసమయంలో భక్తులు, అర్చకులు, అధికారులు అందరూ పుణ్యస్నానా లాచరిస్తారు. ఇందుకోసం ఇప్పటికే టిటిడి అధికారులు, పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది.

## భక్తితో బంగారుగొడుగు ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలవాడికి జరుగుతున్న ఏడాది బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు (నేటి)ఉదయం జరిగే రథోత్సవానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం. ఈగొడుగును కల్యాణకట్ట మిరాశీదారులు అందజేస్తారు. ఆదివారం ఈ గొడుగు ఊరేగింపు కల్యాణకట్ట వద్ద నుండి సాంప్రదాయంగా చేపట్టారు. మిరాశీదారులు పంతులుగారి రామనాథమ్ ఆద్వర్యంలో శాస్త్రోక్తంగా ఊరేగింపునకు ముందు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు యానాదయ్య, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, కల్యాణకట్ట డిప్యూటీ ఇఒ శెల్వం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంగారుగొడుగును ఆలయంలోనికి చేర్చారు. గత 39సంవత్సరాలుగా రామనాధన్ కల్యాణకట్టనుండి బంగారుగొడుగు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లడం పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నారు.

వార్త


ఒక శత్రువును గమనిస్తున్నట్లుగానే మిత్రుణ్ణి కూడా గమనిస్తుండాలి.

-లియోన్ ట్రాట్‌స్కీ

# సంస్కరణలపై టీచర్ల నిరసనగళం!


విద్యారంగంలో నేపాల్ ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలపై ఉపాధ్యాయులు కన్నెర్రచేసారు. నేపాల్‌లో ప్రస్తుత ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు సుతరాము ఉపాధ్యాయులకు నచ్చడంలేదు. పైగా ఇది తమ ఉద్యోగభద్రతకు ముప్పు తెచ్చేదిగా ఉందని, అలాగే స్థానిక ప్రభుత్వాలకుస్కూళ్లపై నియంత్రణ, పర్యవేక్షణ అప్పగిస్తే తమకు ఇక భద్రత కరవవుతుందని వారు నిరసన వ్యక్తంచేస్తున్నారు. నేపాల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ వారంలో ప్రారంభమైన ఈ సమ్మె నిరవధికంగానే కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సమ్మెకారణంగా సుమారు 70 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. ప్రభుత్వం ఉపాధ్యాయులతో చర్చలు ప్రారంభించినా కొలిక్కిరాలేదు. అసంపూర్తిగానే చర్చలు ముగిసాయి. తాత్కాలికప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాచారం లేకుండా వారి డిమాండ్లు పరిష్కరించాలంటూ సమ్మెకు దిగడం చట్టబద్ధం కాదని, మేధావులైన ఉపాధ్యాయులు పునరాలోచన చేసుకోవాలని విజ్ఞప్తిచేసినా ఉపాధ్యాయులు మాత్రం తమ నిరసనధోరణిలోనే వెళుతున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 1.10 లక్షలమంది ఉపాధ్యాయులు సమ్మెకు దిగడంతో పాఠశాలలన్నీ మూతపడ్డాయి. నిరసనకారులు రాజధాని ఖాట్మండులోని పార్లమెంటు భవనంవైపు ర్యాలీ తీస్తుండటంతో సాయుధ పోలీసులు వారిపని వారుచేయడం ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం అన్వేషించి సమ్మెను విరమింపచేయాలని తల్లితండ్రులు కోరుతున్నారు. మా భవిష్యత్తుతో ఆటలాడుకోమని ఉపాధ్యాయులకు హక్కు ఎవరిచ్చారు? మా కుమార్తె చదువుకోసం ఈ సమ్మెకారణంగా రోజులకొద్దీ సెలవులుపెట్టి విద్యాంశాలను పర్యవేక్షించుకోవాల్సి వస్తోందని అటు తల్లితండ్రులు వాపోతున్నారు. ఉపాధ్యాయులు వారి హక్కులకోసం పోరాటం చేయడంలో తప్పులేదని, అయితే విద్యార్థుల భవిష్యత్తుకు నష్టంకలిగించే చర్యలకు దిగాలనే హక్కులు వారికెక్కడివని తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల సమ్మెపై ప్రభుత్వం కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, కీలకమైన విద్యారంగంలో ఈ అస్థిరత, అనిశ్చితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని విద్యార్థుల తల్లితండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి నేపాల్‌లో ఉపాధ్యాయులు దేశ ప్రజాస్వామ్యం కోసం జరిగిన పోరాటంలో కీలకంగా భాగస్వాములయ్యారు. దేశానికి 1959లో జరిగిన మొట్టమొదటి పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీలుకూడా ఉపాధ్యాయులను కార్యకర్తలుగా నియమించుకున్నాయి. భారీ సంఖ్యలో వీరిని తమతమ పార్టీల్లోచేర్చుకుని ఎన్నికల్లో లబ్ధిపొందాయి. అయితే కొందరు బోధనారంగ నిపుణులు మాత్రం రాజకీయాల్లో ఉపాధ్యాయుల ప్రమేయం, భాగస్వామ్యం ఎంతమాత్రం విద్యావ్యవస్థకు మంచిది కాదని, విద్యారంగంలో నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటాయని పార్టీ రాజకీయాలు విద్యాసంస్థల్లో ఉండకూడదని వాదిస్తున్నారు. ప్రస్తుతం నేపాల్ ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎలాంటి రాజకీయ పార్టీల అనుబంధంగా ఉండకూడదని కఠిననిబంధనలు జారీచేసింది. ఉపాధ్యాయులు మాత్రం ఈఅంశాన్ని పైకి లేవనెత్తకుండా స్థానిక సంస్థలు ఉపాధ్యాయుల నియామకం, బదలీలు, క్రమశిక్షణా చర్యలకు అధికారాలు దఖలుపరచడంపైనే గళమెత్తుతున్నారు. ఉపాధ్యాయులు ఫెడరల్‌ప్రభుత్వంనుంచి మినహాయింపు ఉన్నవారని అంటున్నారు. 2015లోనే రాజ్యాంగపరంగా ఈమార్పులుచేసారు. కొన్ని ప్రభుత్వసంస్థలు అంటే విద్యాసంస్థలు, ఆసుపత్రులను స్థానిక అధికారయంత్రాంగానికి బదలాయించారు. దీనితో అధికారాలు ఒక్కచోటే కేంద్రీకృతం కావడం జరగదని, స్థానిక యంత్రాంగాలకుసైతం ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వం వాదిస్తోంది. ఎనిమిదేళ్లనుంచి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు స్థానిక అధికారులు విద్యాసంస్థలను పర్యవేక్షించేందుకు అవసరమైన వనరులు లేకుండా ఉన్నారని, వారికి వనరుల కొరతకారణంగా విద్యావ్యవస్థలో నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటున్నట్లు ప్రభుత్వానికి ఆరోపణలుచేసారు. అయితే అత్యధికశాతం నేపాలీలు ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు వీలవుతుందని చెపుతున్నారు. సమ్మెకు దిగిన ఉపాధ్యాయుల డిమాండ్లుకూడా కఠినతరంగానే ఉన్నాయి. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను ప్రాదేశిక ప్రభుత్వస్థాయిలో ఉండాలని, స్థానిక మున్సిపాలిటీల పరిధిలో ఉండకూడదని చెపుతున్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు అధిక వేతనాలివ్వాలని, ఉపాధ్యాయ నియామకాలు పూర్తిస్థాయిలో జరిగేంతవరకూ కాంట్రాక్టు బేసిస్‌పేరిట తాత్కాలిక నియామకాలు ఉండకూడదని వాదిస్తున్నారు. గతంలోనే ఈ డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించినా ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని, విధిలేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగుతున్నట్లు ఉపాధ్యాయులు చెపుతున్నారు. తాత్కాలిక ప్రధాని పూర్ణ బహాదూర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా సమ్మెకు దిగడం మంచి పద్ధతి కాదని, వారి డిమాండ్లు ముందు ప్రభుత్వానికి నివేదించాలని స్పష్టంచేసారు. ఉపాధ్యాయుల్లో నైతికస్థైర్యం దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వం ఎప్పుడూ వ్యతిరేకమేనని, అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెపై పునరాలోచన చేయాలని కోరారు. మొత్తంగా ఎటుచూసినా ఇపుడు నేపాల్‌లో విద్యాసంస్థలు మూసివేత దిశగా వెళుతున్నాయి. సమ్మెకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించని పక్షంలో విద్యార్థుల విలువైన విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదం లేకపోలేదు. పాలకులు ఆదిశగా ఆలోచించి చర్యలు తీసుకోకుంటే అందుకు మూల్యం విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుందని పెద్దలు గమనించుకోవాలి.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

మన అదృష్ట, దురదృష్టాలకు తరచూ కారణమయ్యేది మన మాటలే.



సర్.డబ్ల్యు.ర్యాలీ

# ప్రజావాక్కు



### గట్టి ప్రతిపక్షం అవసరం

ప్రతిపక్ష ఇండియా కూటమిఇటీవలి ముంబై భేటీతో మరికొంత స్పష్టతవచ్చింది. ఈభేటీతో ప్రతిపక్షాల ఐక్యతా ఉమ్మడి స్వరం పెరగడంతోపాటు కొత్త నినాదానికి జీవం పోసింది. బిజెపికి వ్యతిరేకంగా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు ప్రతిపక్షాలు నిర్ణయించడం ఒక ముందడుగు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. ప్రతిపక్షాలు ఐక్యం కాలేవన్న బిజెపి అంచనాలు తలకిందులయ్యాయని ఈభేటీతో ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈ భేటీ తర్వాత మరి రెండు పార్టీలు ఈ కూటమిలో చేరడంతో కూటమిలో పార్టీల సంఖ్య 39కి పెరిగింది. ఈసారి కలిసి సాగకపోతే మరిన్ని బాధలు అనుభవించాల్సి వస్తుందన్న భయాందోళనలు అన్ని పార్టీల్లో కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమికి గట్టి పోటీ ఎదురవక తప్పదనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అందరు అవినీతిపరులే

ఇప్పటివరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులు చాలామంది ఉన్నారు. వీరిలో కొంతమంది అరెస్టు కూడా అయ్యారు. కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జగన్ ఈ మధ్య చంద్రబాబునాయుడు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలు ఎప్పటినుంచో వస్తున్నాయి. అధి కారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన అవినీతికి పాల్పడుతున్నారని ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే ఇయనపై దర్యాప్తులు, దాడులు మొదలవుతాయన న్నఅభిప్రాయాలు వెలువడుతున్నాయి. అవినీతి, అక్రమ సంపాదన వంటికారణాలతోఎంతో మంది ప్రముఖులు అభాసుపాలవుతున్నారు. ప్రజల దృష్టిలో చులకన అవుతున్నారు. అయినా ఎవరికి బుద్ధిరావడం లేదు.

-మిథునం, హైదరాబాద్

### ఒబిసి బిల్లు ప్రవేశపెట్టాలి

ఇటీవల భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్‌బిల్లులో ఓబిసి మహిళలకు ఎలాంటికోట లేదు. రాజ్యాంగంలోఒబిసిలకు రాజకీయ రిజర్వేషన్లులేనందున ఒబిసి మహిళలకు కోటలేదని చెప్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ వివక్ష. దశాబ్దాలుగాఒబిసిలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో సరైన రిజర్వేషన్లు లేకఅన్యాయానికి గురి అవుతున్నారు. కేంద్రప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌లో ఒబిసి బిల్లు ప్రవేశపెట్టి జనాభా దామాషాప్రకారం అన్నిరంగాల్లో వీరికి రిజర్వేషన్లు కల్పించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట జిల్లా

### తనిఖీ కేంద్రాల ఏర్పాటు

భారతదేశంలో అనేక వ్యాపార, వాణిజ్యరంగాలు అభివృద్ధిలో ముందుకు రాణిస్తూ లాభాలను పొందుతున్నాయి. కానీ వ్యవసాయ రంగం మాత్రం ఇప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటూనష్టాల్లో కూరుకుపోతోంది. అతివృష్టి, అనావృష్టి వంటి వాటితో అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసినా కర్షకులకు మాత్రం ఎలాంటి లబ్ధి చేకూరడంలేదు. పంటలు పండించడానికి వేసే విత్తనాలు, వాటికికాపు రావడం కోసం ఉపయోగించే ఎరువులు, క్రిమిసంహారక మందులు అన్ని కూడా ఈ రోజుల్లో నకిలీ, నాణ్యత ప్రమాణాలు లోపించినవే లభిస్తున్నాయి. వీటివల్ల వేల రూపాయలకుపైగా పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరులాగా మారుతోంది. తెలంగాణ రాష్ట్రంలోజిల్లాల నుంచి మొదలుకొని గ్రామాలదాకా ప్రతి ఊరిలో ఫర్టిలైజర్ దుకాణాలు కనీసం రెండేసి ఉన్నాయి. వీటివల్ల రైతులుదూరం వెళ్లకుండా సమీపంలో ఉన్నషాపుల్లో వాటిని కొనిఉపయోగిస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేసినా ఎక్కడో ఒక చోట నకిలీ ఎరువులు, విత్తనాలు దర్శనమిస్తూనే ఉన్నాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

వివాహ వ్యవస్థ దిగజారడం అనేది నేటి సాధారణ విషయం. ఎందుకంటే పెద్దలుకూర్చిన సంబంధాలు హైరిస్కుతో కూడుకున్నవి. ఒకరి విషయాలు ఒకరికి తెలియవు. మధ్యవర్తులు ఏది చెబితే అది నమ్మేసి కట్నం కోసం, కానుకల కోసం ఆర్థిక భద్రత కోసం, తొందరపడి వివాహాలుచేసేసి చేతులు దులుపుకుంటున్నారు. అటు తరువాత మనస్పర్థలు, కేసులు, కోర్టులు ఇలా సాగుతోంది. సర్దుకుపోయే మనస్తత్వం లేకపోవడం అక్రమ సంబంధాలు పెట్టుకోవడం లాంటివి ఎక్కువయ్యాయి. కౌన్సెలింగ్ సెంటర్లు ప్రభు త్వాలు ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### కింకర్తవ్యం ?

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం మీద పాలకులు దృష్టి పెట్టాలి. అవినీతికి తావులేని నీతివంతమైన పాలన అందించాలి. ప్రజలకు మంచి చేయాలి. అభివృద్ధి పట్ల శ్రద్ధచూపాలి. అధికారంలోఉన్నవారు విర్రవీగుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా పనిచేసే పాలించే అర్హతను కోల్పోతారు. అధికార పార్టీ కాస్తా ప్రతిపక్ష పార్టీగా మారిపోతుంది. ముఖ్యమంత్రి మంత్రులు మాజీలైపోతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారించలేరా?

**ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకో వాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహల్లో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢసంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.**

మోటె చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్న లెక్కలమాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి (సిఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్లు ఎన్సీ ఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020వరకు 9,140మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60శాతం పెరిగాయి. 2014నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలుపెద్దగా పెరగలేదు. కానీ 2020లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి రికార్డుస్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లువేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగితరేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019లో కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. డిమాండ్, సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98శాతానికి క్షీణించింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచదేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగాఉంది. నేపాల్ 143ర్యాంక్, పాకిస్థాన్ 161 ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పు నిచ్చే విషయం కానేకాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129వ స్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెటర్‌గా ఉన్నాయి. భారత్ కన్నా పై ర్యాంకుల్లో నిలిచాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక



2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020-2021లో 24 శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి. నిరుద్యోగ భృతేకాకుండా అప్పులపాలవ్వడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018-2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి. ఈ మూడేళ్లలో ఆర్థిక సమస్య కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో అత్యధికంగా 5,908మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 నమోదు కాగా, 2019లో ఈ సంఖ్య 2,851కి పెరిగింది. బిజెపిపాలిత రాష్ట్రాల్లో వీటిసంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 2016లో 224 ఆత్మహత్యలు నమోదు కాగా 2019నాటికి 553కు ఎగబాకింది. 2016లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే, 2017లో 2,404 మంది 2018లో 2,741 మంది, 2019లో 2,851 నిరుద్యోగులు ఆత్మహత్యలు, బలవన్మరణాలు కనిపిస్తున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తేదేశంలో అత్యధికంగా హర్యానాలో 37.3శాతం నిరుద్యోగిత రేటు ఉంది. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8, రాజస్థాన్ 31.4, జార్ఖండ్ 17.3, త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8 నిరుద్యోగ రేటుగల రాష్ట్రాలుగా ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది. సిఎంఐ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు ఏడుశాతం నుండి నాలుగు శాతానికి పరిమితమైంది. రాష్ట్రంలో నాలుగుశాతం ఉండగా దేశంలో గ్రామీణప్రాంతాల్లో గతనెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం నిరుద్యోగ రేటు పెరిగింది. ప్రపంచంలోనే టాప్ ఆరు ఆర్థికవ్యవస్థలోని నిరుద్యోగిత రేటును పరిశీలిస్తే టాప్-1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7శాతంగాఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40శాతం, మూడోస్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90శాతం, యూకెలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి. ప్రపంచంలోనే ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థగా ఉన్న బ్రెజిల్‌లో నిరుద్యోగిత రేటు 9.10శాతంగా ఉంది. ఈ దేశాలతో పోల్చితే మన దేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైన స్థితి ఉన్నట్టు అనిపించదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్‌కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలు ఉన్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలుచెబుతుంది కేంద్రప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బి)స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ( ఎస్ఎస్‌సి) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి)ల ఆధ్వర్యంలో 2018-29 నుంచి 2020-2021 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహల్లో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢసంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్ అమలు సాధ్యమా?



వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో అంతర్జాతీయ ప్రమాణాల పెంపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల్లో ఐబి సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు ఇంటర్నేషనల్ బ్యాకలారియేట్‌తో (ఐబి)ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. దీంతో ఐబి సిలబస్ ఏమిటి అనేదానిపై ఉపాధ్యాయుల్లో, విద్యావేత్తల్లో చర్చమొదలైంది. మన రాష్ట్రంలో పోటీ పరీక్షలు, ఇతర కోర్సులు అంటూ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఐబి సిలబస్ అమలు చేస్తే దాని ప్రభావం ఎలా ఉంటుంది అనేదే సర్వత్రా వ్యక్తమవుతోంది. ఐఇ అంటే ఇంటర్నేషనల్ బ్యాకలోరియెట్ అని అర్థం. ఇది ఒక నాన్ ప్రాఫిట్ ఫౌండేషన్. పిల్లలపై పరీక్షలు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 1960లో స్విట్జర్లాండ్‌కు చెందిన కొంత మంది టీచర్స్ తయారు చేసిన ప్రత్యేకమైన విద్యావ్యవస్థ ఇది. 1968లో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో దీన్ని స్థాపించారు. అప్పటి నుంచి మొదలైఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 159దేశాల్లో ఈవిద్యా విధానం అమల్లో ఉంది. మూడేళ్ల నుంచి 19 ఏళ్ల వయస్సున్న విద్యార్థులకు వివిధదశల్లో ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్‌ని ఆఫర్ చేస్తారు. ఈ విద్యావ్యవస్థలో ప్రత్యేకత ఏమిటంటే ఎలాంటి అధికారిక పరీక్షలు ఉండవు. నేడు భారతదేశ విద్యావిధానంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాల్లో ఇంగ్లీష్ మీడియం మీద ఆసక్తి ఎక్కువగా కనిపిస్తోంది. కానీ నగరాల్లో మాత్రం రకరకాలబోర్డులు అందుబాటులో ఉండటంవల్ల ఏ బోర్డులో చదివించాలి. ఏ బోర్డుకింద చదివిస్తే భవిష్యత్ బాగుంటుంది అనే చర్చజరుగుతోంది. స్టేట్ బోర్డు, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ, సిఐఎస్సిఈ, ఎన్ఐఓఎస్, ఐవి, సిఐఈ ఇలా చాలారకాల బోర్డులు ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఐబి బోర్డుపై తల్లిదండ్రులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఇంటర్నేషనల్ బ్యాకలరాయేట్ అనేది మూడు నుంచి 19సంవత్సరల వయస్సుగల విద్యార్థులకు అధిక నాణ్యతతో విద్యను అందించే ఓ ఎడ్యుకేషన్‌బోర్డు. ఇదో అంతర్జాతీయ లాభాపేక్ష లేని విద్యాసంస్థ. ఈ విద్యావిధానంలో చదువుకున్న పిల్లల్లో విషయపరిజ్ఞానం, క్రిటికల్ థింకింగ్, ఇండిపెండెంట్ థింకింగ్, సెల్ఫ్ లెర్నింగ్ లాంటి నైపుణ్యాలు అలవడతాయి. ఓపెన్ మైండెడ్, ఓపెన్ లెర్నింగ్ నైపుణ్యాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో సానుకూల మార్పునకు ఈ పిల్లలు సిద్ధంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఉన్నత విద్య అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల్లో ఈబోర్డులో చదువుకున్న పిల్లలకు ప్రవేశాలు లభిస్తాయి. ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ బ్యాకలారియేట్ ప్రోగ్రాములు ఏమిటంటే ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (పివైపి) అనేది మూడు సంవత్సరాల నుంచి 12 సంవత్సరాల వయస్సుగల విద్యార్థుల కోసం మొత్తం 10సంవత్సరాలు ఉంటే ఈప్రోగ్రామ్‌లో విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధంచేస్తారు. ఏదైనా నేర్చుకునేలా కుతూహలం, కమ్యూనికేషన్ స్కిల్స్, బేసిక్ నాలెడ్జ్ ఆలోచించడం లాంటివి నేర్పిస్తారు. ఈ ప్రోగ్రామ్‌లో ఎలాంటి పరీక్షలు కానీ, గ్రేడింగ్ కానీ ఉండవు. పివైపి ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత చివరలో సైన్స్ ఎగ్జిబిషన్ లాంటిది నిర్వహిస్తారు. దాంతో పిల్లలను అసెస్ చేస్తారు. మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ (ఎంవైపి) అనేది 11 నుంచి 16సంవత్సరాల మధ్య పిల్లలకు ఉంటుంది. ఐదు సంవత్సరాల పాటు ఉండే ఈ ప్రోగ్రామ్‌లో అన్నిరకాల విద్యనుప్రోత్సహిస్తారు. ఇందులో మొత్తం 8గ్రూపులు ఉంటాయి. ఆర్ట్స్, లాంగ్వేజ్, లాంగ్వేజ్ అక్విజిషన్, మ్యాథ్స్, డిజైన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్, సైన్సెస్ అనే 8గ్రూపులు ఉంటాయి. ప్రతి గ్రూపు నుంచి విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇందులో పిల్లల నైపుణ్యాలను ఎంత నేర్చుకుంటున్నారు అనేదానిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. డిప్లొమా ప్రోగ్రామ్ (డిపి) 16నుంచి 19 సంవత్సరాల వరకుఉంటుంది. అంటే మూడేళ్ల పాటు ఈ డిప్లొమా ప్రోగ్రామ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో లాంగ్వేజ్ అండ్ లిటరేచర్, లాంగ్వేజి అక్విజిషన్ సైన్స్, ఆర్ట్స్, మ్యాథ్స్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్ అనే 6గ్రూపులు ఉంటాయి. డిప్లొమా ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత చివరల్లో సర్టిఫికేట్ ఇస్తారు. ఈ డిప్లొమా సర్టిఫికేట్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిచోటా పని చేస్తుంది. కెరీర్‌రిలేటెడ్ ప్రోగ్రామ్ (సిపి) అనేది 16నుంచి 19సంవత్సరాలు ఉన్న విద్యార్థుల కోసం. ఇది విశ్వవిద్యాలయాలు, ఉపాధి, తదుపరి ట్రైనింగ్ కోసం విద్యార్థులను సిద్ధం చేసే రెండేళ్ల ప్రోగ్రామ్. విద్యార్థులు ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను, జ్ఞానాన్ని పెంపొందిస్తారు. భారతదేశంలో 200లకుపైగా ఐబివరల్డ్ స్కూల్స్ ఉన్నాయి. అయితే ఇందులో కొన్ని పివైపిప్రోగ్రామ్ వరకే విద్యను అందిస్తాయి. కొన్ని ఎంవైపివరకే ఉంటాయి. మరికొన్ని డిప్లొమా ప్రోగ్రామ్‌ను మాత్రమే అందిస్తుంటాయి. అలాగే ఫీజులు స్కూళ్లను, వాటి స్థాయినిబట్టి ఉంటాయి. ఏదైనా కొత్త విధానం అమలు చేసేముందు విద్యార్థులకు ప్రయోజనం ఎంతవరకుకలుగుతుంది. ఉపాధ్యాయులు ఎంతవరకు అమలు చేయగలరు అనే అంశాలపై అధ్యయనం, సమగ్రకార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేసిన తర్వాత అమలు చేస్తే విజయవంతమయ్యేందుకు అవకాశంఉంటుంది. ●

# ఎన్నికలపై ప్రజల్లో చైతన్యం అవసరం

పోలం సైదులు

విదేశీ పాలన నుండి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగా విముక్తిపొంది, స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత డా.బాబు రాజేంద్రప్రసాద్ సారథ్యంలో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసుకొని డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించుకొని రెండుసంవత్సరాల 11నెలల 18రోజుల పాటు రేయింబవళ్లు కష్టపడి ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, విశ్లేషించి మనదేశంలోని వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి వాటికనుకూలంగా ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగాన్ని లిఖించుకోవడం జరిగింది. రాజ్యాంగాన్ని అనుసరిస్తూ పరిపాలనగావిస్తే అందరికీ సామాజిక న్యాయం లభించి సమానత్వం దిశగా అడుగులుపడేవి. కానీ నేడుదేశంలో ఇంకా కడుపేదరికం తాండవం చేయడం, అసమానతలు కొనసాగుతూ ధనవంతుడు మరింత అభివృద్ధిదిశగా పయనించడం, పేదవాడు ఇంకా దారిద్ర్యంలోకి వెళ్లడం దేనికి నాందియో అర్థంకాని పరిస్థితి. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నికై పాలనగావించే నాయకులు అనుసరించే పద్ధతులు సగటు మానవుని మరింత కలిచివేతకు గురిచేయక మానని పరిస్థితి దాపురించింది. ప్రభుత్వాలు అభివృద్ధిపేరిట ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం ద్వారా ఆశించిన అభివృద్ధి జరగకపోగా నాయకులను మరింత ఆర్థికంగా బలపరచడానికి దోహదపడుతున్నాయని చెప్పడంలో ఎలాంటి అవాస్తవం లేదు. దేశంలోకానీ, రాష్ట్రంలోకానీ ఏరాజకీయపార్టీ అధికారంలో ఉంటే వాళ్లు ప్రవేశపెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితాలు మొదటగా ఆయా పార్టీకార్యకర్తలకు మాత్రమే అందుతాయన్నది ముమ్మాటికీ వాస్తవం. ఒక్కసారి అధికారం చేపట్టాక ఏ పార్టీ అయినా తమ దృష్టిని అధికారాన్ని కాపాడుకుంటూ మరల అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రణాళికలు రచిస్తూ, క్రమంగా అమలుపరుస్తూ వస్తుంటారు. ఇక్కడ గమ్మత్తైన విషయమేమిటంటే గతంలో ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించి గెలుపొందడానికి రహస్యంగా తమ డబ్బుతో తాయిలాలు అందించేవారు. ప్రస్తుతం పరిణామక్రమంలో మార్పు కనుగుణంగా ఎన్నికల సమయంలో వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ఓటర్లను ఆకర్షించడానికి ఓటు రాజకీయాలు చేయడం జగమెరిగిన సత్యం. ఇదిలాఉంటే ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగులకు ప్రభుత్వ యంత్రాంగానే వాడుకోవడం కొసమెరుపు. ఉన్నత విద్యనభ్యసించి, పోటీ పరీక్షలలో నెగ్గి ప్రభుత్వ కొలువులు సాధించిన ప్రభుత్వ ఉద్యోగులను సైతం పాలకులు వారిపై ఒత్తిడి పెంచి నాయకుల ఆదేశాల మేరకు పనిచేయడం సర్వసాధారణమైపోయింది. ఇంకా గ్రామీణ సమాజాలలో జరిగే రాజకీయాలు ఆశ్చర్యపడేవిధంగా ఉంటాయి. ప్రభుత్వం నుండి ఎలాంటి పనులు జరగాలన్నా, అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందాలనుకున్న అధికార పార్టీ వాడైనా ఉండాలి. లేదా కండువా కప్పుకొని నూతనంగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలి. ఒకవేళ విద్యావంతుడై రాజ్యాంగం గురించి తెలిసి ప్రశ్నించడం మొదలు పెడితే లేనిపోని కేసులు అంటగట్టి భయభ్రాంతులకు గురి చేయడంలాంటివి చేయడం తరచుగా వివిధ దినపత్రికల్లో చూస్తుంటాం. ఇంకా గ్రామాలలో అన్నదమ్ములు, భార్యాభర్తలు, ఇతరులతో ఎలాంటి గొడవలు జరిగినా ఇరువురి తరపున విభిన్న రాజకీయ పార్టీలు ప్రవేశించి సామరస్యంగా పరిష్కరించబడే గొడవలు సైతం తమపార్టీ బలం చూయించుకోవడానికి జటిలం చేయడం సర్వసాధారణం అయిపోయిందని చెప్పవచ్చు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు ఆర్థికవెసులుబాటును కల్పిస్తూ వారి శ్రమశక్తితో పాటు మరికొంత మందికి పనికల్పిస్తూ ఆర్థికంగా బలపడటానికి దోహదపడాలి. కానీ అలాకాకుండా ఎక్కువ మొత్తంలో వివిధ వ్యసనాల బారినపడి సోమరులుగా మారికుటుంబాలను మరింత చిక్కుల్లో పడేసే విధంగా కొనసాగుతుంటాయి. ఆసక్తిగల విషయమేమిటంటే ప్రభుత్వ పథకాలనేవి అర్హుల కంటే అనర్హులకే ఎక్కువగా లభించడం జరుగుతుంది. అలాగే రాజ్యాంగబద్ధంగా ఎన్నికలలో పాల్గొనడానికి కొన్ని అర్హతలు విధించినప్పటికీ సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోయి, నేటి పాలకులు కొత్త నిర్వచనాన్ని అందిస్తున్నారని చెప్పవచ్చు. ఈ మధ్యన తెలంగాణ రాష్ట్రంలో జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికలను విశ్లేషిస్తే ఎన్నికలు ఎంత ఖరీదైపోయాయో అవగతమవుతుంది. అంటే ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడాలంటే కేవలం డబ్బే అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. అలాంటప్పుడు నిస్వార్థసేవను అందించాలనుకునే సాధారణ పౌరులకు అవకాశాలు ఎండమావిలా తయారయ్యాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజలు విభిన్న కులాలకు చెందిఉంటారు. ఆయా సామాజికవర్గాలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలలో ప్రాతినిధ్యం ఇవ్వకుండా రాజ్యాధికారం అగ్రవర్ణాల సొత్తు అనేలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనడంలో నిజం లేకపోలేదు. 'పొలిటికల్ పవర్ ఈజ్ ద మాస్టర్ కి' అని రాజ్యాధికారంలో చోటుదక్కని సామాజికవర్గాలు క్రమంగా కనుమరుగయ్యే అవకాశం ఉందని అంబేద్కర్ వెల్లడించారు. కానీ ప్రస్తుత సమాజంలో బడుగు, బలహీనవర్గాలకు చట్టసభలలోకి వెళ్లడానికి అవకాశం లేనప్పుడురాజ్యాధికారం ఎలా సాధ్యమవుతుంది. ఎక్కడ లోపం జరుగుతుందో పునఃసమీక్ష చేసుకోవాల్సిన అవసరం ప్రతిపౌరుడిపై ఎంతైనా ఉన్నది. రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తితో ఏర్పడిన ఎన్నికల సంఘం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ ఎన్నికలలో మద్యం ఏరులై పారకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, డబ్బుల ప్రవాహానికి అడ్డుకట్టవేస్తూ తీవ్ర ఆంక్షలు విధిస్తూ తమ పరిమితులను అధిగమించినవారికి కఠినమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటూ సమాజంలోని మేధావుల సహకారంతో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలకు నాందిపలుకుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుటలో ముందుండి నాయకత్వం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే యావత్తు ప్రజానీకం ఎవరికి వారు చైతన్యం కావలసిన అవసరం ఉన్నది. ఎన్నికలలో రాజకీయ నాయకులిచ్చే తాయిలాలకు ఆశపడి తమకుటుంబాలకు, యావత్తు దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించకూడదు. సమాజంలోని పౌరులహక్కులను తెలుసుకుంటూ సాధించే దిశగా అడుగులు వేయాలి. ●



# ఇండోర్ వన్డేలో భారత్ ఘన విజయం

## ఆస్ట్రేలియాపై 99 పరుగుల తేడాతో భారత్ గెలుపు

## 3 వన్డేల సిరీస్ 2-0తో భారత్ కైవసం

## డక్‌వర్త్ లూయిస్ మెథడ్‌తో ఆసీస్ టార్గెట్ 317

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్24:** ఆదివారం ఇండోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో టీమ్ ఇండియా ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఆసీస్‌పై 99 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. అనంతరం ఆఫీస్ ఇన్నింగ్స్‌లో 9 ఓవర్ల ఆట పూర్తయిన తర్వాత మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో ఆటను 33 ఓవర్లకు కుదించి 317 పరుగులు లక్ష్యంఆ నిర్దేశించారు. ఈ లక్ష్య ఛేదనలో ఆసీస్ 28.2 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల ధాటికి 140 పరుగులకే ఎనిమిది వికెట్ల కోల్పోయి ఆస్ట్రేలియా జట్టు... 150లోపే చాపచుట్టేసేలా కనిపించింది. కానీ,బౌలింగ్ ఆల్‌రౌండర్ సీన్ అబాట్(54; 36 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) అనుహ్యంగా చెలరేగాడు. టాపార్డర్‌లో ఓపెనర్ డేవిడ్ వార్నర్(53;39 బంతుల్లో 7 ఫోర్లు,1 సిక్స్) అర్ధ శతకంతో మెరవగా... లబుషేన్(27) పరుగులు తీశారు. భారత బౌలర్లతో జడేజా 3,అశ్విన్ 3,ప్రసిద్ కృష్ణ 2,షమి ఒకటి చొప్పున వికెట్ పడగొట్టారు. రుతురాజ్ గైక్వాడ్(8) మినహా మిగతా బ్యాటర్లందరూ రాణించడంతో వన్డేల్లో ఆసీస్‌పై భారత్ అత్యధిక స్కోరును సాధించింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్(104; 97 బంతుల్లో 6 ఫోర్లు,4 సిక్స్‌లు),వన్‌డౌన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్(105; 90 బందుల్లో 11 ఫోర్లు,3 సిక్స్‌లు)శతకాలతో విరుచుకుపడ్డారు. కెప్టెన్ కెఎల్ రాహుల్(52; 38 బంతుల్లో 3 ఫోర్లు,3 సిక్స్‌లు),సూర్యకుమార్ యాదవ్(72; 37 బంతుల్లో 6 ఫోర్లు,6 సిక్స్‌లు) వరుసగా రెండో మ్యాచ్‌లో అర్ధ శతకాలు సాధించారు. అయితే సూర్యకుమార్ ఒకే ఓవర్లో 4 సిక్సర్లు బాదడం విశేషం.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా మొదటి వికెట్‌ను త్వరగా కోల్పోయింది. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగిన ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఈ మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటై నిరాశపరిచాడు. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 16 పరుగుల వద్ద టీమిండియా మొదటి వికెట్ కోల్పోయింది. అయితే ఈ ఆనందం కంగారులకు ఎంతో సేపు నిలవలేదు. అనంతరం జతకట్టిన మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్, వన్‌డౌన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ధాటిగా బ్యాటింగ్ చేశారు. టీ 20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వీరిద్దరు ఫోర్లు, సిక్సులతో టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. అయితే జట్టు స్కోరు 9.5 ఓవర్లలో 79 పరుగుల వద్ద ఉండగా వర్షం కాసేపు అడ్డుపడింది. వర్షం తర్వాత తిరిగి ప్రారంభమైన మ్యాచ్‌లో గిల్, శ్రేయస్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. దీంతో టీమిండియా స్కోరు 8 రన్ రేట్‌కు తగ్గకుండా పరుగులు పెట్టింది. పవర్ ప్లేలోనే భారత జట్టు 80 పరుగులు చేసింది. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ గిల్ 37 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కు చేరుకున్నాడు. కాగా గత మ్యాచ్‌లో కూడా గిల్ సిక్సు కొట్టి 37 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకోవడం గమనార్హం. అనంతరం శ్రేయస్ అయ్యర్ కూడా 41 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేశారు.

హాఫ్ సెంచరీల తర్వాత గిల్, శ్రేయస్ మరింత రెచ్చిపోయారు. ధాటిగా బ్యాటింగ్ చేశారు. దీంతో వీరిద్దరి మధ్య భాగస్వామ్యం కూడా సునాయసంగా 100 పరుగులు దాటింది. శ్రేయస్, గిల్‌ను ఆపడానికి ఆస్ట్రేలియా బౌలర్లు చేసిన వ్యూహాలన్నీ బెడిసికొట్టాయి. దీంతో 20 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ స్కోర్ 158కి చేరుకుంది. ఈ క్రమంలోనే ఆడమ్ జంపా వేసిన 30 ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 10 ఫోర్లు, 3 సిక్సులతో 86 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. వన్డేలో శ్రేయస్‌కు ఇది 3వ సెంచరీతో ఫామ్‌లోకి రావడం ప్రపంచకప్‌నకు ముందు టీమిండియాకు శుభపరిణామంగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో గిల్, శ్రేయస్ మధ్య 200 పరుగుల భాగస్వామ్యం కూడా పూర్తయింది. అయితే ఈ భాగస్వామ్యాన్ని ఎట్టకేలకు 31వ ఓవర్లో పేసర్ సీన్ అబాట్ విడదీశాడు. ఆ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన శ్రేయస్ బౌండరీ లైన్ వద్ద ఉన్న మాథ్యూ షార్ట్‌కు దొరికిపోయాడు. దీంతో 216 పరుగుల వద్ద టీమిండియా రెండో వికెట్ కోల్పోయింది. మొత్తంగా 90 బంతులు ఎదుర్కొన్న శ్రేయస్ అయ్యర్ 11 ఫోర్లు, 3 సిక్సులతో 105 పరుగులు చేశాడు. దీంతో 163 బంతుల్లోనే 200 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. తర్వాత 6 ఫోర్లు, 4 సిక్సులతో శుభ్‌మన్‌గిల్ కూడా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో గిల్‌కు ఇది ఆరో సంచరీ కాగా.. ఈ సంవత్సరమే ఐదో సెంచరీ కావడం విశేషం. అయితే గిల్ కూడ సెంచరీ చేసిన వెంటనే ఔట్ అయ్యాడు. గ్రీన్ వేసిన 35వ ఓవర్‌లో వికెట్ కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 243 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. 97 బంతులు ఎదుర్కొన్న గిల్ 6 ఫోర్లు, 4 సిక్సులతో 104 పరుగుల చేశాడు. అదే ఓవర్‌లో కెప్టెన్ రాహుల్ సిక్సుతో తన పరుగుల ఖాతాను ప్రారంభించగా, ఎదుర్కొన్న మొదటి బంతినే ఇషాన్ కిషన్ సిక్సు బాదాడు. గిల్, శ్రేయస్ వేసిన బలమైన పునాదిని మిగతా బ్యాటర్లు కూడా కొనసాగించడంతో టీమిండియా స్కోరు బోర్డులో ఎక్కడా దూకుడు తగ్గలదు. దీంతో 40 ఓవరు ముగిసే సమయానికి



భారత జట్టు ఏకంగా 296 పరుగులు చేసింది. గ్రీన్ బౌలింగ్‌లో రాహుల్ బాదిన సిక్సర్ అయితే ఏకంగా గ్రౌండ్ బయట పడింది. దూకుడుగా ఆడిన రాహుల్, కిషన్ 33 బంతుల్లోనే 59 పరుగులు జోడించారు. అయితే ఈ భాగస్వామ్యాన్ని 41వ ఓవర్‌లో స్పిన్నర్ ఆడమ్ జంపా విడదీశాడు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 18 బంతుల్లోనే 31 పరుగులు చేసిన ఇషాన్ కిషన్‌ను పెవిలియన్ చేర్చాడు. ఇక ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ రెచ్చిపోయాడు. కామెరూన్ గ్రీన్ వేసిన 44వ ఓవర్ మొదటి 4 బంతులను సిక్సర్లు బాదేశాడు. దీంతో ఆ ఓవర్‌లో ఏకంగా 26 పరుగులొచ్చాయి. అనంతరం రాహుల్ 35 బంతులోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో రాహుల్‌కు ఇది 15వ హాఫ్ సెంచరీ. అనంతరం సూర్యకుమార్ యాదవ్ కూడా హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 5 సిక్సులు, 3 ఫోర్లతో 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీనీ బాదేశాడు. వన్డేల్లో సూర్యకు ఇది 4వ హాఫ్ సెంచరీ. ఈ క్రమంలో జట్టు స్కోరు కూడా 350 పరుగులు దాటింది. అయితే 3 ఫోర్లు, 3 సిక్సులతో 38 బంతుల్లోనే 52 పరుగులు చేసిన రాహుల్ గ్రీన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో 46 ఓవర్లు ముగిసే సమయానికి భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 355 పరుగులు చేసింది.



## ఆసియన్ గేమ్స్-2023

# తొలిరోజే పతకాల వేట.. ఐదు మెడల్స్ భారత్ కైవసం

**హాంగ్‌జౌ, సెప్టెంబరు 24:** ఆసియా క్రీడలు ప్రారంభించిన రోజే భారత్ పతకాల వేటలో అదరగొట్టింది. ఇప్పటి వరకు మొత్తం 5 పతకాలు సొంతం చేసుకుని దూసుకుపోతోంది. రోయింగ్ లైట్ వెయిట్ మెన్స్ డబుల్ స్కల్‌సలో సిల్వర్ మెడల్ సొంతం చేసుకోగా.. షూటింగ్‌లో ఉమెన్స్ 10 మీ. ఎయిర్ రైఫిల్‌లో మోహులి ఘోష్, రమిత జట్టు కూడా సిల్వర్ మెడల్‌ని పొందింది.

**ఓడిన బంగ్లాదేశ్..** ఆసియా క్రీడల్లో జరుగుతున్న మహిళల క్రికెట్ సెమీస్ టెస్ట్‌లో భారత్ సత్తా చాటింది. మొదట బ్యాటింగ్‌కి దిగిన బంగ్లా 51 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఇది పెద్ద లక్ష్యం కాకపోయినా భారత ఓపెనర్లు జాగ్రత్త వహిస్తూ గేమ్ ఆడారు. కెప్టెన్ స్మృతి మందాన, షెఫాలి వర్మ ఆటలో తడబట్టారు. ఆ తర్వాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్, కనికా మిగతా లక్ష్యాన్ని నాటౌట్‌గా నిలిచి సాధించారు. సెమీస్‌లో విజయం సాధించడంతో ఇండియా టీమ్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల టేబుల్ టెన్నిస్ టీమ్ రౌండ్ ఆఫ్ 16లో భారత్ 2-3 తేడాతో థాయిలాండ్‌పై ఓడిపోయింది. పురుషుల హాకీ పూల్ ఏ మ్యాచ్‌లో భారత్ 16-0తో ఉజ్బెకిస్థాన్‌పై విజయం సాధించింది.

## సంజూ శాంసన్ ఆ వైఖరి మార్చుకోవాలి: శ్రీకాంత్



**హైదరాబాద్, సెప్టెంబరు 24:** ప్రపంచ్ కప్‌నకు టీమ్ ఇండియా జట్టును ప్రకటించినప్పటి నుంచి క్రికెట్ వర్గాల్లో సంజూ శాంసన్ గురించి చర్చ జరుగుతోంది. 15 మందితో కూడిన ప్రపంచ కప్-2023 టీమ్‌తోపాటు ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు కూడా అతణ్ని ఎంపిక చేయని విషయం తెలిసిందే. దీంతో అతని అభిమానుల నుంచి తీవ్ర నిరాశ. అసంతృప్తి వ్యక్తమవుతోంది. పలువురు శాంసన్‌పై సానుభూతి వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తాజాగా దీనిపై టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు శ్రీశాంత్ స్పందించాడు. శాంసన్ పట్ల వస్తున్న సానుభూతిపై ఒకింత అసహనం వ్యక్తం చేశాడు. శాంసన్‌ను ప్రపంచకప్ జట్టులోకి తీసుకోకపోవడం బహుశా సరైన నిర్ణయమే అయి ఉండొచ్చని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. ఒక ఆటగాడు తనని తాను అర్థం చేసుకోవడం చాలా అవసరమని వ్యాఖ్యానించాడు. గావస్కర్, హర్షా బోగ్లే, రవిశాస్త్రి సహా ప్రతిఒక్కరూ శాంసన్‌ను మంచి ఆటగాడిగా గుర్తించారని తెలిపాడు. కానీ పిచ్‌కు అనుగుణంగా ఆడాలని ఎవరైనా సూచిస్తే మాత్రం వినడు. ఆ వైఖరి మార్చుకోవాలి' అని శ్రీశాంత్ సూచించాడు. తానెప్పుడూ సంజూకి ఒక విషయం చెబుతానని శ్రీశాంత్ తెలిపాడు. ప్రతి బౌలర్‌పై విరుచుకుపడకుండా.. వికెట్ అర్థం చేసుకోవాలని సూచిస్తానని వెల్లడించాడు. ఎవ్వరి బౌలింగ్‌లోనైనా.. ఎక్కడైనా బాగా ఆడతావని.. అయితే అవకాశం చూసుకుని ఆడొచ్చని చెబుతానని తెలిపాడు.' నాతో సహా ప్రతి ఒక్క మళయాళీ.. సంజూకు అవకాశాలు రావడం లేదని అంటున్నాం. కానీ, అలా అనడం సరికాదు.

ఐర్లాండ్, శ్రీలంక్‌పై అతనికి మంచి అవకాశం వచ్చింది. పదేళ్లుగా ఐపిఎల్ ఆడుతున్నాడు. 2013 నుంచి ఆటలో ఉన్నాడు. సమయం ఎవరి కోసం ఆగదు. ప్రతిభ ఉన్న కొత్త ఆటగాళ్లు చాలామంది వస్తున్నారు. ఆసియా క్రీడలకు ఇద్దరు కీపర్లు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ నీ (శాంసన్) గురించి మాట్లాడుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సానుభూతి పొందడం చాలా సులభం. కానీ, మెప్పు పొందడం చాలా కష్టం' అని శ్రీశాంత్ అన్నాడు.

# పాత ఫోన్లకు పెరుగుతున్న డిమాండ్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** దేశంలో రీఫర్బిష్డ్ ఫోన్ల (పునర్వినియోగ), ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. రానున్న పండుగల సీజన్‌లో గతేడాదితో పోలిస్తే ఈ విభాగం నుంచి



ఆదాయం 18శాతం వృద్ధి చెందుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. దీంతో కొత్త ఫోన్ల విభాగంలో 7 శాతం వృద్ధిని పునర్వినియోగ ఫోన్ల మార్కెట్ అధిగమించనుంది.ద క్యాషిఫై, రీఫిట్ గ్లోబల్ ఈ రెండూ రీఫర్బిష్డ్ ఫోన్లు, రీఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించే ప్రముఖ సంస్థలు కాగా, వచ్చే పండుగల సందర్భంగా అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయనే అంచనాలతో ఉన్నాయి. ముఖ్యంగా ఖరీదైన రీఫర్బిష్డ్ ఫోన్లకు ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. 'మా ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. 2021-22 రికార్డు ఆదాయాన్ని డిసెంబరు నాటికే అధిగమించనున్నాం' అని రీఫిట్ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు సాకేత్ సౌరవ్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ప్రముఖ బ్రాండ్లు మొత్తం అమ్మకాల్లో 3-3.5 శాతం వాటా కలిగి ఉండేవని, ఇప్పుడు 9-10 శాతానికి పెరిగినట్లు పేర్కొన్నారు. దేశంలో రీఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల విక్ర యాల్లో అగ్రగామి కంపెనీ క్యాషిఫై దీపావళి సందర్భంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే పండుగల సీజన్‌లో సంస్థలతో రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తు లకు సంబంధించి ఈ సంస్థకు ఒప్పందాలు ఉన్నాయి. ఆపిల్, వన్‌ప్లస్ బ్రాండ్ల రీఫర్బిష్డ్ ఫోన్లకు పెద్ద పట్టణాల్లో మంచి ఆదారణ ఉన్నట్లు సౌరవ్ తెలిపారు. గత 8-10 నెలల్లో ఆపిల్, వన్‌ప్లస్ నుంచి సరఫరాలు పెరిగినట్లు చెప్పారు. గతంలో ఈ రెండు రెండింత విక్రయాలను అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. 2వేలకు పైగా రిటైల్ స్టోర్లలోనూ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు నకుల్ కుమార్ తెలిపారు. రీఫర్బిష్డ్ స్మార్ట్ వాచ్‌లు, ల్యాప్‌టాప్‌ల విభాగాలనూ ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆపిల్, శాంసంగన, వన్‌ప్లస్ ఉత్పత్తులను రూ.18వేల నుంచి 22 వేల శ్రేణిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రానున్న పండుగల సమయంలో రీఫర్బిష్డ్ విభాగం వార్షికంగా క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 18శాతం వృద్ధి నమోదు కావచ్చని కూడా నివేదిక తెలిపింది.

# వర్క్ ఫ్రం హోమ్‌తో తగ్గుతున్న పొల్యూషన్

**ముంబై, సెప్టెంబరు 24:** కరోనా వల్ల చాలా కంపెనీలు ఇంటి నుంచి పని చేసే సౌలభ్యాన్ని కల్పించాయి. దీంతో ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేయడం ప్రారంభించారు. అయితే కరోనా తర్వాత కంపెనీలు ఉద్యోగులను ఆఫీసుల నుంచి పనిచేయాలని ఆదేశించగా, చాలా మంది ఆఫీసులకు రావడానికి ఇష్టపడకపోవడంతో హైబ్రిడ్ వర్క్ స్ట్రక్చర్‌ను తీసుకొచ్చారు. ఈ విధానంతో వారంలో రెండు రోజులు ఆఫీసుల నుంచి, మిగతా రోజులు ఇంటి నుంచి పనిచేసే అవకాశాన్ని ఇచ్చారు. అయితే కొన్ని కంపెనీలు మాత్రం పూర్తిస్థాయిలో ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాయి. ఇంటి నుంచి పనిచేయడం ఈజీగా ఉండడం కుటుంబంతో టైం గడపటం, రవాణా ఖర్చులు కూడా మిగులుతుండడం వల్ల ఉద్యోగులు ఆఫీసులకు రావడానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదు. అయితే వర్క్ ఫ్రంహోమ్ కారణంగా వాతావరణానికి కూడా భారీ ఉపయోగం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటి నుంచి పనిచేస్తున్న వారు పొల్యూషన్ కారకాలను తక్కువగా విడుదల చేస్తున్నట్లు ఒక నివేదిక తెలిపింది. నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్ ఇటీవల ప్రచురించిన నివేదిక ప్రకారం, రిమోట్‌గా పనిచేస్తున్న అమెరికా ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లే వారితో పోలిస్తే 54శాతం తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తున్నారు. అదే సమయంలో పూర్తిస్థాయిలో ఆఫీసుల నుంచి పనిచేస్తున్న వారివల్ల గ్రీన్‌హౌస్ వాయువులు తగ్గడం లేదని నివేదిక పేర్కొంది. వ్యక్తులు వారానికి రెండు లేదా నాలుగు రోజుల రిమోట్‌గా పనిచేయడాన్ని ఎంచుకుంటే, ఆన్-సైట్ ఉద్యోగులతో పోలిస్తే ఉద్గారాలు 29శాతం వరకు తగ్గుతాయని, ఒక్కరోజు ఇంటి నుంచి పనిచేయడం వల్ల పొల్యూషన్ కారకాలను 2శాతం తగ్గించవచ్చని నివేదిక సూచిం చింది. అయితే దీనికి ముఖ్య కారణం వాయుకాలుష్యం తగ్గడం. ఇంటి నుం చి పనిచేసే ఉద్యోగులు తమ కార్యా లయానికి వెళ్లాల్సి న అవసరం లేదు. దీంతోఎలాంటి ట్రాన్స్ పోర్ట్‌ను వాడక పోవడం వల్ల వాయు కాలుష్యం ఉడడం లేదని నివేదిక పేర్కొంది.



# వాణిజ్యం

# 80% తగ్గిన మూన్‌లైటింగ్..!

**ముంబై, సెప్టెంబరు 24:** కరోనా మహమ్మారి సమయంలో ఐటి ఉద్యోగులకు భారీగా డిమాండ్ ఏర్పడింది. ఆ సమయంలో చాలా మంది మూన్‌లైటింగ్ ద్వారా ఏకకాలంలో రెండు, మూడు ఉద్యోగాలు చేయడంతో కంపెనీలు నైతిక ఉల్లంఘన కింద వారిని తొలగించాయి. పైగా ఇది ఉద్యోగుల ఉత్పాదకత, ఆసక్తి సంఘర్షణ, డేటా ఉల్లంఘనలకు కారణమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే ప్రస్తుతం 70శాతం మేర తగ్గినట్లు టాప్ ఐటి ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు. కంపెనీలో హైబ్రిడ్ విధానంలో వారానికి మూడు రోజులు ఆఫీసులకు రావడాన్ని తప్పనిసరి చేయడం దీనికి తోడ్పడిందని చెప్పారు. అలాగే కరోనా తర్వాత డిజిటల్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరిగింది. ఒకేసారి రెండు ఉద్యోగాలు చేపట్టడంపై ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో, ఇన్ఫోసిస్ తమ విముఖతను వెల్లడించాయి. యేడాది క్రితం కంటే ఇప్పుడు మూన్‌లైటింగ్ 70-80శాతం తగ్గుదల ఉంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, వెబ్‌సైట్ డిజైనర్లు, యుఎక్స్ స్కిల్‌సెట్‌లు అవసరమయ్యే ప్రాజెక్ట్‌లు లేకపోవడం వల్ల కేసులు తగ్గుముఖం పట్టాయని సాఫింగ్ కంపెనీ ఎక్స్‌ఫెనోలో వర్క్‌ఫోర్స్ రీసెర్చ్ అండ్ అనలిటిక్స్ హెడ్ తెలిపారు. కంపెనీలు కూడా ప్రస్తుతం ఇలాంటివి రిపీట్ కాకుండా తగిన చర్యలు చేపడుతున్నాయని వెల్లడైంది. అలాగే కంపెనీలు కూడా ట్రాన్స్‌రెన్సీని పెంచడంతో ఉద్యోగులు తమకు రెండో ఉద్యోగం ఉన్నట్లయితే వాటి వివరాలను ముందుగానే వెల్లడిస్తున్నారని తెలిసింది.

# అక్టోబరు 1 నుంచే..20% ట్యాక్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** అంతర్జాతీయ వ్యయాలపై కేంద్రం పెంచిన 20% టిసిఎస్ పన్ను అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. సరళీకృత రెమిటెన్స పథకం (ఎల్ఆర్ఎస్) కింద ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షల పరిమితికి మించి చేసిన విదేశీ ఖర్చులపై మూలం వద్ద ఈ పన్నును వసూలు చేస్తారు. విద్య లేదా వైద్య సంబంధ చెల్లింపులు మినహా ఇతర విదేశీ ఖర్చులపై ఈ పన్నును కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ చెల్లింపులు రూ.7 లక్షలు దాటితే ప్రస్తుతం 5 శాతం పన్ను ఉండగా, అక్టోబరు 1 నుంచి 20 శాతం ఉంటుంది. ఎల్ఆర్ఎస్ కింద రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2,50,000 వరకు చెల్లింపులను అనుమతిస్తుంది. ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, వారి వెల్లడించిన ఆదాయాల మధ్య వ్యత్యాసాలను గుర్తించిన ఆర్థిక శాఖ ఎల్ఆర్ఎస్ కింద కొత్త టిసిఎస్ రేట్లను 2023 బడ్జెట్ సందర్భంగా ప్రస్తావించింది. కొత్త రేట్లు వైద్య లేదా విద్యాఖర్చులపై



ఎటువంటి మార్పును తీసుకురానప్పటికీ, రియల్ ఎస్టేట్, బాండ్లు, విదేశీ స్టాక్‌లు, టూర్ ప్యాకేజీలు లేదా ప్రవాసులకు పంపే బహుమతులు వంటి వాటికి చేసే ఖర్చులపై ప్రభావం చూపనున్నాయి. ఆదాయపు పన్ను చట్టం -1961లోని సెక్షన్ 206సి, సబ్‌సెక్షన్ 1జి ప్రకారం, ఎల్ఆర్ఎస్ లావాదేవీలపై, విదేశీ టూర్ ప్యాకేజీల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం టిసిఎస్‌ను వసూలు చేస్తుంది.

# అమృత్‌కాల్ ఎఫ్‌డి గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ప్రజల్లో అత్యంత ఆదరణ పొందిన పెట్టుబడి పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్. ముఖ్యంగా సీనియర్ సిటీజన్స్‌కు అధిక వడ్డీతో పాటు పన్ను ప్రయోజనాలు ఉండడంతో వీటిల్లో ఎక్కువ పెట్టుబడి పెడుతుంటారు. పైగా పెట్టుబడికి కచ్చితమైన రాబడికి భరోసా కూడా ఉంటుంది. అయితే వీటి వడ్డీరేటు అన్ని చోట్ల ఒకేలా ఉండదు. పోస్ట్ ఆఫీసులో ఒకలా, బ్యాంకుల్లో మరోలా ఉంటుంది. అలాగే ఆయా బ్యాంకుల్లో మళ్లీ వేరే వడ్డీరేట్లు ఉంటాయి. ప్రజలు ఎఫ్‌డి చేయాలకుంటే ముందుగా ఆయా బ్యాంకుల్లో ఎంత వడ్డీ ఇస్తున్నారని తెలుసుకోవాలి. ఐడిబిఐ బ్యాంకు అమృత్ మహోత్సవ్ ఎఫ్‌డిని ప్రవేశపెట్టింది. ఒకటి 377 రోజుల కాల వ్యవధి, రెండోది 444 రోజుల కాల వ్యవధి. కాగా దీనిలో పెట్టుబడి పెట్టేందుకు సమయం సెప్టెంబరు 30న ముగుస్తుండగా, ఫెస్టివ్ ఆఫర్ కింద దీనికి మరో నెలరోజుల పాటు పొడిగిస్తున్నట్లు బ్యాంకు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ స్కీమ్ సాధారణ వినియోగదారులతో పాటు ఎన్ఆర్ఇ (నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్), ఎన్ఆర్ఒ(నాన్ రెసిడెంటన ఆర్డినరీ) వారు కూడా వినియోగించుకోవచ్చు. వీరికి 444 రోజుల స్కీమ్‌లో 7.15 శాతం వడ్డీరేటు వస్తుంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్స్‌కు 375 రోజుల స్కీమ్‌లో 7.65 శాతం వడ్డీరేటు వస్తుంది. పెట్టుబడిదారులు ముందుగానే విత్ డ్రా లేదా క్లోజ్ చేసుకొనే వెసులుబాటు కూడా బ్యాంకు అందిస్తుంది. ఇటీవల బ్యాంకు తన టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను కూడా సవరించింది. సవరించిన రేట్లు సెప్టెంబరు 15 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణ కస్టమర్లకు ఐడిబిఐ బ్యాంకు ఎఫ్‌డిలపై మూడు శాతం నుంచి 6.8శాతం వరకు వడ్డీరేటును అందిస్తుంది. ఇది 7 రోజుల నుంచి 5 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. సీనియర్ సిటీజన్లకు వడ్డీరేటు 3.5శాతం నుంచి 7.3శాతం వరకు ఉంటుంది. ఐడిబిఐ బ్యాంకు భారత ప్రభుత్వం




ఆధ్వర్యంలో నడిచే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసింది. బ్యాంకు స్థాపన 1964లో పార్లమెంటు చట్టం ప్రకారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన అనుబంధ సంస్థగా జరిగింది.

25-09Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:23 AM Page 1



# ఇంకోసారి ప్యాకేజీ స్టార్ అంటే.. చెప్పుతోనే సమాధానం

## అక్రమ కేసులకు జనసేన భయపడదు
## కోట్లు కొల్లగొట్టే నాయకులు మా పార్టీలో లేరు
## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ధ్వజం

**తిరుపతి(విద్య) సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** అప్పుల బాధతో బలవన్మరణానికి పాల్పడి మృతి చెందిన కౌలు రైతులకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల చొప్పున తన స్వంత డబ్బులను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇచ్చారు. అలాంటి వ్యక్తిని ఇంకోసారి ప్యాకేజీ స్టార్ అంటే అన్నవారిని చెప్పుతో కొడతామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. స్థానిక చిగురువాడలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ నందు పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యకర్తల సమావేశం జరిగింది. ఆదివారం జరిగిన సమావేశం అనంతరం నాగబాబు మీడియాతో మాట్లాడుతూ.. తాను నటించే సినిమాకు వందల కోట్లు రెమ్యునరేషన్ తీసుకునే పవన్‌కు వేరే వాళ్లదగ్గర ప్యాకేజీ తీసుకోవాల్సిన అవసరం లేదనే విషయం వైసిపి వాళ్లు గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజల సమస్యలపై పోరాడటానికి, ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించడానికే జనసేన ఆవిర్భవించిందన్నారు. అధికార పార్టీ పెట్టే అక్రమ కేసులకు జనసేన భయపడదన్నారు. భూములు దోచుకుంటేనో, స్కామ్‌లు చేశారనో జనసైనికులు కేసులు పెట్టించుకోలేదని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తుంటే తమపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో ప్రజాప్రతినిధులు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను ఎదుర్కొనే ప్రయత్నంలో తమ నాయకులపై అనేక కేసులు పెట్టడం జరిగింది. అయినా తమ పోరాటం మాత్రం ఆగే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

అక్రమ కేసులో భాగంగా అరెస్టయ్యి రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును పవన్ కలిశాక రాబోవు ఎన్నికల్లో జనసేన-టిడిపి కలిసి వెళ్లాలని పవన్ భావించి బహిరంగ ప్రకటన చేయడం జరిగింది. అయితే ఎవరు సిఎం అవ్వాలనే ఆలోచన కంటే ముందు ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నా మన్నారు. తమకు పార్టీ ప్రయోజనాల కంటే కూడా మొదట రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. జనసేనలో కోట్లు కొల్లగొట్టే నాయకులు లేకపోవడం తమ అదృష్టమన్నారు. ఒకరు దెబ్బ తింటే వారిని తొక్కేసి పైకి రావాలని జనసేన ఎప్పటికీ ప్రయత్నం చేయదని పునరుద్ఘాటించారు. అవకాశవాద రాజకీయాలు, శవ రాజకీయాలు, నీచ రాజకీయాలు జనసేన ఎప్పటికీ చేయదన్నారు.

జనసేనలో 99 శాతం మంది పవన్ మాటకు కట్టుబడి ఉన్నారని, టిడిపి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని రానున్న ఎన్నికలకు సమాయత్తం కావడానికి ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, జనసేన పిఏసి సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్, ఆస్ట్రేలియా కో-ఆర్డినేటర్ కొలికొండ శశిధర్, తిరుపతి ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, లీగల్‌సెల్ అధ్యక్షుడు అమర్ నారాయణ, పూతలపట్టు నాయకులు తులసిప్రసాద్, శివయ్య, పలమనేరు నుండి పసుపులేటి దిలీప్, చిత్తూరు నుండి కవిత, యశ్వంత్, దయరాం, శరవణ, పీలేరు నుండి బెజవాడ దినేష్, కలప రవి, బాటసారి, పుంగనూరు నుండి చిన్న రాయల్, రమణ, కుప్పం నుండి రామ్మూర్తి, మునెప్ప, వామన మూర్తి, తంబళ్లపల్లి నుండి బాబు, సాయి, రెడ్డెప్ప, పెద్ద ఎత్తున కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



జగ్గయ్యపేట మండలం గరికపాడు హైవే-65పై మొహరించిన పోలీసు బలగాలు

# ఎపి-తెలంగాణ సరిహద్దులో వాహనాలు తనిఖీ

### ఐటి ఉద్యోగులు తలబెట్టిన చలో రాజమండ్రిని అడ్డుకునేందుకు పోలీసుల మొహరింపు

### పట్టుబడని ఐటి ఉద్యోగులు- కనిపించని కార్ల ర్యాలీ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయటంపట్ల ఐటి ఉద్యోగులు ఆదివారం చేయతలబెట్టిన ఛలో రాజమహేంద్రం (రాజమండ్రి) కార్యక్రమానికి పోలీసులు బ్రేకులు వేసేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టినా ఐటి ఉద్యోగుల ఆచూకీ లభించలేదు. ఆంధ్రాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీచేస్తున్నామని, ఎక్కడికి ఎందుకు వెళ్తున్నారో పరిశీలిస్తామని, కార్ల ర్యాలీకి కూడా ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు ముందస్తు హెచ్చరికలు చేసి భారీ ఎత్తున ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ఆంధ్రా సరిహద్దులోని గరికపాడు, అనుమంచిపల్లి గ్రామాల వద్ద జాతీయ రహదారి-65పై మోహరించారు. దాదాపు 200ల మంది పోలీసులు మోహరించారు. నందిగామ వరకు మొత్తం ఆరు చోట్ల పోలీస్ ఔట్‌పోస్టులు ఏర్పాటుచేశారు. అనుమంచిపల్లి వద్దగల కోల్డ్ స్టోరేజీ ఎదురుగా గల ఖాళీ స్థలాన్ని పోలీసులు శుభ్రంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డిసిపి డాక్టర్ పి అజిత, నందిగామ ఇన్‌ఛార్జి ఏసిపి రమేష్, జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు మొహరించాయి. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ ప్రకారం నిందితులతోపాటు వారి ఉపయోగిస్తున్న వాహనాలపై కూడా కేసులు నమోదు చేస్తామని ఏసిపి రమేష్ హెచ్చరించారు. అయితే తనిఖీల్లో ఐటి ఉద్యోగుల వాహనాలు కన్పించక పోవటంతో పోలీసులు ఎవరిని అదుపులోకి తీసుకోలేదు, ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు చేశామని, ఐటి ఉద్యోగులుగాని, ర్యాలీగా కార్లు గాని రాలేదని అన్నారు.

# బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపిన జనసేన నేతలు

### ప్రజాస్వామ్యం కోసం రెండు పార్టీలు కలిసి పోరాడాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ముమ్మాటికీ కక్ష సాధింపు చర్య అని జనసేన నేతలు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు



చెందిన జనసేన నాయకులు, పలు నియోజకవర్గాల ఇంచార్జ్‌లు నారా బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ నేతృత్వంలో వచ్చిన ఇంచార్జ్‌లు, నేతలు నారా బ్రాహ్మణిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని, రాక్షస పాలనపై ఉమ్మడి పోరాటం చేయాలన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ ఎవరూ చూడలేదన్నారు. చంద్రబాబుపై కేసు విషయంలో అన్ని డాక్యుమెంటు ,, రిపోర్టులు తాను పరిశీలించానని చంద్రబాబు తప్పు చేసినట్లు చిన్న ఆధారం కూడా ఎక్కడా లేదన్నారు. రాజకీయ కక్ష తప్ప ఈ కేసు మరొకటి కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ స్థాయి విద్వేష రాజకీయాలు ఎప్పుడూ లేవని బ్రాహ్మణి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేవని గంజాయి, డ్రగ్స్ మాత్రమే ఉన్నాయని బ్రాహ్మణి అన్నారు. తెలుగుదేశం, జనసేన.. రెండు పార్టీల నుంచి సమన్వయ కమిటీ ఏర్పాటుపై లోకేష్ చర్చిస్తున్నారని తనను కలిసిన జనసేన నేతలకు ఆమె తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రెండు పార్టీలు అన్నదమ్ముల్లా కలిసి పోరాడాలని బ్రాహ్మణి సూచించారు. స్వయంగా వచ్చి సంఘీభావం తెలిపిన జనసేన నేతలకు, అండగా నిలబడుతున్న పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి

### ● పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**చిత్తూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై నాయకులు, క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు దృష్టి కేంద్రీకరించాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, బిల్డింగ్ అసెట్స్ కమిటీ ఛైర్మన్ దేవకుమార్‌రెడ్డిలు అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలపై మండల, పట్టణ, నగర కాంగ్రెస్ కమిటీలతో సమీక్షా సమావేశం నిర్వహించి పార్టీ కమిటీలు నియామకంకు శ్రీకారం చుద్దామన్నారు. అక్టోబర్ 4వ తేదీ పిసిసి అధ్యక్షుడు చిత్తూరు, కాణిపాకం పర్యటనకు వస్తుండటంతో ఆ సమయంలో నియోజకవర్గ, మండల, పట్టణ కమిటీలు ఖరారు చేయడానికి చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శిధిలావస్థలో వుండటంతో కొత్త భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని దేవకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

### మహిళా బిల్లులో ఒబిసిలకు అన్యాయం

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఒబిసీలకు తీరని అన్యాయం జరిగిందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు మహిళా బిల్లును ప్రస్తుతం ఆమోదించినప్పటికీ ఇప్పట్లో ఈ చట్టం అమలులోకి వచ్చే అవకాశం లేదన్నారు. దేశ వ్యాప్తంగా జగగణన పూర్తయిన అనంతరం మాత్రమే ఈ మహిళా బిల్లు అమలులోకి రానుందన్నారు. మహిళా బిల్లులో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ సైతం మహిళా రాజకీయ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఆమోదం కోసం పలుమార్లు ప్రయత్నించిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో నియోజవకర్గ పార్టీ కన్వీనర్లు టిక్కి రాయల్, పార్థసారధిరెడ్డి, పోటుగారి భాస్కర్, పూతలపట్టు ప్రభాకర్, సోదం నరసింహులు, ఆర్.బాబు, కలికిరి నారాయణ, పిసిసి సభ్యుడు ధనంజయనాయుడు, నాయకులు రామచంద్ర, మధుకుమార్, నరేష్, విజయ్‌కుమార్, సురేష్ అక్బర్, షాధిక్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భద్రత గాలిలో దీపమే!?

### డిప్యుటేషన్ అధికారులను సాగనంపండి: నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భద్రత ఏ పాటిదో ....బ్రహ్మోత్సవాల వేళ అత్యంత భద్రత ఉన్న రోజునే ఏకంగా విద్యుత్ ధర్మరథం బస్సును చోరీచేసుకెళ్ళడం



చూస్తుంటే తిరుమల భద్రత గాలిలోదీపమేనని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్ కుమార్‌రెడ్డి ఎద్దేవాచేశారు. టిటిడిలో లక్షమంది భక్తులు వస్తున్న చోట అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులు కొందరైతే డిప్యూటేషన్‌పై వచ్చి ఏళ్ళతరబడి తిష్టవేసి స్వామివారి నిధులను ,సేవలను వినియో గించుకుని పెత్తనం చలాయిస్తున్న వారు కొందరని మండిపడ్డారు. దీర్ఘకాలంగా తిష్టవేసిన వివిధ శాఖల్లోని కొందరు అధికారులు శ్రీవారి ఆలయం భద్రత, భక్తుల రక్షణ గాలికోదిలేశారని విమర్శించారు. ఏకంగా బస్సునే ఎత్తుకెళ్లినా భద్రత విభాగం సిబ్బంది గుర్తించలేదంటే నిర్లక్ష్యం, వైఫల్యం ఎక్కడుందనేది శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. టిటిడిలో ఐఏఎస్ అధికారులను ఇఒగా నియమించి, టిటిడి వ్యవస్థను గాడిన పెట్టాల్సిన ప్రభుత్వం తమవారికి అందలం కట్టబెడితే రేపు ఆలయంలో ఏదేని ఘటనలు జరిగినా బాద్యులెవరని ప్రశ్నించారు. భద్రతపై టిటిడి అధికారులు నిర్లక్ష్యంగా ఉండటమేనని నవీన్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. అత్యంత భద్రత నడుమ జరుగుతున్న దేవుని బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం తెల్లవారూజామున భక్తులను ఉచితంగా తరలించే విద్యుత్ ధర్మరథం(విద్యుత్ బస్సు)చోరీకి గురవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.

# పుణ్యక్షేత్రంలో అంగరంగవైభవంగా వినాయక నిమజ్జనం

### ● యువకుల ఉత్సాహం: పట్టణంలో సంబరాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆదివారం వినాయక నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. గత సోమవారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలో సుమారు 200చోట్ల వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసారు. గత మూడేళ్ళ పాటు స్థబ్దతగా సాగిన వినాయకుని పండగ ఈ ఏడాది యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. గతంలో మట్టి బొమ్మలతోనే నిర్వహించిన పండగా ఈ ఏడాది ఎక్కడ చూసినా యువకులు 20 నుంచి 25 అడుగుల ఎత్తు విగ్రహాలను ప్రతిష్టించారు. ఏడు రోజుల పాటు పూజలు జరిపిన వినాయకులను ఆదివారం సాయంత్రం నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ ఏడాది కూడా సమీపంలోని తెలుగుగంగ కాలువలో నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పలు చోట్ల వినాయ విగ్రహాలను మూడవ రోజు నిమజ్జనం జరిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు నిర్వాహకులకు తాకీదులు జారి చేసారు.

### గ్రామోత్సవ సంబరాలు

ఆదివారం పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. కొందరు నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయగా కొందరు బ్యాండుమేళాలను ఏర్పాటు చేసారు. యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ గణపయ్యను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా సంబరాలు మిన్నుముట్టాయి. ఈ సందర్భంగా ఆదివారం యువకులు, నిర్వాహకులు వినాయకుని ప్రతిష్టించిన స్థావరాల వద్ద భారీ ఎత్తున అన్నదానాలునిర్వహించారు. ఆదివారం ముత్యాలమ్మగుడివీధిలోని చేపల మండీ వీధి, కుమ్మర వీధి, సంతమైదానం, ఓటేరు కాల్వలోని దక్షిణం, ఉత్తర భాగాల్లో ప్రతిష్టించిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు. కాగా గాంధీవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఓ ప్రత్యేకత సంతరించుకుంది. అన్ని వినాయకులను పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో కన్నుల పండువగా సాగింది. ప్రతి వినాయక కమిటి పులిహోర, సుండల్ ప్రసాదాలను భక్తులకు అందిస్తూ ముందుకు సాగారు.



నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుడు

### 26న మరికొన్ని నిమజ్జనాలు

శ్రీకాళహస్తిలో వినాయక చవితి సంబరాలకు వన్నెతెచ్చిన బేరివారి మండపం వద్ద వినాయకుని అలాగే పెండ్లిమండపం వద్ద ఏర్పాటు చేసిన రాహుకేతుదోష నివారణ వినాయకుని ఈ నెల 26 నిమజ్జనానికి తరలించేటట్లు సమాచారం అందింది.

### చెంచాలే నేతలయితే..

### బ్లూవింగ్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి సదస్సు

**విజయవాడ :** బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెంచాలే నేతలయితే.. ..? అనే అంశంపై ఆదివారం బ్లూవింగ్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు.. ఆది వారం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సతీష్ చందర్ మాట్లాడుతూ గాంధీకి అంబేద్కర్‌కి మధ్య జరిగిన ప్రజా ఒడంబడికల వల్ల ఎస్సీ ఎస్టీలు తమ నిజమైన ప్రతినిధిని ఎన్నుకునే విదానం మార్పు చెంది, నేటి మనువాద అగ్రకుల పార్టీలు దళిత బహుజనుల పట్ల చేస్తున్న కుల రాజకీయాలకు చరమగీతం పాడాలంటే అంబేద్కర్ రాజకీయ శక్తిగా ఏ విధంగా ఎదగడానికి కృషి చేసింది. కాన్షిరామ్ నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ శక్తిగా ఎదిగి దళిత బడుగు జనులకు రక్షణ కవచంగా పనిచేశారో వివరించారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సులో ఎపి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ట్రెజరర్ రాజేష్ బాబు, ఎపి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నవుదీన్ తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనంపై అలరించిన లంబోదరుడు



అర్చకస్వాముల పూజలందుకుంటున్న అలంకారభూషితులైన స్వామి, అమ్మవార్లు

**కాణిపాకం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజ వాహనం(ఏనుగు)పై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం లో ఈనెల 18 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపధీనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు రంగు రంగుల విద్యుద్ధీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి,. ఎంపీటీసీ సుధీర్, ఆలయ అధికారులు, ఉత్సవఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి

### ● ఎన్నారైలందరూ ఆయనకు అండగా ఉంటాం ● ఎన్నారై టిడిపి నేత కోమటి జయరామ్

**అమరావతి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాను బేషరతుగా విడుదల చేయాలని ఎన్నారై టిడిపి నేత కోమటి జయరామ్ డిమాండ్ చేశారు. ఎన్నారైలందరం చంద్రబాబుకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్టుచేసి అంతర్జాతీయంగా జగన్‌రెడ్డి తెలుగువారి ప్రతిష్టను దిగజార్చారన్నారు.. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ తెచ్చారని దుయ్యబట్టారు.. ప్రపంచంలో తెలుగువారు గర్వపడేలా చేసిన చంద్రబాబు ఖ్యాతిని దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు.. తెలుగుజాతిని ప్రపంచ పటంలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.. ఒకపుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 100 తెలుగు కుటుంబాలు ఉండేవని, చంద్రబాబు చలవతో ఆ కుటుంబాలు కాస్త లక్షకు చేరుకున్నాయని తెలిపారు. అమెరికాలోఉండే తెలుగువారికి మంచి జీవితాన్ని ప్రసాదించినందుకు వారంతా చంద్రబాబును దేవుడిలా కొలుస్తారని చెప్పారు.. మచ్చలేని వ్యక్తికి మచ్చ ఆపాదించాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. ఎన్నారైలందరూ చంద్రబాబుకుఅండగా ఉంటారని, వారంతా కలిసికట్టుగా మాతృదేశంపై అభిమానాన్ని చాటుకోవాలని అన్నారు. వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై లేని కేసును ఆపాదించి, అనవసరంగా ఆయన్ని అక్రమంగా అరెస్టు చేసిందని అన్నారు. చంద్రబాబు అరెస్టు వైకాపా పతనానికి నాంది అని అన్నారు. పిరికిపంద జగన్ చంద్రబాబుకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేక అరెస్టు చేయించారన్నారు. బాబు అరెస్టును నిరసిస్తూ అమెరికాలోని తెలుగువారంతా నిరసన ప్రదర్శనలు చేశారనితెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో చంద్రబాబుచే ప్రతిఫలం పొందిన ప్రతిఒక్కరూ ఆయన అరెస్టును ఖండిస్తున్నారని అన్నారు. బాబు అరెస్టు తెలుగుజాతికి అవమానకరం అని వ్యాఖ్యానించారు. ప్రవాసాంధ్రులంతా



కోమటి జయరామ్ (ఫైల్)

చంద్రబాబు విడుదలకు కట్టుబడి ఉన్నారని, ప్రపంచంలోని ప్రతిదేశంలో 10శాతం మంది తెలుగువారున్నారంటే అది చంద్రబాబు కృషే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారంతా ఏకమై జగన్‌రెడ్డిని తరిమికొట్టటం ఖాయమని అన్నారు..10వేల మైళ్ల దూరంలో ఉన్న ఎన్నారైలకు చంద్రబాబు అంటే ఎంతో ప్రేమ, అభిమానం, గౌరవం అని అన్నారు. మాతృదేశం, స్వరాష్ట్రంపైఅభిమానం చూపాలని ఎన్నారై సోదరులందరినీ కోరుతున్నట్టు కోమటి జయరామ్ వివరించారు.

### 'మేము సైతం బాబుకోసం'

### స్విట్జర్లాండ్, హాకాంగ్, డల్లాస్ టిఎక్స్‌లో తెలుగు ప్రజల ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా 'మేము సైతం బాబు కోసం' అంటూ సిట్జర్లాండ్‌లోని తెలుగు ప్రజలునినదించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు..తెలుగు ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు సేవ వెలకట్టలేనిదని అన్నారు. ఆయన వల్ల ఎంతోమంది విద్యార్థులు ఈ రోజున దేశ, విదేశాల్లో సెటిల్ అవ్వటమే కాకుండా మరలా ఆయన ఇచ్చిన జన్మభూమి కోసం మేము సైతం అనే నినాదాన్ని సొంత ఊళ్లకి బూరివిరాళాలు ఇచ్చారని కొనియాడారు.. ఒక్కటి మాత్రం చెప్పగలమని అంతిమ విజయం ధర్మానిదే అని అన్నారు. చంద్రబాబు ఎప్పటికీ నిజాయితీకి నిలువటద్దం అంటూ అందరూ నినదించారు. ఆంధ్రరాష్ట్రంలో శాంతి భద్రతలు కానీ, పెట్టుబడులు కానీ ఈ సైకోజగన్ పాలనలోఎప్పటికీ రావని అన్నారు. ఆయనకు అధికారం ఇస్తే గంజాయి, మందు, పేకాట ఇవే ఆయన యువతకు తెచ్చే గొప్ప పనులు అన్నారు. అదే చంద్రబాబు వస్తే పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ముక్తకంఠంతో సైకో పోవాలి బాబు రావాలి.. ఆంధ్ర భవిష్యత్తు బాగుపడాలని అన్నారు.

### హాంకాంగ్‌లో 'బాబుతో నేను' అంటూ తెలుగు ప్రజల ప్రదర్శన

హాకాంగ్‌లో తెలుగువారు 'బాబుతో నేను' అంటూ ప్రదర్శన చేశారు. తెలుగుదేశంతోమేం ఉన్నామని, మాకు ఉన్నత జీవితానికి పరిస్థితులుకల్పించిన పరిపాలన భావితరాలవారికి అందాలని, తెలుగు వారు ఎక్కడున్నా గర్వంగా బతకాలని అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని నినదించారు.

### డల్లాస్ టిఎక్స్‌లో ఎన్నారైల క్యాండిల్ ర్యాలీ

ఎపి మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును డల్లాస్ టిఎక్స్‌లోతెలుగు ప్రజలు ఖండించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఈమేరకు నినాదాలు చేశారు.. పెద్దఎత్తున తెలుగు ప్రజలు, వారికుటుంబ సభ్యులు చంద్రబాబుకు మద్దతుగా నినాదాలుచేశారు. బాబును వెంటనే విడుదల చేయాలని నినదించారు.




డల్లాస్ టిఎక్స్‌లో చంద్రబాబుకు మద్దతుగా భారీ ర్యాలీ

# విఘ్నాలు, విభేదాల నుంచి కాపాడే దేవుడు వినాయకుడు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఎస్.ఢిల్లీరావు

**విజయవాడ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** మనిషి జీవితంలోనే కాదు, సమాజంలోను ఎటువంటి విఘ్నాలు, విభేదాలు తలెత్తకుండా కాపాడే దేవుడు వినాయకుడనే నమ్మకం ప్రజలదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు.



తరతరాలుగా భారతీయ జీవనంలోను, సంస్కృతిలోను ఈ విశ్వాసం ఉందన్నారు. అందు వలనే. వినాయకుడిని కులమతాలకు అతీతంగా అందరు ఆరాధిస్తారన్నారు. ఇది భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలో ఏకత్వంలోని నిదర్శనమన్నారు. మానత్వం, మమతాను బంధాలకు మూర్తి రూపమే విఘ్నేశ్వరుడన్నారు. తాడేపల్లి. విజయవాడ క్లబ్‌రోడ్‌లోని గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్‌లో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పాల్గొనా న్నరు. స్వామి వారికి బెంగుళూరు వంకాయలతో తయారు చేసిన మాలను వేసి నీరాజనాలు సమర్పించారు. ఆయనకు పట్టువస్త్రాలు బహూకరించారు. తెలుగు ప్రజలు కుల, మతాలను విస్మరించి సమిష్టిగా పండుగలను జరుపుకుంటారన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 25 సెప్టెంబర్, 2023



### దుర్గా గణపతి ఆలయంలో
# ప్రత్యేక పూజలు చేసిన నగర మేయర్ దంపతులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

సీతంపేట దుర్గా గణపతి ఆలయంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా మేయర్ దంపతులు గణనాధునికి హోమం అభిషేకం సహస్ర నామావళి పూజలు మిగతా 11లో

### వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా
# అన్నసమారాధనలో పాల్గొన్న దామ దంపతులు


11లో

# స్కిల్ స్కాంపై ఢిల్లీలో లోకేష్ తప్పుడు ప్రచారం
### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్కిల్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయినా, జైలు పాలయ్యారని ఢిల్లీలో లోకేష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. స్కిల్ స్కాంలో 371 కోట్ల కుంభకోణానికి చంద్రబాబు నాయుడేనని స్పష్టమవుతోందన్నారు. ఫైళ్లపై 13 చోట్ల చంద్రబాబు, రెండు చోట్ల అచ్చెన్నాయుడు సంతకాలు చేసి నిధులు విడుదలకు అధికారులపై ఒత్తిడి తెచ్చారని అన్నారు. ఈ వివరాలతో కూడిన కాపీని సీఐడీ అధికారులు ముద్దాయికి కూడా ఇచ్చారన్నారు. 40 ఏళ్లుగా ప్రజాధనాన్ని చంద్ర బాబు లూటీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆయనకు లక్ష కోట్ల ఎక్కడి నుంచి వచ్చాయని మిగతా 11లో

# నూతన కోర్టు సముదాయం ప్రారంభం


11లో

ప్రారంభోత్సవానికి హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు



# బొజ్జన కొండకు అంతర్జాతీయ ఖ్యాతి


11లో

బొజ్జన కొండ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన వై.వి.అమర్నాథ్



### సోషల్ మీడియాలో
# వైరల్ అవుతున్న సీఎం జగన్ ఫోటో


11లో

# శ్రీసంపత్ వినాయగర్ బాల గణపతిగా దర్శనం



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఆసీలమెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామి వారికి వినాయకచవితి నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం నవరాత్రి ఉత్సవములలో ఏడవరోజు శ్రీ స్వామివారికి హోమం, అభిషేకాలు, మంగళహారతి ప్రసాద స్వీకారం తదుపరి ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం నారాయణ సేవ అధిక సంఖ్యలో భక్తులకు అన్నదానము నిర్వహించారు. అనంతరం శ్రీ గణపతి స్వామి వారు బాల గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం దేవాలయ మిగతా 11లో

# కొత్త రాజధానిలో కార్యాలయాలు ఎక్కడెక్కడ?



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖలో దసరా నుంచి కొత్త పరిపాలనా రాజధాని కార్యకలాపాలు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించడంతో పనులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విశాఖలో పర్యటించి జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు. అవసరమైన దిశానిర్దేశాన్ని చేశారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు అవరసరమైన కార్యాలయాలు, నివాస గృహాలకోసం గుర్తించిన భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల అంశాలను జిల్లా యంత్రాంగం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టిలో పెట్టారు.కొత్త పాలనా రాజధాని గురించి ఇటీవల కేబినెట్ సమావేశంలో సీఎం జగన్ ప్రస్తావించారు. ఏ కార్యాలయం ఎక్కడ ఉండాలన్న విషయంపై ఇప్పటికే ప్రభుత్వం ఒక మిగతా 11లో

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు తెలుగు మహిళల నిరసన

**ఉద్రిక్తంగా మారిన బీచ్‌రోడ్డు -పాల్గొన్న 300 మంది మహిళా పోలీస్‌లు -పోలీస్ దిగ్బంధనాన్ని ఛేదించుకుని బీచ్‌లోకి మహిళలు -ఉద్రిక్తత మధ్య టిడిపి మహిళలు పోలీస్‌స్టేషన్లకు తరలింపు**

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని తెలుగుదేశం పార్టీ పలువురు నేతలు పేర్కొన్నారు. బీచ్‌రోడ్డులో ఆదివారం సాయంత్రం నారి మహిళా శక్తిర్యాలీకి తరలి వస్తున్న మహిళా నేతలను టిడిపినాయకులను ఎక్కడికక్కడ అరెస్టుచేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. పెద్దఎత్తున బీచ్‌లో మోహరించిన పోలీసులు బీచ్‌లోకి వస్తున్న మహిళలను అరెస్టు చేసి పోలీసు వాహనాల్లో తరలించారు. మాజీ ముఖ్యమంత్రి నారచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తు నిరసన తెలపడానికి పసుపు చీరలు కట్టుకుని, పసుపు వస్త్రాలు, పసుపు టి షర్ట్‌లు ధరించిన మహిళలను అరెస్టు చేసారు. బీచ్ మొత్తం పోలీస్ వలయంతో అష్టదిగ్బంధనం చేసినప్పటికి ఆర్కేబీచ్‌లో పోలీసువలయం చేధించుకుని ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకున్న టిడిపి పోలిట్ బ్యూరో రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, జిల్లా తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, శాసనసభ



మాజీ సభ్యులు, టిడిపి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జి, విశాఖ సౌత్ మహిళా ఇన్‌చార్జి కేఆరిలక్ష్మి గ్రామీణ మహిళా నాయకురాలు మంజుల, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రణవ్ గోపాల్, పుచ్చవిజయ్ కుమార్ తదితర నేతలను అరెసుటచేసిఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు.

### టీడీపీ పొలిటికల్
# యాక్షన్ కమిటీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీలో కార్యక్రమాల నిర్వహణ కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో నందమూరి బాలకృష్ణ, నారా లోకేష్, చింతకాయల అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, ఎంఎ షరీఫ్, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, నక్కా ఆనంద్‌బాబు, కాలవ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర, బీద రవిచంద్ర యాదవ్, వంగలపూడి అనితలను నియమించారు.

# విశాఖలో మహిళ హత్య

మృతురాలి ఒంటిపై బట్టలు లేకపోవడంతో పలు అనుమానాలు


11లో

# చంద్రన్నకు బాసటగా మత్స్యకారులు


11లో

# హరిపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభం



యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వంచే 4.42కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు.వి. రమణ మూర్తి (కన్నబాబు) ,మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రభుత్వంచే నూతనంగా నిర్మించిన బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ భవనం, రైతు భరోసా కేంద్రం భవనం డిజిటల్ లైబ్రరీ భవనం, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే తేజ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## టార్గెట్ అనిత టిడిపి సస్పెండ్ వర్గం గోల్ ఫలించేనా

### జనసేన నాయకులు బుజ్జితో కలిసి సస్పెండ్ నేతలవర్గం



పాయకరావుపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పాయకరావుపేటలో తెలుగుదేశం పారీ నుండి ఇటీవల సస్పెండైన గొర్రెలరాజబాబు, మజ్జూరి నారాయణరావులకు పార్టీ అండతో ఉన్న బలమే తప్ప సొంతబలం ఏమీలేదని కొంతమంది ద్వారా ప్రచారం అవుతున్న నేపధ్యంలో ఈసస్పెండ్ నేతలు తామ బలం ఏమిటో నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలో మాజీఎమ్మెల్యే అనిత ఆమె వర్గీయులు సస్పెండ్ నేతల బలాన్ని తక్కువగా అంచనా వేయడం వల్లే పార్టీనుండి ధైర్యంగా సస్పెండ్ చేసారని టిడిపిలో కొంతమంది నుంచి వినిపిస్తున్న మాట. అయితే సస్పెండ్ నేతలు తమ బలాన్ని తక్కువగా అంచనా వేసిన నేతలకు వచ్చే ఎన్నికల్లో కొత్తఅభ్యర్థికి టిడిపి టికెట్ ఇస్తే తమసత్తా ఏమిటో చూపిస్థామని అంటున్నారు. 2019 ఎన్నికల్లో ప్రస్తుత సస్పెండ్ నేతలు మరికొంతమంది నేతలు అభ్యర్ధనపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాయకరావుపేట టికెట్ కొత్త వ్యక్తికి ఇచ్చారని అప్పుడు టిడిపి ఎంత ఘోరంగా ఓడిపోయిందో మాజీ ఎమ్మెల్యే వర్గీయులద్వారా వినిపిస్తున్నాట. ఆరోజు మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే గెలిచి ఉండేవారని కొంతమంది టిడిపి నేతలు అంటున్నారు. కాగా సస్పెండైన గొర్రెలరాజబాబు 2014లో టిడిపి తరుపున పాయకరావుపేట జెడ్పీటిసి అభ్యర్థిగా పోటీచేసి సుమారు 700స్వల్పఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయనకు బలం లేకుండానే అంత తక్కువ తేడాతో ఓడిపోతారా అనే ప్రచారం కూడా జరుగుతుంది. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన పొత్తుకూడా టిడిపి సస్పెండ్ వర్గం తమ వర్గానికే అనుకూలంగా మార్చుకోవాలని చూస్తుంది. మాజీ ఎమ్మెల్యే అనితతో జనసేన నాయకులు గెద్దంబుజ్జికి ఉన్న విభేదాల వల్ల ఆయన కూడా తమకు కలిసి వస్తారని సస్పెండ్ వర్గం భావిస్తోంది. సస్పెండ్ వర్గం డిమాండ్ ఒకటే,,జనసేనకు టికెట్ ఇస్తే తామంతా పనిచేస్తామని అదే మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే ఇప్పటి తాజా రాజకీయ సమీకరణలను బట్టి ఆమెకు మద్దతుగా పనిచేసే ఆలోచన లేనట్లు ప్రత్యర్థి వర్గం ద్వారా తెలిసింది. భవిష్యత్‌లో జనసేన నాయకులు గెద్దంబుజ్జి అధిష్టానం ఇచ్చిన సూచనలతో ఇక్కడ రాజకీయంగా ఎలా వ్యవహరిస్థారు అన్నది కీలకంగా మారనుంది. ఇదిలా ఉండగా జనసేన నాయకులు గెద్దంబుజ్జి, సస్పెండ్ నేతలు రాజబాబు, మజ్జూరినారాయణరావు తదితరులతో మాజీమంత్రి గంటాకు మంచి సంభందాలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే అనిత గంటా ద్వారా రాయబారం చేస్తే పాయకరావుపేటలో అంతా సద్దుమణిగే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం. ఏది ఏమైనా వైసిపి మీద విజయం దిశగా పోరాడాలంటే టిడిపిలో అందరూ కలిసి పనిచేయాలని అందులో జనసేన కూడా ఉండాలని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ పేటలో 26న జరిగేసభను జయప్రదం చేయాలి

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేటలో ఈనెల 26న జరిగేసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపుఇచ్చారు. ఈనెల 20వతేదీనుండి ఉత్తరాంధ్రా జిల్లాలలో చేస్తున్న బైక్ యాత్ర ఈనెల 26వతేదీ మంగళవారం వస్తున్న సంధర్భంగాసిపిఎం ఆధ్వర్యంలో పాయకరావుపేటలో జరగనున్న సభను జయప్రదం చేయాలని కోరారు. మండలంలో పిఎల్‌పురం గ్రామంలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంభేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎంఅప్పలరాజు, మండలనాయకులు బినాగేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనిపోరాడి 32మంది ప్రాణత్యాగాలు ఫలితంగా ఏర్పడిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రం బిజెపి ప్రభుత్వం ప్రైవేటీ కరణ చేయడానికి పూనుకున్నారని దీనిని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. ప్రజల ఆస్థి అయిన ప్రభుత్వరంగసంస్థ అయిన స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి అందరూ కలిసి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో వి రవికుమార్, బితాతారావు, ఎంకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్‌లో కొయ్యూరు అకాడమీకి పతకాలపంట

### రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులు



కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త

రెజ్లింగ్‌పోటీల్లో కొయ్యూరు రెజ్లింగ్‌అకాడమికి చెందిన విద్యార్థులు మరోసారి ఉత్తమప్రతిభ కనబరిచారు. 67వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపాఠశాల గేమ్స్‌లో భాగంగా ఈనెల21నుండి 23వరకు క్రిష్టాజిల్లా, నున్న గ్రామంలోని జెడ్పీహైస్కూలు వేదికగా నిర్వహించిన రెజ్లింగ్‌పోటీల్లో కొయ్యూరు రెజ్లింగ్ అకాడమికి చెందిన అండర్-14 బాలుర విభాగంలో 5బంగారు, 1కాంస్య పతకాలను సాధించగా, అండర్-14 బాలికల విభాగంలో 1బంగారు, 1సిల్వర్, 2కాంస్య పతకాలను, అలాగే అండర్-17 బాలికలు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలబడి 7బంగారు పతకాలను సాధించారు. కాగా అండర్-17బాలుర విభాగంలో 1బంగారు, 2కాంస్యపతకాలను సాధించిపెట్టారు. అండర్-14లో బాలురు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా రన్నర్స్‌గా నిలదొక్కుకున్నారు. అక్టోబర్‌లో1న మద్యప్రదేశ్‌లోని బోపాల్‌లో జరగనున్న జాతీయస్థాయి అండర్14 రెజ్లింగ్‌పోటీల్లో ఈ ఎంపికైన బాలురు, బాలికలు పాల్గొననున్నట్టు కొయ్యూరు రెజ్లింగ్ అకాడమిశిక్షకుడు అంబటినూకరాజు వివరించారు. ఇదిలా ఉండగా అండర్17 బాలికలవిభాగంలో కె.తబిత(40కిలోలు), కె,రాణి (43కిలోలు), కె.రూతు(46కిలోలు), కె,కేసియా(49కిలోలు), పి.నిర్మల(53కిలోలు), కె.కమల (57కిలోలు), పి.భార్గవి(65కిలోలు) పతకాలు సాధించగా, అండర్14 బాలుర విభాగంలో జె.వెంకట రమణబాబు(35కిలోలు), కె.చిన్నబ్బాయి(38కిలోలు), వి.శ్రీనుబాబు(41కిలోలు), ఎల్.దుర్గాప్రసాద్ (44కిలోలు), పి.రమేష్(48కిలోలు) పతకాలు సాధించారు. అలాగే అండర్17 బాలురవిభాగంలో ఫ్రీస్టైల్లో పి.దారవర్షప్రసాద్(55కిలోలు) విజేతగా నిలిచారు. అండర్14 బాలికల విభాగంలో పి.శ్రావణి(33కిలోలు) విజేతలుగా నిలిచారు. కాగా పతకాలు సాధించిన విద్యార్థులను, శిక్షకుడు పిడి అంబటినూకరాజును మండలంలోని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## జీవిత స్థితిగతులు మార్చే నిర్ణయించేది విద్యాభ్యాసమే

### అడవి బిడ్డలకు విద్యాదానంలో ఉచితంగా పలకా బలపాలు పంపిణీ

కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త



ప్రతీమనిషి యొక్క జీవితస్థితిగతులు మార్చేది, నిర్ణయించేది ఒక్క విద్యాభ్యాసమేనని రెవెన్యూఉద్యోగి, కొయ్యూరుకుచెందిన సమాజసేవకుడు దుమంతి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. గతకొంతకాలంగా అడవిబిడ్డలకు విద్యాదానం కార్యక్రమంలో భాగంగా పలుమారుమూలగ్రామాల్లోని నిరుపేద విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు తదితర సామాగ్రి ఉచితంగా పంపిణీచేస్తున్న ఆయన ఆదివారం మండలంలోని అతిమారుమూల బూదరాళ్ల పంచాయితీ, సాకులపాలెం గ్రామానికిచెందిన 12మంది విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా దుమంతిసత్యనారాయణ మాట్లాడుతూ-నాటి మనిషికి కనీసావసరం చేయాలన్న సదుద్దేశ్యంతోనే ఈ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యయొక్క ప్రాముఖ్యతను ప్రతీఒక్కరు తల్లిదండ్రి గుర్తెరిగి తమ పిల్లలకు విధిగా పాఠశాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో దుమంతి కిరణ్, పోగదాల అరవింద్, సాతాపందు, దుంపాసతీష్, కిల్లోసన్యాసిరావు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణలు, వినాయక నిమజ్జన ఊరేగింపులు




కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త

వినాయకచవితి ఉత్సవాల్లోభాగంగా ప్రస్తుతం మండలంలోని పలుగ్రామాల్లో ఆధ్యాత్మికత సందడి వాతావరణం నెలకొంది. ఈనెల18న వినాయకచవితి సందర్భంగా పలుగ్రామాల్లోని పలువీధుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన భక్తులు గతెరిందురోజులుగా మండపాల ఆవరణలో భారీఅన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువత డ్యాన్సులతో సందడిచేస్తున్నారు. ఇందులోభాగంగా ఆదివారం మండలంలోని రాజేంద్రపాలెంలోని ఒకవీధిలో సర్పంచ్ పీటాసింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, గ్రామపెద్దలు కామోజు నవీన్, గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణచేసి, అట్టహా నిమజ్జన ఊరేగింపును కోలాహలంగా నిర్వహించారు. అలాగే మర్రిపాక పంచాయితీలోని పిడతమామిడి తదితరగ్రామాల్లో సైతం ఆదివారం వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు సందడి,సందడిగా నిర్వహించారు. ఇంకా మండలంలోని పలుగ్రామాల్లో ఇదే వాతావరణం చోటుచేసుకుంది.

## రక్తదానం చేయండి..ప్రాణాలను రక్షిద్దాం

నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



ప్రతిఒక్కరూ రక్తదానం చేయడం వలన ఒకప్రాణాన్ని రక్షించేందుకు ఉపయోగపడుతుందనే ప్రధానమైన ధ్యేయంతో ఒక యువకుడు సైకిల్‌యాత్ర చేపట్టాడు. అస్సాం రాష్ట్రానికి చెందిన ఒకయువకుడు రక్తదానం చేయండి అంటూ సైకిల్‌పై భారతదేశాన్ని చుట్టుముడుతూ ఒక్కొక్క రాష్ట్రంలో అవగాహన కల్పిస్తున్నాడు. ఈయువకుడు సైకిల్‌యాత్ర నక్కపల్లికి చేరుకోవడంతో స్థానిక పోలీసులు మండలంలో పి.హెచ్.సి వైద్యాధికారి కిషోర్‌కుమార్ ఎదుర్ల ఆయన చేస్తున్న సాహసాన్ని అభినందించారు. రక్తదానాన్ని చేయించుకోవడం వలన ఒకరిని రక్షించేందుకు అవకాశం ఉంటుందని ఆయువకుడు తెలిపారు.

## తెలుగుదేశం పొలిటికల్ యాక్షన్ కమిటీలో అయ్యన్న- అనితలకు చోటు



నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీలో 14మందిని నియమిస్తూ రాష్ట్రపార్టీఅధ్యక్షులు అచ్చెన్నాయుడు ఒకప్రకటనలో తెలియచేసారు. తెలుగుదేశం పార్టీ యాక్షన్ కమిటీలో అనకాపల్లిజిల్లాలో ఇద్దరు నేతలకు చోటు లభించింది. మాజీమంత్రి పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడుతో పాటు పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్‌బ్యూరోసభ్యురాలు వంగలపూడి అనితకు చోటు లభించింది.

## వేంపాడులో ఆయుష్ ఆరోగ్యమేళా

నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడుగ్రామంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలోభాగంగా ఆయుర్వేద ఆస్పత్రి ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిబిరాన్ని సర్పంచ్ ఏడిదనూకరత్నం, పిఏసిఎస్ పర్సన్ ఇన్‌చార్జి అయినంపూడి మణిరాజు ప్రారంభించారు. ఈసంధర్భంగా డాక్టర్ అభినయ్‌కుమార్ మాట్లాడుతూ వేంపాడు హెల్త్ అండ్ వెల్నెస్‌సెంటర్ మరోపది రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈసేవలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో త్వరలో లాబ్‌సదుపాయం కూడా ఉంటుందన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో సూర్యనారాయణ, యోగాటీచర్లు కెపార్వతీదేవి, డిరాంబాబు పాల్గొన్నారు.

## ఉపకరణములకై గుర్తింపు శిబిరం ఉపయోగించుకోండి : జిల్లా కలెక్టర్



నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆలిమ్‌కో సంస్థ ముందుకువచ్చిందని వారి సహకారంతో ఈఉపకరణముల ప్రత్యేక గుర్తింపు కార్యక్రమాన్ని ఈనెల 26నుంచి 29వరకూ జిల్లాలోని అన్నిచోట్ల ప్రధానమైన మండల కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ రవిపటాన్‌శెట్టి ప్రభాతవార్తకు తెలిపారు. భారతప్రభుత్వంచే గుర్తింపుపొందిన ప్రముఖ కృత్రిమమైన అవయవాల కేంద్రాల తయారీ కేంద్రం ఆలిమ్‌కో హైదరాబాద్ వారు విభిన్నప్రతిభావంతులకు గుర్తింపుపొందిన వారికి సహాయ ఉపకరణములు ఉచితంగా సరఫరా చేసేందుకు ఈగుర్తింపు కేంద్రాలను వీటిని అర్హతకలిగిన వారు ఉపయోగించుకోవాలని కోరారు. ఈగుర్తింపు శిభిరంలో మూడు చక్రాల సైకిళ్ళు, వీల్‌చైర్లు, చంకకర్రలు, కృత్రిమకాళ్లు, తదితర మిషన్లు మానశిక ప్రతిభావంతుల పిల్లలకు కిట్లు లేప్రసీ సోకేవారికి ఎడిఎల్ కిట్ సిపిచైర్, బ్యాటరీఆపరేటెడ్ మూడుచక్రాల సైకిళ్ళు ఈవిధంగా పరికరాలు అందచేస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ప్రధానంగా మెడికల్‌బోర్డు వద్ద తీసుకున్న సదరం ధృవపత్రం ఉండాలని, ఆదాయధృవపత్రం, రేషన్‌కార్డులేదా ఓటర్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండుఫోటోలు అంగవైకల్యం కనిపించేవిధంగా సంభందిత కార్డు తీసుకుని రావాలని పేర్కొన్నారు. మూడుసంవత్సరముల ముందు ఉపకరణములు తీసుకున్నవారు అర్హులు కారని ఈశిబిరం సహాయ ఉపకరణములకు మాత్రమేనని ఈశిబిరంలో ఎటువంటి ధృవపత్రాలు జారీచేయరని 80శాతం ఉన్నవారే బ్యాటరీ సైకిళ్ళకు అర్హులని తెలిపారు. ఈనెల 26వతేదీన ప్రారంభమయ్యే ఈగుర్తింపు శిబిరం ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకూ మాత్రమేనని 26న అనకాపల్లిరూరల్, అచ్చుతాపురం, కశింకోట, మునగపాక, పరవాడ, సబ్బవరం ప్రాంతాలవారికి 27వతేదీన చోడవరం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోనూ నక్కపల్లి, పాయకరావుపేట, రాంబిల్లి, ఎస్‌రాయవరం, ఎలమంచిలిరూరల్ మండలాలకు ఎలమంచిలి డిగ్రీ కళాశాలలోనూ 28వతేదీన గొలుగొండ, కోటఉరట్ల, మాకవరపాలెం, నర్సీపట్నంరూరల్, నాతవరం, రోలుగుంట, మండలాలకు ఎపిరెసిడెన్సియల్ పెదబొడ్డేపల్లి నర్సీపట్నంనందు ఈనెల 29వతేదీన జరగనున్నట్లు తెలిపారు. ఈశిబిరాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్, జెసిలు పిలుపుఇచ్చారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరితో ప్రాధమిక విద్యావ్యవస్థ నిర్వీర్యం

### రాష్ట్రష యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్



రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి వలన ప్రాధమిక విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ ఆరోపించారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సం.పూర్తయిన సందర్భంగా విజయవాడలో అక్టోబరు ఒకటో తేదీన నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకల ప్రచారయాత్ర పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాలో రాజవొమ్మంగి మండల కేంద్రానికి ఆదివారం దుయం చేరుకోవడం జరిగింది. రాజవొమ్మంగిలో యుటిఎఫ్ జెండాను సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణవర్మ యూనియన్ జెండాను ఎగురవేసారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజా పూలమాలలను వేశారు. అనంతరం కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ అక్టోబరు ఒకటో తేదీన 10 వేల మంది ఉపాధ్యాయులుతోవిజయవాడ జరిగే స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 95 వేల మంది యుటిఎఫ్ యూనియన్ సభ్యులు ఉన్నారన్నారు. పాఠశాలల విలీనంలో భాగంగా 26 వేల మంది ఉపాధ్యాయులు కుదింపు జరిగిందన్నారు. జీవో నెంబరు 117 వలన ఉపాధ్యాయులు కొరత ఏర్పడిందన్నారు. గ్రామానికి ఒక ప్రాధమిక పాఠశాల ఉండాలన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులు భర్తీ నోటిఫికేషన్ ఉండదన్నారు. రాష్ట్రంలో 4,500లు ఉన్నత పాఠశాలలు, 34 వేలు ప్రాధమిక పాఠశాలలు ఉన్నాయని అన్నారు. జెడ్డంగి పిహెచ్‌సిలో జ్వరంతో వైద్యసేవలు పొందుతున్న ఆదివాసీ పండ్లు అందించి పరామర్శించి వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజు, అల్లూరి జిల్లా అధ్యక్షులు విల్సన్, ప్రధాన కార్యదర్శి మహేష్, రాష్ట్రకౌన్సిలర్ మఠం ఉదయ్, రాజవొమ్మంగి మండల అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, అసోసియేట్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు, తాడే లక్ష్మీప్రసన్న, జిల్లాకౌన్సిలర్లు మిరియాల రమేష్‌బాబు, బీరబోయిన వెంకటలక్ష్మి, మండల కోశాధికారి కానెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోబోలు తయారీలో గిరిజన ఆశ్రమ విద్యార్థులు ప్రతిభ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాధమికోన్నత పాఠశాల గిరిజన విద్యార్థులు రోబోలు తయారీలో ప్రతిభను చాటారు. ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌దినకర్ ఆద్వర్యంలో టెక్‌టీమ్ శిక్షకులు వీరబాబు, పార్ధు ఐక్యంగా 40 మంది విద్యార్థులకు మన అందుబాటులో ఉన్న వస్తువులుతో 8రకాలు రోబోలు తయారీపై మూడు రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. 23 తేదీన పిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు చప్పా ప్రసాద్ పర్యవేక్షణలో విద్యార్థులు శిక్షణ పొంది తయారుచేసిన రోబోలను ప్రదర్శించారు. సర్వేంగ్ రోబో, ఇంటిలిజెంట్ ట్రైన్, లయిన్ పాలోవర్, షాపింగ్ ట్రాలీ, స్వెయిన్ రోబో, అగ్రికల్చర్ రోబో, వీల్‌చైర్‌లను ప్రదర్శనలో రాజవొమ్మంగిలో అన్ని స్కూల్ విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా శిక్షణ ఇచ్చిన వీరబాబు మాట్లాడుతూ రోబోలు తయారీకి పామ్‌షీట్స్, ఆర్డినోబోర్డు, మోటార్‌డైవర్స్, బ్లూటూత్ మాడ్యూల్, మోటార్స్‌ను ఉపయోగించడం జరిగిందన్నారు. రాజవొమ్మంగి ఆశ్రమపాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉన్నదని, వారు వర్క్‌షాపు కావాలని కోరడంతో వచ్చి శిక్షణ ఇచ్చామని వీరబాబు అన్నారు. టెక్ టీమ్ (విశాఖపట్టణం, పెందుర్తి) సంస్థ ద్వారా శిక్షణ పొందిన 40 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను ఉపాధ్యాయులు చేతులు మీదుగా అందించారు, గిరిజన విద్యార్థులు మేదాశక్తిని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్‌దినకర్, చప్పా ప్రసాద్, శేఖర్‌బాబు, అర్జున్, కృష్ణ, పెంటన్నదొర, వి.చిన్నబ్బాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షలు స్రీనిధి రుణ సౌకర్యం : సిసి సూర్యనారాయణ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ హెల్త్‌న్యూట్రీషన్ సెంటర్‌లో ఆదివారం విఓ లీడరు సాయిన బేబి అద్యక్షతన మహిళా సంఘ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిసి సూర్యనారాయణ మాట్లాడుతూ జెడ్డంగి గ్రామసమైఖ్య.1కు స్త్రీ నిధి రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. కొత్త లబ్ధిదారులు వివరాలను వెంటనే ఆన్‌లైన్ చేయాలన్నారు. ప్రతీ మహిళ సంఘ వివరాలు, అప్పు, పొదుపు అన్నీ లోకోస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ వీధుల్లో డ్రైయిన్లు, విద్యుత్ సమస్య, రోడ్లు పలు సమస్యలు మహిళలు దరకాస్తు రూపంలో యంపిడిఓకు తెలియజేయవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ సాయిన బేబీ, సెక్రటరీ గాడిల్లి సూర్యాకాంతం, ట్రెజరర్ నీలాద్రి సంధ్య, సిసి సూర్యనారాయణ, విఓఏ సిహెచ్.పద్మసుందరి, 50 మంది మహిళలు పాల్గొన్నారు.

## వినాయకుని దర్శించుకున్న కొప్పిశెట్టి

నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో ఉన్న పలివెలవీది-అవ్వారీ వీదిలో ఏర్పాటుచేసిన వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టిడిపి మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటుచేసిన అన్నసమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు దర్శించుకున్న వారిలో గొడుగుల బంగారాజు, టైలర్ అప్పన్న, గిడుతూరి బాబ్జి, మాడెంరాజు తదితరులు ఉన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

### ఆయుష్ గణపతి పంచముఖ మహాగణపతులను దర్శించుకున్న వై.వి.సుబ్బారెడ్డి, దేవన్ రెడ్డిలు

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



విఘ్నాలు తొలగించి, సుఖసంతోషాలు ప్రసాదించే శ్రీగణనాధుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని , వారు సుఖసంతోషాలతో జీవించాలని ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్ వై.వి.సుబ్బారెడ్డి ఆకాంక్షించారు. చవితి ఉత్సవాలలో భాగంగా గాజువాకలో బిహెచ్‌పివి గ్లోబెక్స్ సమీపంవద్ద ఏర్పాటు చేసిన 112అడుగుల ఆయుష్‌గణపతిని, లంకామైదానంలో ఏర్పాటు చేసిన పంచముఖ మహాగణపతులను ఆదివారం ఉదయం ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్ వై.వి.సుబ్బారెడ్డి, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్‌రెడ్డిలు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ ప్రతినిధులు బచ్చల త్రిమూర్తులు, కొసిరెడ్డి గణేష్‌లు వై.వి.సుబ్బారెడ్డికు స్వాగతం పలికి, శాలువకప్పి, పుష్పగుఛ్చానిచ్చి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేసారు. రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ భక్తి భావంతో భారీ ఎత్తున్న గణపతి విగ్రహాలను ఏర్పాటుచేసి, గాజువాకకు, విశాఖపట్నానికి, ఆంధ్రప్రదేశ్ కు అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చారని నిర్వాహకులను అభినందించారు. విగ్రహాలను పూర్తిగా మట్టితో చేయడం వలన పర్యావరణానికి మేలు అని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మక చింతన కల్గివుండాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తిప్పల వంశీరెడ్డి, వైకాపా నాయకులు బోగాది సన్నీ, ధర్మాల శ్రీను, పల్లా చినతల్లి, యువశ్రీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరస్టుకు నిరసనగా పోస్టుకార్డు-ర్యాలీలు



మాకవరపాలెం సెప్టెంబరు 24 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో చంద్రబాబుకు తోడుగా మేము సైతం అనే నినాధంతో పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభమయ్యిందని మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు తెలిపారు. ఈమేరకు అదివారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరస్టుకు నిరసనగా మండలంలో ప్రతీ రోజు విన్నూతన రీతిలో కార్యక్రమం రూపకల్పన చేసినట్లు పాత్రుడు తెలిపారు. ఇదే క్రమంలో మండలంలోని ప్రతీ గ్రామంలో ప్రతీ రోజు విన్నూతన తరహాలో నిరసన కార్యక్రమాలు చేసేవిదంగా పార్టీ నాయకులకు కార్యకర్తలు సూచించడం జరిగిందాన్నరు. దీనిలో భాగంగా మండలంలోని వజ్రగడ పంచాయితీలో స్థానిక టిడిపి నాయకులు తమనార అప్పలనాయుడు గోవింద తెలుగుయువత సభ్యులు అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా ముందుగా చంద్రబాబు అక్రమ అరస్టు తగదని పోస్టుకార్డు ఉధ్యమం ప్రారంభించారు. తదనంతరం రాజారెడ్డి రాజ్యం వద్దు అంబేధ్కర్ రాజ్యం ముద్దు అనే నినాదాలతో ముందుగా దలితవాడల్లో ప్రారంభమయిన నిరసన ర్యాలీ గ్రామంలలో ప్రధాన రహదారుల గుండా కలియ తిరిగారు. అక్రమ అరస్టులు అపాలి సైకోపోవాలంటూ నినాదాలు చేసారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## చెరుకుంపాలెం వినాయకుడు లడ్డూ వేలం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం రామాలయం ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహం వద్ద ఉంచిన లడ్డూవేలం కార్యక్రమం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అద్యక్షతన జరిగింది. చెరుకుంపాలెం యూత్ సభ్యులు రూ.4,500లుతో లడ్డూని సొంతం చేసుకున్నారు. అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, చోడి శ్రీనివాస్ (టీచర్)తోలాటి దుర్గాప్రసాద్, తుమ్మల వెంకట్రావు, తుమ్మల బాబి, మంతెన చిన్న, కంటిపూడి జెమిని, డా.సత్యమోహన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతాం



గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తేదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా ఇరికించి ఏసీబీ కోర్టు అరెస్టు చేసినందుకు నిరసనగా పాత గాజువాక ప్రధాన కూడలివద్ద గత కొద్దిరోజులుగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలకు ఆదివారం గాజువాక జనసేనపార్టీ పిఏసి సభ్యులు కోన తాతారావు ఆధ్వర్యంలో జనసేనపార్టీ శ్రేణులు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి 72వ వార్డు కార్పోరేటర్ ఏజె స్టాలిన్ ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు దీక్షా శిభిరం వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు. వారిని పల్లా శ్రీనివాసరావు ఆహ్వానించగా ఇరు పార్టీలకు చెందిన కండువాలను వేసుకొని చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ వైకాపా ప్రభుత్వం విధానాలపై వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, ప్రశ్నించినవారి గొంతును నొక్కి జైలు పాలు చేసి, పైశాచిక ఆనందం పొందుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని ధ్వజమెత్తారు. దీనిని రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని, ఓటుతో ప్రజలు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైన చంద్రబాబునాయుడు నిర్దోషి అని ప్రకటించి, భేషరతుగా విడుదల చేయాలని లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేసి ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ కర్పోరేటర్ దల్లి గోవిందరెడ్డి, నాయకులు గడసాల అప్పారావు, గంధం వెంకటరావు, సిపిఐ నాయకులు కసిరెడ్డి సత్యాన్నారాయణ, టిడిపి కార్పోరేటర్లు బొండాజగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడవివరం సొసైటీ సర్వసభ్య సమావేశం

సింహచలం సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



అడవివరం సహకారపరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక బృందావనంలో జరిగింది. సొసైటీ అధ్యక్షుడు క్రి. అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధ్యక్షుడు సమాధానం చెప్పారు. సంఘం అభివృద్ధికి సభ్యులు సూచనలు చేశారు. సిబ్బంది అధికంగా ఉన్న నేపధ్యంలో రికవరీల పై దృష్టి పెట్టాలని మజ్జి.శ్రీనివాసరావు ,సలహ ఇచ్చారు. ఈ సందర్భంగా అద్యక్షుడు అప్పలస్వామి మాట్లాడారు. సుమారు 159 కోట్ల రూపాయలు లావాదేవీలతో సంఘం దినదినాభివృద్ధి చెందితుందని చెప్పారు. 97 కోట్ల 58లక్షల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయని అన్నారు. సభ్యులు ఆర్ధిక పరమైన అవసరాలతో పాటు సామాజిక భాద్యతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సభలో సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని హామి ఇచ్చారు. సంఘం ఉన్న డిపాజిట్లు కుదవు పెట్టిన బంగారానికి ఎటువంటి బెంగాలేదని అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. ముందుగా సంఘం 2023వార్షిక బడ్జెట్ ని కార్యదర్శి శివ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బోర.ప్రసాద్‌రెడ్డి ,సూరిబాబు, బంటుబిల్లి.మహేష్, మజ్జి.ధర్మ ,కోరడా.ఈశ్వరరావు ,కోలుసు గురునాధరావు, గేదల.మురళీకృష్ణ ,లండ.వెంకటరమణ, గునుశెట్టి. శ్రీనివాసరావు ,ఆకుల.నాగరాజు తదితరలు పాల్గోన్నారు.

## పలివెల వీధిలో భారీగా అన్నసమారాధన



నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వినాయకచవితి సంధర్భంగా నవరాత్రుల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలివెల వీదిలో భక్తమార్కండేయ సంఘం సారధ్యంలో ఏర్పాటుచేసిన అన్నసమారాధనకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఉపసర్పంచ్ వీసంరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డుసభ్యులు అల్లాడకొండబాబు, గొడుగుల బంగార్రాజు, సురేష్, చేనేత సొసైటీఅధ్యక్షులు గిడుతూరి నాగబాబు, కళాశాలచైర్మన్ మాడెంరాజు, గిడుతూరిబాబ్జి, డాక్టర్ పలివెలశ్రీనుతో పాటు పెద్దఎత్తున భక్తులు, గ్రామపెద్దలు పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసమారాధనలో జాగరపులచ్చుబాబు, గిడుతూరిబాబాజీ, గుతకాలఅప్పలరాజు, గొడుగుల గోవిందు, శివ, శ్రీనివాసరావు, రాజు తదితరులు ఉన్నారు.

## 98వార్డులో చంద్రబాబునాయుడు మద్దతుగా కాగడాల నిరసనకు ఆటంకం

సింహచలంప్రభాతవార్త

98వార్డు కార్పోటరేటర్ పివి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల .శ్రీనివాస్ ఆద్వర్యంలో సింహచలం తోలిపావంచా వద్ద తెలుగుదేశం పార్టీ నాయకలు కాగడాలతో నిరసన కార్యక్రమం చేపట్టగా ముందుగా పోలీస్ యంత్రాంగం కార్పోరేటర్ పి.వి.నరసింహం వార్డు అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు ఇతర నాయకులను వారి వారి ఇండ్ల వద్ద ముందస్తు చర్యలో భాగంగా హౌస్ అరెస్టు చేశారు. అనంతరం కార్పోరేటర్ పివి.మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శాంతి పూర్వకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జగన్ ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలను భయాందోళనకు గురి చేస్తున్నారు. అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా మా నాయకుడిని ఇబ్బందులకు గురి చేయడం చాలా భాధాకర విషయం అని, చంద్రబాబు నాయుడు నిర్ధోషిగా బయటికి వచ్చేవరకు నిరంతరం మా కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహిస్తామని అన్నారు.

## 114వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

**-ఆరోగ్య కార్యక్రమం కింద 250 మందికిపైగా కంటి పరీక్షలు**




విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బిఐఎసి) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 300మంది హాజరు కాగా 270మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 158కి ఉచిత అద్దాలను అందించి మిగతా 60మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా 20మందికి కెటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలిన వారికి 115వ శిబిరానికి మరియు 116వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ ఫలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఐఆర్ పార్ట్ నర్ దొరస్వామి ఈకార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాలు ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈకార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ 11వ వార్షికోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ 11వ వార్షికోత్సవం ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి నగర పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ వృత్తి పవిత్రమైనది మానవసేవ చేయడానికి వీలయిన అవకాశాల్లి ఈ వృత్తి ద్వారానే వీలవుతుందని చెపారు. రాబోయే కాలంలో ఉపయోగపడేలా సేవలు రోస్పిర్తితో కూడిన విద్య ద్వారా వైద్య వృత్తి వ్యక్తి త్వానికి వన్నె తేవాలని కోరారు. ర్యాగింగ్కు డ్రగ్స్కు దూరంగా ఉండాలని కోరారు. తను జేమ్స్, పాండేదేలో చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని ఈకళాశాల యాజమాన్యం కాలేజీకి కార్యక్రమాలు చక్కగా తీర్చిదిద్దారన్నారు. అనుభవం కల్గిన తనకు సుపరిచితమైన డా. పివి సుధాకర్ ఈ కళాశాల డీన్గా ఉండడం కాలేజీ ఎందరో సాధించగలదని చెప్పారు. డాక్టర్ పి యు సుధాకర్ డీన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకి ప్రాధాన్యత నిచ్చినట్లే స్పోర్ట్స్, గేమ్స్ సమాజ సేవ రోస్పిర్తి మీద కూడా ఎంతోశ్రద్ధ చూపాలన్నారు. మేనేజ్మెంట్ తరపున విశాఖ డీజీ ఎన్ఆర్ఐ రెడ్డి, కె బాలిరెడ్డి, సితోక నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్రెడ్డి కళాశాల సాధించిన అభివృద్ధి గురించి వివరించారు. మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సుజాత రత్న కుమారి, హాస్పిటల్ ద్వారా అందించిన సేవలు పొందుపరచిన పనులను వివరించారు 11వందల పడకల హాస్పిటల్ లో ఎన్నో సేవలు అందిస్తున్నామని చెప్పారు. వార్షిక యూనివర్సిటీ పరీక్షలలో ఉత్తమంగా మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్స్ ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. స్పోర్ట్స్ ఛాంపియన్ ట్రోఫీ కూడా అందించారు. విద్యార్థులచే ఉత్తమమైన ప్రదర్శన గా నృత్యములు దేశభక్తి నాటికలు ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి డా పి వి సుధాకర్, డీన్ అధ్యక్షత వహించగా ఏఓ శివప్రసాద్ పర్యవేక్షించారు ఈకార్యక్రమంలో విద్యార్థి ప్రతినిధులు మౌనిక, సాయికిరణ్, కుహరాతియా, సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం కాలనీలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**-3వేల మందికి మహా అన్నసమారాధన**

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



శ్రీ వినాయక చవితి ఉత్సవాలు మధురవాడ సాయిరాం కాలనీ ఫేస్ 1 లో ఘనంగా జరుగుతున్నాయి ఈమేరకు ఆదివారం 3వేల మందిభక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ స్వామి సుబ్రహ్మణ్యస్వామి వ్యవస్థాపక ధర్మకర్త గుమ్మడి మధు ఆధ్వర్యంలో సాయిరాం కోలనీ గ్రామస్తుల ఆలయ కమిటీ సహకారంతో వినాయక చవితి ఉత్సవ కార్యక్రమాలు ప్రతిరోజు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తరపున పైడ్ల ఆర్థిక సహాయంతో మూడు వేల మందికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈసందర్భంగా గుమ్మడి మధు మాట్లాడుతూ 2016నుంచి స్వామివారి ఉత్సవ కార్యక్రమాలు నిర్వాహంచాం జరుగుతున్నాయన్నారు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామాలయం ధర్మకర్త పోతుల పాత్రుడు ప్రధాన అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, ఉప అర్చకులు ప్రదీప్, ఫేస్ 3 అధ్యక్షుడు కర్రం జగన్నాధరావు, బి జగ్గారావు, బారువలి సింహాచలం జి సుగుణ డి లక్ష్మీ, గుమ్మడి క్యాంటీ మధుపాద తారకేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



డా.వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం లో భాగంగా కాంపస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేశారని కళాశాల ప్రిన్సిపల్ డా. ఐ విజయబాబు తెలియజేశారు. కళాశాల దగ్గరలోని భానునగర్ కాలనీ వాసులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించి అవగాహనా కార్యక్రమాలను చేపట్టారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. టి సామ్యూల్ డేవిడ్ రాజ్, డా. పి ఉమామహేశ్వరరావు డా. జి విజయప్రతాప్, డా బి లక్ష్మి, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 26న సినీ సంగీత విభావరి-సకసం గౌరవాధ్యక్షుడు కంచర్ల అచ్యుతరావు

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఈనెల 26న హ్యాపీ హ్యాపీ బర్త్డే మల్టీమర్ట్ శిల్పకన్న సినీ సంగీత విభావరి ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో 26వతేదీ సాయంత్రం 5.45 గంటలకు జరగనుందని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాప్రగడ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలను లో గల అసోసియేషన్ కార్యాలయంలో ఉపకార్ గ్రూప్స్ అధినేత, సకల కళాకారుల సంక్షేమ సంఘంగౌరవాధ్యక్షుడు కంచర్ల అచ్యుతరావు సినీ సంగీత విభావరికి సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ, గాయకులు పలుచిత్రగీతాలు ఆలపించనున్నారు తెలిపారు. కళాసంస్థల అధినేతలు, సంగీతప్రియులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయకుడు బొమ్మిడి సత్యనారాయణ, కెవన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా విన్నూత్న నిరసన

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



విశాఖ తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు నక్కల్లకృష్ణారావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదని, చట్టాలపై అవగాహనలేదని,వైఎస్సార్సీపికి చిత్తశుద్ధిలేదని వాటికి నిరసనగా వైఎస్సార్సీపికి చిత్తశుద్ధి కలగాలని చెత్తను ఊడిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు గంటాశ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ నుంచి సంఘాలలో ఒకటైన టిఎన్టియుసి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమన్నారు. చంద్రబాబునాయుడును విడుదల చేసే దాక పంతం నెగ్గించుకోవడం కోసం ఆయనను కష్టాల్లో ఆయన్ని ఈ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతూ ఇన్నర్రింగ్ రోడ్ ఫైబర్నెట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో కోర్టును తప్పుదోవ పట్టించి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకి కాకుండా నారా లోకేష్ను కూడా అక్రమంగా అరెస్టు చేయాలని చూస్తున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పటికీ మేము బాయిటలేమిఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిఎన్టియుసి జిల్లా ప్రధానకార్యదర్శి ఉర్రాయి సాగర్రావు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సజీర్, ఎపి క్రిస్టియన్మైనార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్, ఐన్టూసి బండారుఅప్పారావు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాను కలిసిన అనిత



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు ని మాజీ ఎమ్మెల్యే టీడీపీ పొలిట్ బ్యూరో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదివారం గంటా శ్రీనివాసరావు నివాసం లో కలిసి ప్రస్తుత రాజకీయ పరిణామాలు గురించి చర్చించారు.

## విశేష ఆదరణ పొందిన కిన్లీ వైజాగ్ బే మారథాన్

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కిన్లీ వైజాగ్ బే మారథాన్ యొక్క ఆరవ ఎడిషన్ ఆదివారం ఎతో ఉత్సాహంతోను మరియు సంఘం నుండి భాగస్వామ్యంతో ప్రారంభమయినందున అద్భుతమైన విజయాన్ని సాధించింది. మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి, పోలీస్కమిషనర్ రవిశంకర్ తో కలిసి మారథాన్ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఏడాది కిన్లీ వైజాగ్21కె మారథాన్ అన్ని స్థాయిల రన్నింగ్ ఔత్సాహికులను అందించడానికి నాలుగువిభిన్న విభాగాలు ఉన్నాయి. ఛాలెంజింగ్ 21కె హాఫ్ మారథాన్) ,10కె, 3కె, 5కె పరుగులు, వివిధ విభాగాల్లో మొతతం 9000 మంది రన్నర్లు ఉత్సాహంగాపాల్గొనడంతో ఈ ఈవెట్ విశేషమైన ఆదరణ పొందింది. గత ఆరుసంవత్సరాలుగా ఏటా నిర్వహించబడుతున్న, కిన్లీవైజాగ్ మారథాన్ వైజాగ్ కమ్యూనిటీ యొక్క శాశ్వత స్ఫూర్తికి, ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలికి వారినిబద్ధతకు నిదర్శనంగా కొనసాగుతుంది. కిన్లీ వైజాగ్ బే మారథాన్ ఈ ఏడాది ఈవెంట్ను చరస్మరణీయమైనదిగాచేసిన భాగస్వాములు, వాలంటీర్లు, స్పాన్సర్లు, మద్దతుదారులందరకి కృతజ్ఞతలు తెలియచేస్తుంది. ఐక్యత, అంకితభావం యొక్క ఈ అద్భుతమైనప్రదర్శన మన నగరంలో ప్రియమైన విలువలను ప్రతిబింబిస్తుంది.

## ప్రముఖ గాత్ర సంగీత విద్యాంసురాలు వసుధరవి (చెన్నై)కి ఎంఎస్ సుబ్బలక్ష్మి ఎండోమెంట్ అవార్డు బహూకరణ



జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం లో ఆదివారం సాయంత్రం విశాఖ మ్యూజిక్ అకాడమి విశాఖపట్నం ఆధ్వర్యం లో ప్రముఖ గాత్ర సంగీత విద్యాంసురాలు,వసుదరవి (చెన్నెయ్) కిభారతరత్న యం. యస్.సుబ్బలక్ష్మి ఎండోమెంట్ అవార్డు ప్రధానోత్సవం, గాత్ర సంగీత సభ జరిగాయి. ఈ సందర్భంగాఖమాస్ రాగవర్ణం-మాతే మలయధ్వజ-ముత్తయ్యభాగవతార్ సిద్ధి వినాయకం -చామరం- ముత్తుస్వామి దీక్షితార్ నన్నుబ్రోవు-లలిత-శ్యామ శాస్త్రి ఏతావునర-కళ్యాణి-త్యారా చందమామ రోవో-బెహాగ్-అన్నమయ్య మోసచేసిన జావళి కచేరి ముందుగ నేటి గాత్ర విదూషి వసుధరవి (చెన్నై)ని భారతరత్న ఎంఎస్.సుబ్బలక్ష్మి ఎండోమ్మెంట్ అవార్డును బహుకరించారు. సభ ఉపాధ్యక్షులు రాజారావు, డా.పేరాల బాలమురళీ, కార్యదర్శి ఎంఎస్.శ్రీనివాస్, కోశాధికారి వీరఘంట చంద్రశేఖర్ సభా నిర్వహణలో పాలుపంచుకున్నారు. విఎస్ఎన్ మూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఏనుగుతునిలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు

కశింకోట,సెప్టెంబరు 23, ప్రభాతవార్త

మండలంలోని ఏనుగుతుని గ్రామంలో భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదిన పక్షోత్సావాలలో భాగంగా శనివారం స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ వారి పర్యవేక్షణలో బిజెపి యువమోర్చా నాయుకులడు నిమ్మదల మోహన్రావు ఆద్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికలవర్, రోటరీ కంటి ఆసుపత్రుల వారిచే ఉచిత వైద్య పరిక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, అనకాపల్లి బిజెపి మహిళా కార్యదర్శి ఒరుగంటి నాగమణి, కశింకోట బిజెపి మండల అధ్యక్షుడు కరక సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ విస్తరణ అధికారిగా ప్రొఫెసర్ డా.మాదిన ప్రసాదరావుకు జాతీయ అవార్డు

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర పశు సంవర్థకశాఖలో ప్రభుత్వ పథకాలు-పశుపోషణలో నూతన ఆవిష్కరణలపై రైతులకు అవగాహన కల్పించడంలో చేసిన వి స్రుత సేవలకుగాను పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకులు డా.మాదిన ప్రసాదరావుకు ఉత్తమ విస్తరణ అధికారిగా జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. తెలంగాణలోని భారత ప్రభుత్వ సస్థ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ వారు నిర్వహిస్తున్న జాతీ సమ్మేళనంలో ఈ అవార్డును ఈనెల 27న ప్రొ.జయశంకర్ వ్యవసాయ కళాశాలలో అందుకోనున్నారు. జిల్లా మరియు రాష్ట్రస్థాయి శిక్షణా సంస్థలో పల కర్యక్రమాల్లో డా.మాదిన తరగతులు భోధించారు. 8రాష్ట్రాల్లో 10 కేద్రరపభుత్వ సంస్థల్లో 13 శిక్షణా కార్యక్రమాల్లో తరేఫదు పొందిన డా.మాదిన సిబ్బందికి, పశుపోషకులకుశిక్షణ ఇవ్వడంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అత్యున్నత ప్రయోగాలకుశ్రీకారం చుట్టారు.

## నేడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మృత్యంజలితో సంగీత కార్యక్రమం

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రముఖ చలనచిత్ర నేపథ్యగాయకుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 3వ వర్థంతిని పురస్కరించుకుని యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 'స్మృత్యంజలి' పేరిట బాలు స్వరం నుంచిజాలువారినకొన్ని సంగీత కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు యాక్మి సంస్థ వ్యవస్థాపకుడు ప్రతాప్కుమార్ తెలిపారు. ఈ సినీ సంగీత కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకులు రికార్డింగ్ ఆర్టిస్ట్ రాము (చెన్నై), తెలుగు ఇండియన్ఐడల్-2022 , ప్రముఖ యువగాయని కుఆరివైష్ణవి, కొవ్వూరి (హైరాబాద్), ఐజి కాళిదాసురంగారావు, పి.ఆనంద్, శ్రీమతి హోజత్లు, సంగీత ప్రియులను మూడు గంటలపాటు అలరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగానిహరివెంకటకుమారి, ఆత్మీయ అతిధులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావుమంతెన సతయనారాయణరాజు, విజయ్నిర్మాణ్కంపెనీ అధినేత సూపరెడ్డి విజయ్కుమార్, సిఎంఆర్ గ్రూప్ అధినేత మావూరి వెంకటరమణ పైడాఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ పైడాకృష్ణప్రసాద్, లీడర్ పత్రికా సంపాదకుడు వివి.రమణమూర్తి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## కశింకోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

కశింకోట,సెప్టెంబరు 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఇన్వెస్టిగేటర్ డాక్టరు వైవి రమణ శనివారం పరిశీలించారు. ఆసుపత్రిలో గల సిబ్బంది హాజరు, లేబ్ పరిక్షలు మరియు మందులు నర్వాహణ, వినియోగాలను తనికీ చేసారు. అనంతరం ఆరోగ్య సిబ్బందికి సూచనలు చూసారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ ఫెలో టి.శ్రీనివాస్, డాక్టరు లూసీ, ఎన్ఎచ్ఎం ప్రోగ్రామ్ మేనేజరు .ఎస్.రామచంద్రరావు, ఆసుపత్రి వైద్యాధికారి తిరుపతిరావు సిబ్బంది పాల్గోన్నారు.

## హైకోర్టు ప్రధానన్యాయమూర్తికి ఆత్మీయ వీడ్కోలు

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో నూతన కోర్టుసముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీజస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్ పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం 4 గంటలకువిజయవాడ పయనమయ్యారు. వారికి జిల్లా న్యాయమూర్తి శ్రీ.ఎ.గిరిధర్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, అదనపు న్యాయమూర్త లాలం శ్రీధర్, ఆర్డీఒహుస్సేన్సాహెబ్, ఎడిసిపి పి.శ్రీనివాసరావు, ఎసిపి ట్రాఫిక్ జి.రాజీవ్కుమార్, ఎసిపి ఎయిర్పోర్ట్ అన్నెపు నరసింహవర్తి, బార్అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, సభ్యులు తదితరులు ఎయిర్పోర్టుకుచేరుకుని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్కు ఆత్మీయ వీడ్కోలు పలికారు.


## కశింకోటలో సచివాలయాలు ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

కశింకోట,సెప్టెంబరు 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల నెంబర 1 పాఠశాల వద్ద సచివాలయం, కుమ్మరి దిబ్బ, కనకమహాలక్ష్మి అమ్మవారి వీధి, కోటవీధి, దుర్గాదేవి అమ్మవారి వీధిలో గల సచివాలయాలను మంత్రి అమర్నాథ్ శనిగరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్రాజు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతిశ్రీనివాసరావు, అధికారులు తహాశీల్దారు జి.సత్యనారాయణ, ఎంపిడిఓ వివి.రవికుమార్, మండల విస్తరణాధికారి నల్లాన రమేష్, స్థానిక సర్పంచ్ మంత్రి జయరజని పాల్గోన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో యువత మెలగాలి: సి.ఐ. జిడిబాబు

ములగాడ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యావంతులుగా రాణిస్తూ, ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మల్కాపురం శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దేవుడుబాబు అన్నారు. ఆదివారం జీవీయంసీ 61వ వార్డు మల్కాపురం గాంధీజీవిధిలో జరుగుతున్న చవితి ఉత్సవాలలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు, పండగలు మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఆ స్వామి వారి కృపా కటాక్షాలు మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గాంధీజీవీధి యంగ్ బోయస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోషియోషన్ ప్రతినిధులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న లారీ యువకుడి మృతి

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



హనుమంతవాక సిగ్నల్ వద్ద బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువకడు మృతిచెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆరిలోవ, బాలాజీనగర్లో నివాసముండే పైడి శ్రీను(23)అనే యుడకుడు తన సోదరుడైన మచ్చ రాజేష్తో కలిసి ఆదివారం ఉదయం 5గంటల సమయంలో రైల్వే స్టేషన్కి వెళ్తుండగా హనుమంతవాక సిగ్నెల్ దాటగా .. జూ పార్కు హైవే రోడ్డు నుండి హనుమంతవాక మీదుగా వస్తున్న లారీ బైకును ఢీకొట్టింది. దీంతో శ్రీను అక్కడికక్కడే మృతిచెందగా బైకుపై వెనుకను కూర్చున్న రాజేష్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవరును అదుపులో తీసుకొనిమృతిచెందిన శ్రీను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్.ఐ. సూర్యనారాయణ ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం



ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్లో భాగంగా దేశంలో అన్ని జలాశయాలను శుభ్రం చేయాలనే ఆలోచనతో ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాల అసోసియేషన్ ఎన్.సి.సి ఆఫీసర్ అచ్చి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్.సి.సి ఆంధ్ర బాలికల బెటలియన్ గ్రూప్కి చెందిన ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల విద్యార్థులు సుమారు 100 క్యాడెట్స్ పునీత్ సాగర్ అభియాన్లో పాల్గొని విశాఖ తీరాన ఆర్కె బీచ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వాడం ఆపేద్దాం - భూమిని కాపాడుదాం నాటక రూపంలో ప్లాస్టిక్ వాడొద్దంటూ అవగాహన ప్రజల్లో కల్పించారు. అనంతరం సీతమ్మదార పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛ పక్వాడ అనే పేరుతో శుభ్రం చేశారు.

## జూ పార్కులో ఆడ సింహం మృతి

ఆరిలోవ. సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో శనివారం అర్ధరాత్రి మహేశ్వరిఅనే ఆడ సింహం మృతిచెందినట్లు జూ క్యూరేటర్ నందనీ సలేరియా ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల వయసున్న మహేశ్వరి 2006లో జన్మించిందని, 2019లో గుజరాత్ లోని సక్కర్బాగ్ జూ నుండి విశాఖ జూకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వెటన్నరీ అసిస్టెంట్ సర్జన్, జూ వైద్యులు సమర్పించిన పోసుమార్టం నివేదిక ప్రకారం మహేశ్వరి వృద్ధాప్యం వలన తీవ్రమైన మయోకార్డియల్ ఇన్ఫార్జన్ కారణంతో మృతి చెందిందని, అడవిలో సింహం యొక్క సగటు జీవిత కాలం 16-18 సంవత్సరాలు, కాగా మహేశ్వరి ప్రస్తుతం 19వ సంవత్సరంలో ఉందన్నారు.



## ఇందిరాగాంధీ నగర్లో మహాఅన్నదానం

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఇందిరాగాంధీ నగర్లో వినాయకచవితి మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం ఇందిరాగాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం వైకపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులు ప్రసాదం అందజేశారు. స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైకపా నాయకులు వైదా నారాయణరావు, కంటుబోతు తులసీరామ్, వరదరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
లాసన్స్ బే కాలనీ బ్రాంచ్
డి.నెం. 4-46-5, గ్రౌండ్ ఫ్లోర్, బొత్స హేమ ప్లాజా, పెద వాల్తేరు జంక్షన్, విశాఖపట్నం

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 24/05/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 6,68,520.01 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై రూపాయలు మరియు ఒక పైసా)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు): **శ్రీ విదేన రావు బీశెట్టి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **22-09-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 6,68,520.01 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై రూపాయలు మరియు ఒక పైసా)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరాజు పాలెం గ్రామం, గణేష్ నగర్ ఏరియా, సర్వే నెం. 31/4బి, అసెస్మెంట్ నెంలు. 73999/589 మరియు 072692, డి.నెంలు. 58-13-158, 58-13-158/1, మరియు 58-13-159 నందు మొత్తం విస్తీర్ణం **239.50 చ॥గ॥లు స్థలం మరియు అందులోనున్న ఆర్సిసి బిల్డింగ్. హద్దులు:** తూర్పు: సమ్మింగి అప్పారావు యొక్క ఇల్లు, దక్షిణం: మారిశెట్టి రామునాయుడు యొక్క ఇల్లు, పడమర: NH-5 రోడ్ (రిజర్వేషన్ ల్యాండ్), ఉత్తరం: మళ్ల పరదేశ్ నాయుడు యొక్క స్థలం.

తేది: 22-09-2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆశీలమెట్ట బ్రాంచ్
డి.నెం. 10-4-18/A, గ్రౌండ్ ఫ్లోర్, విమల కాంప్లెక్స్, ఆశీలమెట్ట, రామ్నగర్, విశాఖపట్నం

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 24/05/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 26,28,955.41 (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై ఒకటి పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు): **శ్రీ కిలారి నాగేశ్వరరావు మరియు శ్రీమతి కిలారి లక్ష్మీ జగదీశ్వరీ** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **22-09-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆశీలమెట్ట బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 26,28,955.41 (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై ఒకటి పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**(పెందుర్తి జాయింట్ ఎస్ఆర్ఓ, రిజిష్టర్డు సేల్డీడ్ నెం. 1418/2014 ప్రకారం శ్రీ కిలారి నాగేశ్వరరావు మరియు శ్రీమతి కిలారి లక్ష్మీ జగదీశ్వరీ పేరున గల ఆస్తి).** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి ఎస్ఆర్ఓ, లక్ష్మీపురం గ్రామం, ఎస్. నెం. 27/6, 27/5A, అసెస్మెంట్ నెం. 100009/71960, డి.నెం. 4-12/6 లోని మొత్తం 118.41 చ॥గ॥ లేదా 99.00 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ 800 చ॥అ॥, 1వ అంతస్తు 800 చ॥అ॥ కలిగిన ఆర్సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: ఎస్ఎస్ఎస్ఎల్ఆర్ భవాని ఇల్లు (డి.నెం. 4-12/5), దక్షిణం: శ్రీ ఎస్కెఎస్ బాపురావు స్థలం, పడమర: శ్రీ ఎస్కెఎస్ బాపురావు స్థలం, ఉత్తరం: వేపగుంట నుండి పినగాడి ఆర్ఓబి వరకు 40 అ॥ రోడ్డు.

తేది: 22-09-2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పుణ్యకోటిపై పురుషోత్తముడు



నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి పుణ్యకోటి వాహనంపై స్వామివారి తిరువీధి సేవ నేత్రపర్వంగా సాగింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, నిత్యహోమాలు చేసి బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుణ్యకోటి వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని అలంకరించి మాఢ వీధులలో ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నందురి రాజగోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ యూనిట్స్ ప్రతిపాదనలను

## రాష్ట్ర మంత్రి వర్గం వెంటనే ఉపసంహరించుకోవాలని.. లేకపోతే ఉద్యమమే టిడిపి

నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని ఏర్పాటు చేసే దశలో ఉన్న బల్క్ డ్రగ్స్ ఏర్పాటు ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకపోతే ఉద్యమం తప్పదని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో ఆలోచన చేయాలని కోరుతూ నక్కపల్లి తహశీల్దార్ అంబేద్కర్‌కు వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, జిల్లా నాయకులు నానేపల్లి రాఘవులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజు, రాజయ్యపేట ఎంపీటీసీ పిక్కి సత్తయ్య, పల్లా రాంబాబు, అల్లాడ తాతారావు, అద్దూరి లోవరాజు తదితరులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం నక్కపల్లిలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటు కొరకు సేకరించిన భూములలో బల్క్ డ్రగ్స్ యూనిట్లు నెలకొల్పడానికి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాకినాడ ఎస్ఇజెడ్‌లో అత్యంత ప్రమాద కరమైన, కాలుష్య కారకమైన ఈ బల్క్ డ్రగ్స్ యూనిట్లు నెలకొల్పడాన్ని అక్కడ మత్స్యకారులు, ప్రజలు వ్యతిరేకిస్తే ఆ ప్రమాద కరమైన బల్క్ డ్రగ్స్ యూనిట్లు నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని చూడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజలు వ్యతిరేకించారని లేకపోతే ఇక్కడ ప్రజలు ఏమైపోయినా ఫర్వాలేదనా అనే అపనమ్మకమా అని వెంకటేష్ ప్రశ్నించారు. వెనుకబడి ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని మేమంతా కోరుకుంటున్నామని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరూ వ్యతిరేకం కాదని అయితే పర్యావరణానికి నష్టం కలిగించి, సముద్రాన్ని కలుషితం చేసి మత్స్యకారులకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ యూనిట్లు ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ బల్క్ డ్రగ్స్ ఏర్పాటు కోసం ముందడుగులు వేస్తే టిడిపి, జనసేన కలిసి ఉద్యమించక తప్పదని, కాకినాడలో వ్యతిరేకించిన ఈ పరిశ్రమను ఇక్కడ నెలకొల్పడానికి ఏ విధంగా ముందుకు వస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే ఉన్న పాయకరావుపేట మండలం డెక్కన్ క్రామికల్స్, నక్కపల్లి మండలం ఔషధ పరిశ్రమ వలనే సముద్రం కలుషితమై మత్స్య సంపద నశించిపోయి పొట్ట చేత పట్టుకుని వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు, జల కాలుష్యం వలన అనేక రకాల రకాల బారిన పడి అనేక మంది మరణించారు. అనేక లక్షల రూపాయలు ఖర్చు చేసి వైద్యం పొందుతున్నారు. ఈ నష్టమే చాల దన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం మరలా బల్క్ డ్రగ్స్ యూనిట్లు ఇక్కడ ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలను శాశ్వతంగా ఈ ప్రాంతానికి దూరం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పరిశ్రమలు నెలకొల్పడం ఎంత ముఖ్యమో, ఆ పరిశ్రమలకు భూములు ఇచ్చిన రైతులు, సర్వం కోల్పోతున్న నిర్వాసితులను, మత్స్యకారులను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. వెంటనే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలి, సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి నాయకులు పెద్దకాపు, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), సిరిపిల్ల అప్పలరాజు, పల్లా నాగరాజు, అల్లాడ సన్యాసిరావు, ఎరుపల్లి అప్పలరాజు, పెద్దిరెడ్డి రమేష్, సురకాసుల పెద్ద గోవిందు, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కబడ్డీ పోటీలు...



నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని ముకుందరాజుపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో అల్లూరు జట్టుకు మొదటి బహుమతి, మండలంలోని సీతంపాలెం జట్టు రెండవ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విజేతలకు సర్పంచ్ భర్త వియ్యపు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దార్ల కృష్ణ, బుద్దాల రాంబాబు, ఎంఆర్ పేట ఎంపీపీ స్కూల్ అభివృద్ధి చైర్మన్ బుద్దాల శ్రీను, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

## సత్య విద్యా సంస్థలు, ధీర ఫౌండేషన్ సంయుక్తంగా విద్యార్థులకు కరాటే కిట్లు అందజేత

మాధవధార, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



తోట పాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటే కోచ్ కే.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సత్య విద్యా సంస్థలు, ధీర ఫౌండేషన్ సంయుక్తంగా కరాటే కిట్‌ను అనగా కిక్ షీల్డ్స్ రెండు, పూర్తి కరాటే కిట్ హెడ్ గార్డ్స్‌తో సహా రెండు రూ.30వేలు విలువ గల వాటిని అందచేశారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి ఈ కిట్‌ను విద్యార్థులకు అందజేశారు. శశి భూషణ రావు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఈ కరాటే విద్యలో ఆరితేరి ఎన్నో పోటీలకు హాజరయి పతకాలను సంపాదించాలని కోరారు. ఈ కిట్ విద్యార్థులందరూ వినియోగించుకొని పరిపూర్ణంగా ఈ కరాటేలో రాణించాలని అన్నారు. కోచ్ సంతోష్ మాట్లాడుతూ సత్య విద్యా సంస్థల వారు తనను తన విద్యార్థులను చాలా ప్రోత్సహిస్తున్నారని, ఈ కిట్ విద్యార్థులకు చాలా బాగా ఉపయోగపడుతుందని, కరాటే కిట్‌ను ఇచ్చినందుకు గాను సత్య విద్యా సంస్థల వారికి ధీర ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఆటల్లో బాలభాను విద్యార్థులు ఘనత



మాధవధార, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా విభాగంలో జరుగుచున్న ఆటల పోటీలలో బాల భాను విద్యార్థులు ఉత్తర నియోజక వర్గం నుండి జిల్లాస్థాయికు ఎంపిక కాబడ్డారు. యోగా నుండి అండర్ 17 ఏజ్ గ్రూప్ బాలికల విభాగంలో ఎస్‌హెచ్ హిమాంబి, అండర్ 14 నుంచి లక్ష్మి, అమృత, ముత్య ఎంపికయ్యారు. బాలికల విభాగంలో 400 మీటర్స్ రన్ పి.విద్యా ప్రజాపతి మొదటి స్థానంలో ఉన్నది. బాలుర విభాగంలో 400 మీటర్స్ రన్ వి.రోహిత్ మొదటి స్థానము 200 రన్ ఎం.రోహిత్ సాయి సూర్య ద్వితీయ స్థానం గెలుపొందారు. క్రీడాకారులను బాలభాను విద్యాలయం కరస్పాం డెంట్ బిఆర్ కే.రాజు ప్రిన్సిపల్ ఎస్వి శుభశ్రీ, వైస్ ప్రిన్సిపల్ టీ మనోరమణి, వ్యాయామ సంచాలకులు సిహెచ్ రమణారావు, ఉపాధ్యాయులు అభినందించినారు.

## మాజీ ఎమ్మెల్యే, తెదేపా నేత పల్లా శ్రీనివాస్ గృహ నిర్బంధం

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహ వద్ద జరగబోవు మహాశక్తి మహిళా ర్యాలీకి వెళ్లకుండా విశాఖపట్నం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావును గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకొని హౌస్ అరెస్టు చేశారు. తనను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం అక్రమం అని, అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టలతో తెదేపా శ్రేణులను బయపెట్టలేరని, తప్పక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకుంటారని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు సమావేశాలలో పాల్గొనే హక్కు ఉందని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించే హక్కు పోలీసులకు, ప్రభుత్వానికి లేదని గృహ బంధం నుంచి విముక్తి కల్పించాలని పల్లా కోరారు.

## అపూర్వం వారి కలయిక.. 40 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులు



మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అపూర్వం వారి కలయిక వారి ఆనందం అద్భుతం. ఒకటి కాదు రెండు కాదు సుమారు 40 సం.ల తర్వాత ఆ మిత్రులందరూ కలుసుకున్న ఆనందంతో ఒకరికొకరు ఉబ్బి తబ్బిబ్బై పాత రోజులను నెమరు వేసుకుంటూ చెప్పుకున్న ముచ్చట్లు నేటి వారి ఆనందానికి అంతులేకుండా పోయింది. మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–85వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న ఆ పాత విద్యార్థులు ఆత్మీయ కలయిక పేరుతో ఆదివారం మాడుగుల అడవిలో గల శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని వేదికగా మార్చుకున్నారు. రాష్ట్ర నలుమూలల స్థిరపడ్డ సుమారు 50 మంది విద్యార్థులతోపాటు అమెరికాలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అంబేద్కర్ అనే పాత మిత్రుడు, సైంటిస్ట్ గరిమెళ్ళ కృష్ణ కుమార్, తదితరులు కూడా హాజరవడం వారిలో మనం ఆనందాన్ని నింపింది. దీంతో ఎవరు ఎక్కడున్నారు ఏం చేస్తున్నారు వారి కుటుంబ పరిస్థితులు ఆర్థిక పరిస్థితులు పిల్లల పరిస్థితిలు వంటి వివిధ విషయాలపై చర్చించుకున్నారు. ప్రతి ఏడాది ఒకసారి కలుసుకొని మిత్రుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని నిర్ణయించారు. చదువుకున్న రోజుల్లో కార్తీక వన సమారాధన పేరుతో అడవికి వచ్చిన రోజులను గుర్తుకు తెచ్చుకుంటూ ఆనందంగా గడిపారు. స్థానిక మిత్రులు వేమన గోవింద్, పుట్టా హనుమంతురావు, కొట్యాడ రమేష్, పుట్టా నానాజి, ఎస్.ఎం.వై.సుభాని, బవరిశెట్టి రవి, దాకమారి చిన్న, గండేపల్లి పరమేష్, లకిడీప్ ప్రసాద్, ఆధ్వర్యం వహించారు.

## విశాఖ ఉక్కు రక్షణకు అన్ని రాజకీయ పార్టీలు తమ కార్యాచరణ ప్రకటించాలి




గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ కార్యాచరణ ప్రకటించాలని సిపిఎం పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ డా.బి.గంగారావు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల బైక్ ర్యాలీ సందర్భంగా ఉక్కునగరంలోని రైతు బజార్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి అన్ని సెక్టార్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ డివిజన్ సిపిఎం, సిఐటియు నాయకులు టి.చిరంజీవి, డిసిహెచ్ వెంకటేశ్వరరావు, పుల్లారావు, వి ప్రసాద్, ఎస్‌కెకె మొహిద్దిన్, కె.బాలశౌరి, కెపి సుబ్రమణ్యం, బిఎన్ మధుసూదన్, కెవి సత్యనారాయణ, కె.సూర్యనారాయణ, రామచంద్రరావు, భానుమూర్తి, కె సత్యనారాయణ, కనకరాజు, తిమోతి, మహేష్, సాహు, దుర్గాప్రసాద్, పృధ్వి, ఉదయ భాస్కర్, రాజు తదితరులతో పాటు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేంద్ర మహిళ శిశు సంక్షేమ మంత్రి స్మృతి ఇరానీ

## ఎంపీ జీవీఎల్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికు ఘనస్వాగతం

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కేంద్ర మహిళ శిశు సంక్షేమ మంత్రి స్మృతి ఇరానీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, పార్లమెంట్ సభ్యులు జీవీల్ నరసింహారావులకు హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్, ఎల్ అండ్ ఎం సీరీస్ ఉద్యోగులు ఆదివారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ నాయకులు కేంద్ర మంత్రికి షిప్ యార్డ్‌లో పనిచేస్తున్న 372 మంది ఎల్ అండ్ ఎం సీరీస్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేలా కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం జీవీల్ నరసింహారావు మాట్లాడుతూ ఈ సమస్యపై యాజమాన్యం తోనూ రక్షణశాఖ తోనూ సంప్రదింపులు చేస్తున్నామని, త్వరలో షిప్ యార్డ్ ఉద్యోగులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎల్ అండ్ ఎం సీరీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చందన అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వయంభు



చోడవరం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏకైక స్వయంభు దేవాలయంగా విరాజిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీ నుంచి వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడో రోజేనా ఆదివారం స్వామివారు చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు కూడా స్వామివారు తొమ్మిది అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సందర్భంగా కుంకుమ స్వామి వారిని భక్తులు పుర ప్రముఖులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందించే పూజాది కార్యక్రమాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## 12వ రోజు మాడుగులలో కొనసాగుతున్న నిరసన నిరాహార దీక్ష

### చంద్రబాబును విడిచి పెట్టేవరకు ఆందోళన తప్పదు

మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



అక్రమ కేసులో నిర్బంధించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జైలు నుంచి విడిచిపెట్టే వరకు ఆందోళన విరమించేది లేదని మాడుగు నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు స్పష్టం పార్టీ ఆదేశాల మేరకు మాడుగుల పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి పివిసి కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన రిలే దీక్ష ఆదివారం నాటికి 12 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి పివిజి కుమార్, సీనియర్ నాయకులు పైల ప్రసాదరావు తదితరులు మాట్లాడుతూ 40సం.లు రాజకీయ చరిత్ర కలిగిన నిప్పులాంటి నాయకుడు చంద్రబాబు నాయుడు మీద అవినీతి మచ్చ మోపాలని నెపంతో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి సైకో జగన్మోహన్ రెడ్డి వ్యూహరచన చేసి అధికారాన్ని వాడుకుంటూ అవినీతి మచ్చ మోపాలని చూస్తున్నారన్నారు. అంతేకాకుండా నేను 16 నెలలు జైల్లో ఉన్నాను కనీసం 16 రోజులైనా సరే చంద్రబాబు నాయుడుని జైల్లో ఉంచాలని అన్యాయాలకి పాల్పడుతున్నారని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, గవర్నర్ ఆమోదం లేకుండా ఒక మాజీ ముఖ్యమంత్రిని ఏ విధంగా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది.. న్యాయమే గెలుస్తుంది. న్యాయం గెలిచేంత వరకు కూడా చంద్రబాబు వెంటే ఉండి బాబుతో మేము సైతం అంటూ పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ ఎంపీపీ పోతల పాత్రు నాయుడు, కొట్నాల త్రినాథ్, జనసేన నాయుకులు దాసరి అచ్చుత రావు, గుమ్మాల అప్పలనాయుడు, గర్రెడ్డి శివాజీ, నానాజీ, తాటికొండ సత్తిబాబు, మొదు నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పుప్పాల రమేష్, పేరపు కొండబాబు, కన్నురు సూర్యనారాయణ, డీడీ నాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జిలు లెక్కల కాసుబాబు, రంజిత్ వర్మ, అప్పన భాస్కరరావు, వరహాల నాయుడు, సూర్యనారాయణ, దేముడు నాయుడు, పివిఎస్ఎన్ రాజు, దళిత నాయుకులు మరువాడ ఈశ్వరరావు, డిఫీటెడ్ సర్పంచ్ సరగడం శివ, అనకాపల్లి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుల్లిపల్లి చిరంజీవి, బూత్ ఇన్‌ఛార్జి గుల్లిపల్లి దేముడు బాబు, త్రిమూర్తులు, వంతల అప్పారావు, నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కోన నాగేశ్వరరావు, మండల తెలుగుయువత వడ్డీ రాజ్ కుమార్, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొబ్బిలి సత్తిబాబు, సర్వారావు, అప్పారావు, పెంటయ్య, వంటర్లపాలెం అప్పారావు, వెంకటేష్, రామకొండ, వరాహమూర్తి, గణేష్, జనసేన కోటకల లక్ష్మణ్, నాయకులు శివాజీ, అప్పలనాయుడు, యువత, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబు నాయుడుకి మద్దతుగా సంఘీభావం తెలిపారు.

## బాబు అరెస్టు నిరసనగా జనసేన సంఘీభావ దీక్ష

మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత 12 రోజులుగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న నిరసన దీక్షకు ఆదివారం జనసేన పార్టీ సంఘీభావం ప్రకటించి నిరసన దీక్షలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి అచ్యుతరావు గుమ్మాల అప్పలనాయుడు గుమ్మాల నానాజీ, గట్ రెడ్డి శివాజీ రావు తాటికొండ సత్తిబాబు ఖాతా మోది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం

మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ శంకర్ ఫౌండేషన్ సహకారంతో అనకాపల్లి జిల్లా అందరితో నివారణ సంస్థ సంస్థ ప్రోత్సాహంతో ఈనెల 26న మాడుగుల పాల సొసైటీ ఆవరణలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఫస్ట్ ప్రతినిధి జీ.మహేష్ కుమార్ ఆదివారం తెలిపారు. కాబట్టి ఈ ప్రాంతంలో గల నేత్ర రోగులు ఈ శిబిరానికి హాజరై ఉచితంగా తనిఖీలు నిర్వహించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అవసరమైన వారికి ఉచిత నేత్ర శాస్త్ర చికిత్సలు కూడా శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మాడుగుల ప్రాంత ప్రజలందరూ సద్విని యోగపరచుకోవాలని కోరారు.

## చంద్రబాబు అరెస్టుపై శీర్షాసనం నిరసన




మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గత 12 రోజులుగా వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు తాజాగా ఆదివారం మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శీర్షాసనం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాబును విడిచిపెట్టి వరకు మొత్తం ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్‌చార్జి పివిజి కుమార్, సీనియర్ నాయకులు పైలే ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ చైతన్యమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

మాడుగుల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



దేశంలో హిందూవులను సంగటితం చేయడం ద్వారా వారిలో చైతన్యం నింపాలన్నదే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి యుగంధర్ అన్నారు. ఆదివారం సాయంత్రం మాడుగుల మండలం ఘాట్ రోడ్ జంక్షన్‌లో గల శ్రీ వీర వెంకట సత్యనారాయణ కళ్యాణ మండపంలో జరిగిన ఆర్ఎస్ఎస్ సంఘ పరిచయ సమావేశంలో అయన హిందూ బంధువులకు మార్గ దర్శనం చేస్తూ మనమంతా హిందువులు మన భావన ప్రతి ఒక్కరు కలగాలని చెప్పారు. ప్రపంచంలో సనాతన ధర్మానికి ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత ఉందని అందుకు మన దేశ సంస్కృతి చరిత్ర సాంప్రదాయాలు సిరిసంపదలు కారణమన్నారు. ప్రపంచ దేశాలు సనాతన ధర్మం పేరుతో మన దేశం వైపు చూస్తుంటే మనం మాత్రం వాటిని విస్మరిస్తూ ఎన్నో సమస్యల ను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ వాటిని అధిగమించేందుకు ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు. నేడు మన దేశం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ విపత్కర పరిస్థితుల్లో అనేక సహాయ సహకారాలు అందిస్తుందని ఇది మనకు ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి హిందువు తమ పరిధిలో సనాతన ధర్మాన్ని సాంప్రదాయాలను కాపాడుకునేందుకు పరమతల నుంచి బయటపడేందుకు రోజుకు ఐదు ఇల్లును ఎంపిక చేసుకుని వారిలో హిందూ చైతన్యం నింపాలని కోరారు. ఈ సందర్భంగా గత 98సం.గా దేశ సంస్కృతి సమగ్రతకు ఆర్ఎస్ఎస్ అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వి.శ్రీనివాసరావు, ప్రభాకర్ తదితర ప్రతినిధులు పలువురు ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న దీపారాధన



పాడేరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మెయిన్ రోడ్ల గల పంచాయితీ ఎదురుగా వినాయక చవితి నవరాత్రి సందర్భంగా వీధిలో మహిళలచే దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న పుట్టపర్తి రాములు అంబాసిడర్ ఇండియన్ ఫారెన్ సర్వీస్

పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పుట్టపర్తి నుండి విచ్చేసిన రాములు అంబాసిడర్ ఇండియన్ ఫారెన్ సర్వీస్ పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈయనకు పూర్ణాహుతితో కమిటీ సభ్యులు స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి అల్లూరి జిల్లా ఇన్‌చార్జ్ గణేష్, ప్రతాప్, కుజ్జులి మాస్టర్, ఉప్పల వెంకటరత్నం, శ్రీనాధుల శ్రీనివాస్, సిద్ధనాతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉక్క రక్షణ యాత్ర : జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స

పాడేరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు రక్షణ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ప్రజలకు జిల్లా కార్యదర్శి పి.అప్పల నర్స పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రవేటీకరించి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనం కలిగించే మోడీ ప్రభుత్వ విధానాలతో దేశ ప్రజల పరిశ్రమ మనుగడకే ప్రమాదం ఏర్పింది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ను అమ్మేయాలని నిర్ణయించిన విషయం విదితమే. దీనికి వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ కార్మికులు గత వెయ్యి రోజులుగా పోరాడుతున్నారు. రాష్ట్రవ్యాపితంగా బందులతో సహా వివిధ రూపాలలో జరిగిన పోరాటాలలో రాష్ట్ర ప్రజానీకం విశాల మద్దతు లభిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసింది. అయితే రాష్ట్ర ప్రజల విశాల మద్దతు కూడగట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, జనసేన పార్టీలు రాష్ట్ర అధికార పార్టీని విమర్శిస్తున్నాయి తప్ప ప్లాంట్ను అమ్మేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తుమాట కూడా అనడంలేదు. దీనిని అదునుగా తీసుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ను బలహీనపరిచేలా అష్టదిగ్బంధనం చేస్తోంది. ప్లాంట్ను పూర్తి సామర్థ్యంతో నడపడం లేదు. మూడవ బ్లాస్ట్ పర్నెస్‌ను మూసివేసింది. ఆక్సిజన్ ప్లాంట్ను ప్రైవేటీ సంస్థలకు అప్పజెప్పుతోంది. సొంత గనులను కేటాయించడం లేదు. దిగుమతి చేసుకున్న ముడిసరుకును అన్లోడ్ చేసి స్టీల్‌ప్లాంటు ఇవ్వడానికి గంగవరం పోర్టు ఉద్దేశ్య పూర్వకంగానే ఇబ్బందులు పెడుతోంది. ఇప్పటికే 1400 ఎకరాల స్టీల్‌ప్లాంట్ జోన్ను గంగవరం పోర్టుకు ఇచ్చారు. మరిన్ని స్టీల్‌ప్లాంట్ భూములను ధారదత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా స్టీల్ ప్లాంట్ కార్మికుల తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారు. తెలుగు ప్రజలు పోరాడి 32 మంది బలిదానం, 16వేల మంది రైతుల త్యాగఫలంగా సాధించుకున్న ఈ ప్లాంట్ ఆంధ్రరాష్ట్రం, ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశేషమైన పాత్ర పోషిస్తున్న విషయం విధితమే. దీని కాపాడుకునే బాధ్యత నేడు ఈ ప్రాంతంలోని మేధావులు, విద్యావేత్తలు, యువకులు, సాధారణ ప్రజలపైనే ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని చైతన్య పరచాలనే ఉద్దేశ్యంతో సిపిఎం పార్టీ ఈ నెల 20 నుండి 29 వరకు 10 రోజులు ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో మోటార్ సైకిలాయాత్ర చేపట్టింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 25న అరకు, పాడేరు 26న చింతపల్లి (రేపటి నుండి రెండు రోజులు) మీదగా నర్సీపట్నంకు యాత్ర సాగుతుందని అన్నారు. ఈ యాత్రకు సహకరించాలని, ప్రజలను జాగృతులను చేసే కృషిలో విద్యావంతులైన ప్రజలు, విద్యార్థులు, మేధావుల భాగస్వాములు కావాలని సి.పి.ఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

పాడేరు మండలం కిండంగి గ్రామంలో నెల కొల్పిన శ్రీ వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమం ఆదివారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. విగ్రహం నిమజ్జనం సందర్భంగా భారీ మందు గుండు కాల్చుతూ థింసా నృత్యాలు చేస్తూ వినాయక విగ్రహాన్ని చిలకల మామిడి గెడ్డలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి, బుక్కా జగదీష్, సొనాయి నాగార్జున, దుంబెరి సతీష్ కుమార్, యువరాజు, రవి, రామరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ఏపీ ఆదివాసీ జేఏసి అధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు

పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయులపై అధికారులు నిరంకుశంగా అక్రమ డిప్యూటేషన్లు, సరండర్లు చేయడం మొదలైన కక్ష్య సాధింపు చర్యలు విడనాడాలనీ పాడేరు ఐటిడిఏ ఎదుట ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ఏపీ ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా జేఏసి ప్రతినిధులు మాట్లాడుతూ జి.వో.నెం.3 రద్దు కారణంగా జి.ఓ.నెం.3 స్థానంలో ఆదివాసీలకు 100% ఉద్యోగ అవకాశం కల్పించే షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయులపై అధికారులు నిరంకుశంగా అక్రమ డిప్యూటేషన్లు, సరండర్లు చేయడం మొదలైన కక్ష్య సాధింపు చర్యలు విడనాడాలన్నారు. జి.వో.నెం.3 రద్దు దరిమిలా సుప్రీంకోర్టులో రివ్యూ కొనసాగుతున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా దొడ్డి దారిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ను అమలు చేస్తూ వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు రద్దుచేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. ఫేషియల్ అటెండెన్సు నుండి ఆదివాసీ ప్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులకు సడలింపు ఇవ్వాలి. ముఖాధారిత హాజరుతో జీతాలను లింక్ చేయడం ఉపసంహరించుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో బదిలీలుపై నిషేధం ఉన్నపుడు ఉద్యోగులను పాత తేదీలతో బదిలీలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ ఎస్.టి. కులధృవీకరణ పత్రాలను రద్దు చేయాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ జేఏసి డిమాండ్ చేసింది. ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రమోషన్ ద్వారా ఎస్.టి.అభ్యర్థులచే భర్తీ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అందరూ సి.ఆర్.టి.లను క్రమబద్దీకరణ చేయాలనీ, ఆశ్రమ పాఠ శాలల్లో విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు వెంటనే హెల్త్ అసిస్టెంట్‌లను నియమించాలి. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్–1లో కొనసాగించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎంపియుపి, జి.యు.పి. పాఠ శాలలను జిల్లాపరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలన్నారు. ఆరోగ్య ప్రమోషన్లు పొందిన ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలనీ, జిల్లా కేంద్రంలో 16% హెచ్ఆర్ఏ వెంటనే అమలు చేయాలని జేఏసి ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలాగే దీక్షలకు మద్దతుగా శిబిరాన్ని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి దేశం పార్టీ నాయకులు హాజరై అధికారుల చర్యలను ఖండిస్తూ జీఓ నెం.3ను పునరుద్ధరించి 100 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ చిరంజీవి డిమాండ్ చేశారు. దీక్షలో జేఏసి చైర్మన్ బి.సింహాచలం, వైస్ చైర్మన్ ఆర్.జగన్ మోహనరావు, కో– కన్వీనర్ కే.చిట్టిబాబు, కన్వీనర్ ఎం.ఈశ్వరరావు, జేఏసి కన్వీనర్ రామారావు దొర, గంగరాజు, పలాసి కృష్ణారావు, జేఏసి రాష్ట్ర ప్రతినిధికోడా సింహాద్రి, ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాచలం, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడి సింహా చలం, సోమెలు చిట్టిబాబు, దప్పొడి వెంకట రమణ (బుజ్జీ) రొబ్బి రాము దీక్షలో పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం



పాడేరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మ వారిని దర్శించి కోవ డానికి భక్తులు ఆదివారం ఉదయం నుండి బారులు తీరారు. అమ్మ వారి దర్శనానికి వందలాదిగా మైదానం ప్రాంతాల నుంచే కాకుండా ఏజెన్సీ నలుమూలల నుంచి భక్తులు రావడంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కళకళలాడింది. అమ్మవారిని ఆలయ కమిటీ ప్రతినిధి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారిని దర్శించి కోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సభ్యులు కొట్టగుల్లి రామారావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అమ్మవారి గుడివద్ద సాయిబాబా భక్తి మండలి సభ్యులు (విశాఖపట్నం) భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డాక్టర్ హేమలత దేవికి ఘన సత్కారం

పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కాకినాడ జిజిహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మెడికల్ కళాశాలకు మొదటి ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై నియమితులైన స్థానిక ఆదివాసి ఆడపడుచు డాక్టర్ హేమలత దేవి (గైనకాలజిస్ట్), ఆంధ్రప్రదేశ్ ఆదిమ జాతుల నుండి మొదటి సివిల్ సర్వెంట్‌గా పనిచేసిన డా.తమర్బ బాబు రావు నాయుడు దంపతులను అభినందించిన ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జెఎసి ప్రతినిధులు అభినందించారు. ఆదివాసి జేఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన్న పడాల్, ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ శ్రీ రామారావు దొర, కృష్ణవేణి దంపతుల, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిట్టపులి శ్రీనివాస్ పడాల్, కృష్ణకుమారి దంపతులు అభినందనలు పాడేరులోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పాడేరు మెడికల్ కళాశాలకు ఈ ప్రాంతానికే చెందిన ఆదివాసి ఆడపడుచు తొలి ప్రిన్సిపల్‌గా నియమితులై సొంత జాతి ప్రజలకు ప్రత్యక్ష సేవలు అందిస్తున్నందుకు గర్వకారణమని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో...

శాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

విజయదశమి నుంచి విశాఖ కేంద్రంగా పరిపాలనా ప్రారంభిస్తానని సీఎం జగన్ ఇటీవల కేబినెట్ సమావేశంలో ప్రకటించారు. దీంతో ఎ। ఇల్యూషన్ టూల్ను ఉపయోగించి విశాఖ బీచ్, కొండలను కలిపి జగన్ ఫేస్ వచ్చేలా ఫోటోను క్రియేట్ చేశారు. వైసీపీ శ్రేణు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాయి. సీఎం ఫోటో అదిరిపోయిందని పలువురు కామెంట్ చేస్తున్నారు. అటు దర్శకుడు ఆర్జీవి ఈ ఫోటోను పోస్టు చేసి, ఇందులో ఉన్నది ఎవరో చెప్పాలని కామెంట్ చేశారు.

## స్కిల్ స్కాంపై ఢిల్లీలో లోకేష్ తప్పుడు ప్రచారం

7వ పేజీ తరువాయి..

ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ వెళ్లి ఆర్తనాదాలు చేస్తున్నవారికి, కొవ్వొత్తుల ప్రదర్శనలకు ఆయన సంపాదన రహస్యం ఏమిటో తెలియదా అని ఆయన ప్రశ్నించారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే 371 కోట్ల స్కిల్ స్కాంకు పాల్పడ్డారని, తవ్వేకొద్దీ ఆస్తి లెక్కలు ఎన్నో బయటపడతాయని ఆయన అన్నారు. వందే భారత్ రైలు టిక్కెట్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు. విజయవాడ-చెన్నై మధ్య వందేభారత్ రైలు ప్రారంభం కానునడంతో సంతోషం కలిగించే విషయమన్నారు. అలాగే విశాఖ-తిరుపతి నగరాల మధ్య వందేభారత్ ట్రైన్ సేవలు త్వరితగతిన ప్రారంభించాలని ఆయన కేంద్ర రైల్వే మంత్రిని కోరారు. వందే భారత్ ట్రైన్ టిక్కెట్ ధరలు మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తులో ఉన్నాయన్న ప్రయాణీకులు భావిస్తున్నారన్నారు. రైల్వే మంత్రి ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి టిక్కెట్ ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన కోర్టు సముదాయం ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ నగరంలో నూతన కోర్టు సముదాయాన్ని ఆదివారం హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. హైకోర్టు న్యాయమూర్తులు డివిఎస్ఎస్ సోమయాజులు, యు.దుర్గా ప్రసాద్, జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ మానవేంద్రరాయ్ హాజరయ్యారు. విశాఖ జిల్లా న్యాయమూర్తి అలపాటి గిరిధర్, న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపల్లి రాంబాబు, పైలా శ్రీనివాసరావు స్వాగతం పలికారు. నూతన కోర్టు సముదాయం, పార్కింగ్ ఫ్లోర్, మూడు అంతస్థుల సువిశాలమైన గదులతో ఉండే విధంగా నిర్మించారు. న్యాయవాదులకు కాన్ఫరెన్స్ హాలు, తాగునీటి సౌకర్యంలతోపాటు మెరుగైన సదుపాయాలు నిర్మించారు. అడ్వకేట్ కమిషన్ కోసం ఒక ప్రత్యేకమైన గది, మీడియేషన్ రూము, మహిళ, పురుషన్యాయవాదులకు విశాలమైన విశ్రాంతి సదుపాయాలు ఈ భవన సముదాయంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి బార్ కౌన్సిల్ మెంబర్స్ బైపా అరుణ్‌కుమార్, నరసింగరావు, రామ జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రాజధానిలో కార్యాలయాలు ఎక్కడెక్కడ?

7వ పేజీ తరువాయి..

నిర్ణయానికి వచ్చింది. ముందుగా విశాఖ నగరంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భవనాలకు సంబంధించి అధికార్లు ఒక లిస్టు తయారు చేసి సీఎస్ సమావేశంలో చర్చించి నిర్ణయానికి వచ్చారని సమాచారం.జీవిఎంసీ కార్యాలయాన్ని ఆరిలోవ సమీపంలో ముడసర్లలోవకు తరలించాలని నిర్ణయించారని సమాచారం.ముడసర్లోవలో ఉన్న స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాన్ని ఇటీవల కమిషనర్ సాయికాంత్ వర్మ పరిశీలించారు. సిరిపురం జంక్షన్‌లో ఉన్న వీఎంఆర్‌డీఏ భవనంలో ప్రస్తుతం నాలుగు అంతస్థులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో పలు ప్రభుత్వ శాఖలకు అవకాశం ఉంటుంది.అదే సమయంలో బీచ్‌రోడ్డులో సబ్‌మెరైన్ మ్యూజియం సమీపంలో 30 వేల స్క్వేర్ యార్డులో స్మార్టు సీటి భవనం, రుషికొండలో ఉన్న ఐటీహిల్‌లో ఏపీఐఐసీకి చెందిన మిలీనియం టవర్స్‌తోపాటు దాదాపు రెండు లక్షల చదరపు గజాల భవనం పరిశీలించారు. ఈ భవనంలోకి పలు కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ భవనంలోకి ఐటీ, ఇండస్ట్రీస్, ఇతర అనుబంధ శాఖలు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ కలెక్టరేట్ వెనుక ఉన్న కొత్త భవనంలోకి కేటాయించారని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రులు క్వార్టర్స్ ఆయా శాఖలోని ఖాళీ భవనాలు, గెస్టు హౌస్‌లను ఎంపికచేశారని తెలిసింది. అధికార్లు, ఆర్టీసీ కాంప్లెక్సులో గతంలో ఖాళీగా ఉన్న ఫ్లోర్లను ఆధునీకరిస్తున్నారు. టూరిజం, రవాణా శాఖల మంత్రుల కార్యాలయాలు, జిల్లా పరిషత్ గెస్టు హౌస్‌ను పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖకు, బీచ్ రోడ్డులో నిర్మిస్తున్న అతిథిగృహాన్ని పట్టణాభివృద్ధి, ఈఎన్సీ కార్యాలయాలకు కేటాయించనున్నారు. సింహాచలం దేవస్థానంలో ఖాళీగా ఉన్న భవనాలలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయానికి కేటాయించనున్నారని సమాచారం. అలాగే, రుషికొండ పరిసర ప్రాంతాల్లో అధికార్లు నివాసగృహాలుకోసం పరిశీలించారు. ఆర్‌కెబీచ్ నుంచి రుషికొండ వరకు 150 నుంచి 200 ప్లాట్లను అద్దెకు తీసుకోనున్నారు. ఆంధ్రా మెడికల్ కాలేజిలో డాక్టర్స్ క్వార్టర్స్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 8 డూప్లెక్సు గృహాలను తీసుకున్నారని తెలిసింది. మం త్రులు, ఉన్నతాధికార్లు, అధికారులు ఇళ్ల కోసం వెతుకులాటలో ఉన్నట్లు సమాచారం.

## బొజ్జన కొండకు అంతర్జాతీయ ఖ్యాతి

అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి సమీపంలో ఉన్న బొజ్జన కొండకు త్వరలోనే అంతర్జాతీయ ఖ్యాతి లభించనుందని టీటీడీ మాజీ చైర్మన్ వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి తీసుకువచ్చిన సుమారు 7.30కోట్ల రూపాయల కేంద్ర నిదులతో బొజ్జనకొండ అభివృద్ధిలో భాగంగా ఆ ప్రదేశంలో ధ్యాన మందిరానికి వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ ఎంపీ భీసెట్టి సత్యవతి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈక్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ బొజ్జన కొండ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అనకాపల్లి చరిత్రలో శుభదినం అని అన్నారు జిల్లాల విభజన నేపథ్యంలో అనకాపల్లిని జిల్లాగా చేసి దీని అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన బొజ్జనకొండ మరింత ప్రాముఖ్యత కలిగిన బొజ్జన కొండ మరింత ఆధ్యాత్మిక శోభనం సంతరించుకుంటే అనకాపల్లి ప్రాముఖ్యత కూఆ పెరుగుతుందనిఅన్నారు. ఇప్పటివరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బౌద్ధ భిక్షవులు ఈ బొజ్జనకొండ ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తున్నారని త్వరలోనే విదేశాలకు చెందిన బౌద్ధ బిక్షువులు కూడా ఈ ప్రాంతానికి వస్తే బొజ్జన కొండ కు అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుందని సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ బొజ్జనకొండ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏడున్న కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఇందులో రెండున్న కోట్ల రూపాయలతో బొజ్జనకొండ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. హైవే నుంచి బొజ్జనకొండకు వచ్చే మార్గంలో శిలాతోరణం ఏర్పాటు చేస్తామని అలాగే రెస్టారెంట్ పార్కింగ్ ఏరాపటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా సౌండ్ అండ్ లైటింగ్ సిస్టం ద్వారా బొజ్జనకొండ ప్రాముఖ్యతను పర్యాటకులకు తెలియజేస్తామని అమర్నాథ్ వివరించారు. నాలుగు నుంచి తొమ్మిది శతాబ్దాలు మధ్య అంటే సుమారు 15వందల నుంచి 2వేల సంవత్సరాల కిందట జరిగిన నిర్మాణాలు 1906 లో బయటపడ్డాయని ఆయన తెలిపారు. ఈ కొండకు ఉన విశిష్టత దేశంలోని మరే బౌద్ధ ఆరామానికి లేదని ఆయన చెప్పారు. బొజ్జన కొండ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వం స్థలాల్ని ముఖ్యమంత్రి జన్మోహన్‌రెడ్డి పర్యాటకశాఖకు అప్పగించారని దీనివలన బొజ్జనకొండ అభివృద్ధికి మార్గం సుగమయిందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. త్వరలో రానున్న ఎన్నికలకు ముందే కొండ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని ఆయన హమీ ఇచ్చారు. ఇదిలా ఉండగా సుందరయ్యపేటలోని కేంద్రీయ విద్యాలయ సిబ్బంది క్వార్టర్స్ కు మిగిలిన పనుల కొసం పది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. అలాగే అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి మాట్లాడుతూ బుద్ధుడు భగవత్ స్వరూపుడని బొజ్జన్నకొండ అభివృద్ధితో అనకాపల్లి ఖ్యాతి మరింత పెరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు ఏపీఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అనాకపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానికి రామరాజు, జిల్లా పార్టీ కార్యదర్శి జాజుల రమేష్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా గణపతి ఆలయంలో ...

7వ పేజీ తరువాయి..

చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈసందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ ఆ గణనాధుని కృప ఎల్లవేళలా నగర ప్రజలపై ఉండాలని నగరాభివృద్ధికి అనుగ్రహం ఉంచాలని కోరుకున్నట్లు తెలిపారు.అలాగే ఎటువంటి ఆటంకాలు లేకుండా విశాఖ పరిపాలన రాజధాని అయ్యేట్లు కరుణించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ బాల గణపతిగా దర్శనం

7వ పేజీ తరువాయి..

ప్రాంగణంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు ఉదయం 7గం.ల నుంచి 12గం.ల వరకు అభిషేకం బకింగ లేని వారికి సర్వదర్శనం ఉదయం ఆరుగంటల నుంచి 12గం.ల వరకు కలదు. ఈకార్యక్రమంలో వ్యవస్థపక ధర్మకర్త వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, దేవాలయం అర్చకులు పి.మోహన్‌స్వామి సిబ్బంది, వేదపండితులు, నాదస్వర కళాకారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చంద్రన్నకు బాసటగా మత్స్యకారులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

19వ వార్డు జాలారిపేటలో కార్పొరేటర్ నొల్లి నుకరత్నం, బైరెడ్డి పోతన్న ఆధ్వర్యంలో జరిగిన చంద్రన్న బాసటగా మత్స్యకారులు సముద్రంలో బోట్లు పై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ నొల్లి నుకరత్నం మాట్లాడుతూ మత్స్యకారులకు సంక్షేమం అభివృద్ధి తెలుగు దేశం పాలనలోనే జరిగిందిఅని హౌసింగ్ నిర్మాణం పట్టాల పంపిణీ కార్యక్రమం కూడా తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని మా ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ బాబుని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం చాలా బాదాకరం అని నారా చంద్రబాబునాయుడు బెయిల్ పై వచ్చేవరకు ఇటువంటి నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. జోన్1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న మాట్లాడుతూ వైస్సార్ ప్రభుత్వం నిరుంకుశ విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని 14సంవత్సరాలు ముఖ్యమంత్రి 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవ్యక్తి ని ఈరకంగా అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం ప్రజలు హర్షించడంలేదని రాబోయే ఎన్నికలలో ఓట్లు రూపంలో వైఎస్సార్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకుడు జివి రామచంద్రరావు, కార్పొరేటర్ నొల్లి నుకరత్నం తెడ్డు రాజు, దొడ చిరంజీవి, పిల్లా నూకన్న ఒలిశెట్టి చిన్న ఎల్లయ్య ఒలిశెట్టి సత్యరారావు పోట్టి అప్పన్న వాడమదుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ..

విశాఖపట్నం, సెప్టెంబర్24, ప్రభాతవార్త

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుపుతున్న అన్నసమారాధన సందర్భంగా విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు, దామ దమయంతి దంపతలు రాసాలమ్మకాలనీ రాజీవ్ నగర్ శాతవాహన నగర్, 75ఫ్లాట్స్ మాతృశ్రీనగర్, సైమన్ నగర్, సేవా ఎంక్లేవ్, ఫేస్ 7మొదలగు అన్ని కాలనీలలో జరుపుతున్న వినాయక ఉత్సవాలను తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మెడికల్ బాబు, సోషల్ మీడియా కన్వీనర శ్రీనివాస్ పట్నాయక్ సచివాలయ కన్వీనర్లు, బాలకృష్ణ మేస్త్రి శ్రీను, మోహన్ పరదేశి యోహాన్, రెడ్డి, జనార్ధన్, కాసిం, సుధీర్, భీమా ప్రసాద్ కాలనీ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి పొలిటికల్ యాక్షన్‌కమిటీ సభ్యురాలుగా అనిత

పాయకరావుపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



టిడిపి పొలిటికల్ యాక్షన్‌కమిటీ సభ్యురాలుగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ వంగలపూడిఅనితను నియమించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రపార్టీఅధ్యక్షులు అచ్చె నాయుడు ఆదేశాలు జారీచేసారు. టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీలో మొత్తం 14మంది కమిటీసభ్యులను నియమించారు. రాష్ట్రంలో టిడిపి రాజకీయకార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఈకమిటీ సభ్యులు పర్యవేక్షి స్థారు. మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితను పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యురాలుగా నియమించడంపై పాయకరావు పేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ యువనాయకుడు మీగడకు తీవ్ర గాయాలు



నక్కపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త

మండలానికి చెందిన తెలుగు దేశంపార్టీ యువనాయకుడు, చిరం జీవి మెగాయూత్ ఉత్తరాంధ్ర నాయకుడు మీగడ సత్యనారాయణ మూర్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సత్తిబాబు బైకుమీద నక్కపల్లి ఐఓబి బ్యాంకు సమీపం లో ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. పట్టణంలోని జరిగిన ఈ సంఘటన అటు అభిమాను ల్లోని, ఇటు పట్టణానికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులకు ఆందోళనకు గురిచేసింది. గాయపడిన సత్తిబాబును హుటాహుటిన నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి తరలించగా, వైద్యుల సూచనల మేరకు విశాఖపట్నం ప్రైవేటు ఆస్పత్రికి మెరుగైన వైద్యంకోసం తరలించారు.

## ఘనంగా నిమజ్జనం

నక్కపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి పలివెల వీధి, ఉపమాక నూకతాత ఆటో యూనియన్ వారు ఆదివారం సాయంత్రం ఘనంగా నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పురవీధుల్లో దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.

## మరోదఫా విదేశీ వ్యవహారాల కమిటి సభ్యులుగా గొడ్డేటి మాధవి

### ఉత్తర్వులు వెల్లడించిన లోక్‌సభ సెక్రటేరియట్

కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త



విదేశీవ్యవహారాల కమిటి సభ్యురాలుగా అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవిని రెండోదఫా నియమిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సంధర్భంగా అరకుఎంపి గొడ్డేటిమాధవి విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకముంచి, తనను రెండోదఫా నియమించడానికి కృషిచేసిన ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసిపి జాతీయప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, వైసిపిలోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిధున్‌రెడ్డి కు ప్రత్యేకకృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వివరించారు.

## మసీదులో చంద్రబాబు కోసం ప్రార్ధనలు

నక్కపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ, టీడీపీ మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పెదబోదిగల్లం మసీదు వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జైలులో చంద్రబాబుకు అల్లా మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ప్రార్ధనలు చేశారు. మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, టీడీపీ నాయకులు గొనగాల రామకృష్ణ, అల్లాడ తాతారావు, అడ్డూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, మీసాల బాబులు, నడిగట్ల రమణ, కక్కిరాల ఏడుకొండలు, బి. అప్పారావు,బి. ఈశ్వరరావు, బి.లక్ష్మణరావు, షేక్ సుబాన్, షేక్ రజాక్, షేక్ ఖాదర్‌వల్లీ, షేక్ మదీనా వల్లీ, షైలార్ తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ఉండాలి

### రౌడీ, సస్పెక్ట్ షీటర్స్ కదలికలను ఎల్లవేళలా పరిశీలించాలి -పద్మనాభం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో వాస్తవికతను తెలుసుకోవడంతో పాటూ సిబ్బంది పనితీరు తెలుసుకోవడంలో భాగంగా నగర పోలీస్ కమిషనరు రవిశంకర్ అయ్యన్నార్ పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం పద్మనాభం పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. తదనంతరం రిసెప్షన్‌ను, స్టేషన్ లో పలు కేసుల ఫైల్లు భద్రపరిచిన విధానం, సిబ్బంది స్విఫ్ట, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు సమీక్షించారు. అలాగే ఇతర అంశాలను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసుల ను సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ఉండా లని, వారి సమస్యలను పారదర్శకంగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని, క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్‌కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధంగా చర్య లు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలని, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో మహిళ హత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోజురోజుకి హత్య ఘటనలు ఎక్కువవుతున్నాయి. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిగరెట్ కోసం ఓ బాలుడి గొంతు కోసి మూట కట్టి సముద్రంలో పడేసిన ఘటన మరువక ముందే మరో హత్య జరిగింది..? పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ హత్యకు గురైంది..? వరుస హత్యల నేపథ్యంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీసుల సమాచారం మేరకు గోపాల పట్నం ఆర్టీసి డిపో ఎదురుగా ఉన్న బాలాజీ గార్డెన్స్‌లోని ఓ ఇంట్లో రాధ గాయత్రి (45) అనే మహిళ కొన్ని నెలల క్రితం అద్దెకు దిగింది. తరచు ఆమె ఇంటికి ఒవరో ఒక వ్యక్తి వస్తూ, వెళ్తూ ఉండేవాడని తెలుస్తుంది. రాధ గాయత్రికి వేపగుంటలో ఒక బ్యూటీషన్ స్నేహితురాలు ఉంది. కొన్ని రోజులుగా రాధ గాయత్రికి ఆమె స్నేహితురాలు ఫోన్ చేస్తున్నా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఆదివారం ఇంటికి వెళ్ళింది. ముందు వైపు తెలుపులు వేసి ఉన్నాయి. దీంతో వెనుక వైపు నుండి ఇంటి లోపలి వెళ్లి చూడగా రాధ గాయత్రి అనుమానాస్పదంగా మృతి చెంది ఉండడాన్ని గమనించింది. వెంటనే స్థానికులకు తెలుపగా పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతురాలి ఒంటిపై బట్టలు లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హత్యా..? లేదా ఆత్మహత్య..? లేదా అత్యాచారం చేసి హత్య చేసారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మూడు రోజుల క్రితమే ఈ ఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొన్ని రోజుల క్రితం పొరిగింటి వాళ్ళకు తాను పడిపోయినట్టు, దెబ్బ తగిలినట్టు రాధ గాయత్రి చెప్పినట్టు స్థానికులు పోలీసులకు తెలిపినట్టు తెలుస్తుంది. అలాగే తరచూ ఆమె ఇంటటికీ వచ్చి పోయే వ్యక్తే ఆమెను హత్య చేశాడా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## పంచముఖ మహాగణపతిని దర్శించుకున్న భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



చవితి ఉత్సవాలలో భాగంగా గాజువాక లంకామైదానంలో కొలువైన 117అడుగుల పంచముఖ మహాగణపతిని భజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ కమిటీ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని ప్రక్కనున్న అనంత పద్మనాభ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని కృపా కాటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్ధించారు. వినాయక చవిత ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఆనందోత్సవాలతో ప్రజలు జరుపుకుంటారని, ఇది మన సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకని అన్నారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని, ఆధ్యాత్మిక సేవ గొప్పదని, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమీటీ ప్రతినిధులకు అభినందనలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంధ్ర, నియోజకవర్గ భిజేపి కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, నాయకులు కృష్ణంరాజు, గుటూరు శంకరరావు, బాటా శ్రీనివాస్, ఉత్సవ నిర్వాహకులు కొసిరెడ్డి గణేష్,మహిళా నేతలు రోహిణి, పావని, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో మధుర ఫలాలు

### ప్రకృతి అందాలకే కాదు... ఫలసాయం, ప్రయోగాలకు నిలయం ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి



పాడేరు, ప్రభాతవార్త

మన్యంలో మంచు కురుస్తుంది. చలిగాలులు వణికిస్తు న్నాయి. కానీ మంచు, చలి గిరిజనుల కష్టాన్ని కరిగించింది. ఉదయం 10గం. వరకూ సూర్యుడికి అడ్డు తొలగని మంచు తెరలు... స్థానిక గిరిజన రైతుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాయి. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాయి. ఏడాది పొడవునా గిలిగింతలు పెట్టే చలిగాలులతో ఆ గ్రామస్తులు సరికొత్త పంటలతో పేదరికాన్ని జయిస్తున్నారు. ప్రతికూలతను అవకాశాలుగా మార్చుకొని వారి జీవితాలకు ఒక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. చుట్టూ ఉన్న కొండలు కనువిందు చేస్తున్నాయి. మంచు తెరల మేలి ముసుగులో మన్యం మనోహరం. మంచు బిందువుల మత్తుతో వలిసే పూల అందాలుసుమనోహరం. మంచుపూల గ్రామం అదే ఆంధ్ర ఊటీగా పిలువబడే లంబసింగి ప్రాంతం... కాఫీ, స్ట్రాబెర్రీ, యాపిల్, డ్రాగన్ ఫ్రూట్ సాగుతో మేటి. ఇలా అనేక కొత్త ఫలసాయాలు పండిస్తూ ప్రయోగాలు చేస్తున్నారు.



మండలంలోని పెదబరడ పంచాయితీ, గొంది పాకల గ్రామ గిరిజనులు... నిత్యం ఇక్కడ మంచు ముత్యాల్లా కురుస్తుంటుంది. కొండలను ముద్దాడే మబ్బులు మనల్ని కూడా పలకరించి పోతుంటాయి. కాఫీ తోటల పరిమళాలు రా ... ! రమ్మని ఆహ్వానిస్తూ ఉంటాయి. లంబసింగి ప్రాంతం చలి, మంచు అందాలకే పుట్టినిల్లు కాదు ! కాశ్మీరానికే పరిమితమవుతున్న యాపిల్స్ కూడా మన్యంలో పండుతున్నాయి. నివనవలాడే యాపిల్స్, నోరూరించే స్ట్రాబెర్రీ తోటలతో మన్యం కనువిందు చేస్తుంది. 0 డిగ్రీలు ఉష్ణోగ్రతలు ఏటా 1,000 నుంచి 1,200 మి.మీ. వర్షపాతం లంబసింగికి కలిసి వచ్చింది. 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్న చోట యాపిల్ సాగుకు అవకాశం ఉంటుంది. అటువంటి వాతావరణం లంబసింగి ప్రాంతంలో ఉండడంతో సెంటాప్ సెల్యులర్ అండ్ మయాక్యులర్ బయాజినర్ అనే సంస్థ యాపిల్ సాగుకు లంబసింగి ప్రాంతం అనుకూలమని నిర్ధారించింది. సిమ్లా యాపిల్‌ను తలదన్నే యాపిల్ పండ్లను మన చేతికందిం చింది. లంబసింగి పక్కనే రాజుపాకల గ్రామం స్ట్రాబెర్రీ పంటకు అడ్డా. ఈ పంటకు పెట్టింది పేరు. స్ట్రాబెర్రీ పూణే దగ్గర మహాబలిపురేశ్వరం లో పంచగని ఉంది. ఇండియాలోనే అతి పెద్ద పంట. అక్కడ కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. అక్కడ వాతావరణం ఇక్కడ వాతావరణం ఒకేలా ఉంటుంది. లంబసింగి వచ్చిన పర్యాటకులు ఇక్కడస్ట్రాబెర్రీ కొనుక్కొని వెళ్తున్నారు. లంబసింగి విహారయాత్ర ఒక తియ్యని అనుభూతిగా మిగిలిపోతుంది. స్ట్రాబెర్రీతో జామ్, చిక్కీలు, లాలీపాప్ వంటి అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. రాజు పాకల గ్రామం స్ట్రాబెర్రీ హబ్‌గా మారిపోతుంది. యాపిల్, స్ట్రాబెర్రీ, డ్రాగన్ ఫ్రూట్ అనేకం. ఇక్కడ పండని పండు లేదు. పర్యాటకులను, ప్రకృతి ప్రేమికులను, శాస్త్రవేత్తలను అడవితల్లి ఆకర్షిస్తూ హబ్‌గా మారుతుంది లంబసింగి ప్రాంతం. స్ట్రాబెర్రీలో అనేక రకాలు ఉన్నాయి.



**గుజ్జు బెర్రీ...**

తింటే వదలరు, తీయ తీయగా, పుల్లపుల్లగా ఉంటాయి. ఎన్నో న్యూట్రిన్స్ ఉన్నాయి. క్యాన్సర్ ముప్పును తొలగిస్తాయి. డయాబెటిస్ పేషెంట్లకు ఇది మంచిది.

**బ్లాక్ బెర్రీ...**

ఔషధాల తయారీలో ఈ పండ్లను వాడతారు. క్యాన్సర్, గుండె వ్యాధి, నివారించడంలో ఎంతో తోడ్పడుతుంది.

**స్వీటీ టేస్టీ రాజ్ బెర్రీ...**

విటమిన్స్, మినరల్స్ యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి.

**డ్రాగన్ ఫ్రూట్స్...**

ఇది చైనా పండు కాశ్మీర్‌లో విరివిగా దొరుకుతుంది. అంతేకాదు అరుదైన కూరగాయలు పండిస్తున్నారు.

**బ్రక్కోలి..**

యాంటీ ఆక్సిడెంట్‌తో కూడిన బ్రకోలి ఆరోగ్యానికి ఎంతో మంచిది.

**చైనీ లేదా రెడ్ క్యాబేజీ...**

ఎన్నె పోషకాలతో కూడినది వ్యాధి నిరోధర శక్తిని పెంచుతుంది. పదేళ్ల క్రితం గొంది పాకల గ్రామానికి చెందిన కుశలవుడు అనే గిరిజనుడు కొత్త పంటలపై దృష్టి సారించాడు. సేంద్రియ పద్ధతిలో యాపిల్ సాగు చేపట్టడంతో మంచి లాభాలు వచ్చాయి. మిగిలిన గిరిజనులకు వాటి లాభాల రుచి చూపించాడు. దీంతో అనేక మంది గిరిజనులు ఈ పంటలపై ఆసక్తి చూపుతున్నారు. చింతపల్లి ఏజెన్సీలో ఒకప్పుడు ప్రధాన పంటగా వరిని పండించే వారు. కానీ ఇప్పుడు మహారాష్ట్ర నుంచి తెచ్చిన బ్లాక్ రైస్ (నల్ల ధాన్యం)ను కూడా పండిస్తున్నారు. షుగర్, బీపీకి ఎంతో మంచిది. లంబసింగి పరిసర ప్రాంత నేలల్లో పట్టిందల్లా బంగారమే. హిమాచల్ ప్రదేశ్‌లో పండే పంటలన్నీ మబ్బులతో నిండిన లంబసింగి వాతావరణంలో పండుతున్నాయి. అరుదైన పంటల్ని పండిస్తున్న గిరిజనుల్ని ప్రోత్సహించడం, అడవినే నమ్ముకుని సేద్యం చేస్తున్న ఆదివాసీల ఆలనాపాలనా చూడటం ప్రభుత్వ బాధ్యత ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని కొత్త పంటలు గిరిజనులు పండించే అవకాశం కలుగుతుంది.



## మృతి చెందిన గిరిజన గురుకులం విద్యార్థి

### ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చెయ్యాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

పెదబయలు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం మారిక వలస గిరిజన బాలురా రెసిడెన్షియల్ వసతి గృహంలో 5వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి తెరవాడ చంద్రకిరణ్ 10 ఈనెల 21న రాత్రి సమయంలో అనారోగ్యానికి గురై నోటి ముక్కు నుండి రక్తం కారుతున్నప్పటికి ప్రిన్సిపాల్ సిబ్బంది ఆలస్యంగా స్పందించరని మొదట గాయత్రీ హాస్పిటల్‌ల్లో చేర్పించారని పరిస్థితి విషమిం చడంతో జిల్లా హెచ్ హాస్పిటల్‌ల్లో చేర్పించారని వైద్యం నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థి మృతి చెందాడని విద్యార్థి మృతికి కారకుడైన ప్రిన్సిపాల్ హెల్త్ అసిస్టెంట్‌పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థికి పది లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## 18.సం.నిండిన యువతి, యువకులకు ప్యాకేజీ ఇవ్వాలి : సిపిఎం

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్ట్ ముంపు 41.15 కాంటూరులోని గ్రామాలను ఖాళీ చేపించేనాటికి 18సం.లు నిండిన యువతీ, యువకులందరికి ప్రభుత్వం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. చొక్కనపల్లి గ్రామంలో సిపిఎం మండల నాయకులు తోడంరాజు అధ్యక్షతన చొక్కనపల్లి, రాజుపేట జోనల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల విషయాన్ని ప్రస్తావించారు. ఎప్పుడో 2017సం.లో ఇచ్చిన నోటిఫికేషన్ వలన నేడు 18సం.లు వయసు నిండిన యువతీ, యువకులు జీవనాధారం లేక ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పునరావాసానికి కేటాయించిన ప్రాంతాల్లో నిర్మిస్తున్నటువంటి ఇళ్లు, రోడ్లు, మంచినీటి సౌకర్యం, స్కూలు, అంగన్వాడి భవనాలు, గుళ్ళు గోపురాలు పూర్తి కాలేదని, అవి ఎప్పటికీ పూర్తవుతాయోనని అన్నారు. పునరావాసం పూర్తి కాదు, ఉన్నచోట అభివృద్ధి లేదని ఆయన యద్దేవా చేశారు. కనీసం గ్రామాల్ని ఖాళీ చేసి ప్రభుత్వం పంపించే వరకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సదుపాయాలు నిర్వాసితులకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, మాజీ సర్పంచులు, బూభమ్మ, సీతమ్మ, నాయకులు గుండెపూడి లక్ష్మణరావు, దారయ్య, సోడేమల్లయ్య, ఆత్మకూరి కాంతారావు, నాలారపు ప్రకాష్ రావు, కోట్ల రాజు పాల్గొన్నారు.

## రోజులు గడుస్తున్నా టిడిపి అధినేత చంద్రబాబుకు తగ్గని ప్రజాదరణ



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టై నేటికి 17 గడుస్తున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ చంద్రబాబుకు ప్రజాదరణ తగ్గటం లేదు. టిడిపి శ్రేణులు తమ పార్టీ అధినేతపై వైసిపి ప్రభుత్వం కక్షసాధింపుతినే అక్రమ కేసులు పెట్టి, రాజమండ్రి జైల్‌లో పెట్టిందని ఆరోపిస్తూ, రోజుకో రీతిలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ, మండలంలోని ప్రసిద్ధ, పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరి గ్రామంలోని, శ్రీ సుందర సీతారామ చంద్రస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు వేద మత్రోచ్ఛారణాలతో, చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని బాబుపై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని పూజలు జరిపించారు. ఈ సందర్భంగా జడ్.పి.టి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. చంద్రబాబు తన 45 యేళ్ళ రాజకీయ జీవితం, 14 ఏళ్ళ ముఖ్యమంత్రి అనుభవంలో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా ప్రజా రంజక పాలన అందించారన్నారు. అలాంటి ప్రజా విశ్వాసం పొందిన చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, దాన్ని అడ్డుకోవాలనే రాజకీయ కక్షతోనే బాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని ఆయన ఆరోపించారు. ప్రజా హృదయాలు, దేవుని ఆశీసులు మెండుగా ఉన్న బాబు త్వరలోనే కడిగిన ముత్యంలా ప్రజల్లోకి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట శ్రీను, బురకా కన్నారావు, నాయకులు పెందుర్తి సుదర్శన్ రావు, బరకా సారయ్య, కారం సిరమయ్య, ఐ.టీ.డి.పి కన్వీనర్ ముత్యాల సిద్దు, ముత్యాల రమేష్, సవలమ్ రాజేంద్రప్రసాద్, బొర్రా నరేష్, బీరకా సూర్యప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల పోషిబాబు, ముత్యాల జలబాబు, నాళ్ళారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని వేడుకలను పురస్కరించుకొని అన్నదానం

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



గణనాధుని వేడుకలను పురస్కరించుకొని, ఆదివారం మండలంలోని ఉమ్మిడివరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పురప్రముఖులు బీరకా సూర్యప్రకాష్ రావు, సవలం రాజేంద్రప్రసాద్, గ్రామస్తులు పెద్దలు, చిన్నలు అందరు పాల్గొని, గణనాధుని దీవెనలను అందుకున్నారు.

## ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం



హుకుంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కేంద్రంలో గల శతకం పట్టు వద్ద వినాయక చవితి సందర్భంగా ఆదివారం సర్పంచ్ సమిడా వెంకట పూర్ణిమ, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం సందర్భంగా పలువురు భక్తులు వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సభ్యులు గ్రామస్తులు ఎంపీటీసీ నైని రజిని నాయకులు సత్తిబాబు, సిరిగం సూర్యకాంతం, జగదీష్ గ్రామస్తులు సుధాకర్ కాసుల కృష్ణ, గోవింద్, తుఫాన్, రమణ, శివాజీ, రాజా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం

గొలుగొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



గొలుగొండ స్థానిక గ్రంథాలయంలో అధికారి రాజబాబు ఆధ్వర్యంలో విద్యార్థులచే చదవడం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బీసీ హాస్టల్ నుండి విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకువచ్చి చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులచే పలు కథల పుస్తకాలు చదివించారు. అలాగే చరిత్రలో ఎన్నో విషయాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఇప్పటివరకు ఎన్నో అద్భుతాలు చరిత్రలో చోటుచేసుకున్నాయని విద్యార్థులకు వివరించారు. ఇందుకు సంబంధించిన పుస్తకాలను కూడా విద్యార్థులకు అందించి చదివించారు. అలాగే ఈరోజు యొక్క ప్రాముఖ్యతను కూడా వివరిస్తూ ప్రతి విద్యార్థి ఈ దశలోనే విద్య పట్ల మక్కువ పెంచుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. బాల్యం పూర్తయితే తర్వాతి అడుగు ఉన్నత శిఖరం వైపేనని అందుకు విద్య ఒక్కటే జీవితానికి చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మధురవాడ పిఎసిఎస్‌ని కాపాడండి : సంఘం సభ్యులు, అఖిలపక్ష పార్టీలు

### సంఘానికి ఎటువంటి నష్టం జరగనివ్వను : భీమిలి శాసనసభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పష్టమైన హామీ

పీఎం పాలెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ఇటీవలే నూతనంగా నిర్మించుకున్న అత్యంత విలువైన భవన సముదా యం కూల్చివేసి ఆ స్థలంలో పెట్రోల్ బంక్ నిర్మిం చాలని సహకార శాఖ అధికారులు చేస్తున్న ప్రతిపాదనలు అడ్డుకొని సంఘాన్ని కాపాడాలని సంఘం సభ్యులు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ఆదివారం ఉదయం భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ఇంటికి వెళ్లి వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఎ నా నియోజకవర్గంలో నా దృష్టిలో పెట్టకుండా నాకు తెలియకుండా ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు మిమ్మల్ని ఎవరు చెయ్యమన్నారని మధురవాడ పిఎసిఎస్‌ని అందరూ కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకుంటున్నారని ఇది ఆ ప్రాంత ప్రజలు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న అంశమని అక్కడే ఉన్న విశాఖ సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ పై మండిపడ్డారు. ఫోన్‌లో జిల్లా డిసిఓతో మాట్లాడి సంఘానికి నష్టం వచ్చే ఎటువంటి ప్రతిపాదనలు ఎట్టి పరిస్థితులలోను చెయ్యరాదని ఆదేశించి ఇచ్చిన వినతిపత్రానికి అనుబంధంగా కవరింగ్ లెటర్ రాసి అక్కడే ఉన్న డిఆర్‌కి ఇచ్చి ఇక్కడితో అన్ని ప్రతిపాదనలు వెంటనే విరమించు కోవాలని ఆదేశించారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుండి జరుగుతున్న సొసైటీ మహాజన సభలలో సొసైటీని క్రెడిట్ సోసైటీగా మార్పు చెయ్యాలన్న ఏకగ్రీవ తీర్మానాలను కూడా అధికారులు తొక్కిపెడు తున్నారని ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఎంఎల్ఎకి కలిసిన వారందరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, అఖిల పక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరో విద్యుత్ ఉద్యమం

### 27న నగరంలో ఎపిఇపిడిసిఎల్ కేంద్రం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన



పీఎం పాలెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 27న విశాఖ నగరం సీతమ్మధారలో గల ఎపిఇపిడిసిఎల్ కేంద్రం వద్ద వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి నాంది పలుకుతూ మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు పిలుపు నిచ్చారు. విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా శనివారం జీవీఎంసీ 7వ వార్డు మల్లయ్యపాలెంలో ఇంటి ఇంటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో పైడిరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు ఏడు సార్లు పెంచి ప్రజలపై రూ.50 వేల కోట్ల భారం వేశారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని చండిఘర్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్మార్టు మీటర్ ధర రూ .7900 లోపు ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వారి అనుయాయులకు మేలు చేకూర్చేవిధంగా రూ.32వేలకు ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి వి.సత్య నారాయణ, ఎండి బేగం, కె.మేఘూరావు, జి.వేలంగినిరావు, ఎంఎస్ పాత్రుడు, త్రినాద్, రాంమహేష్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం 6 గం. నుంచి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడినవని పరిపాలనా ధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ఆయుష్మాన్‌భవ కార్యక్రమం



పీఎం పాలెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు పర్యవేక్షణలో విశాఖపట్నంలో 6 రక్తదాన శిబిరాలు నిర్వహించారు.1వ శిబిరం పట్టణ ఆరోగ్య కేంద్రం భవాని గార్డెన్స్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి 14 యూనిట్స్ బ్లడ్ సేకరించడం జరిగింది. 2వ శిబిరం వరుణ్ మోటార్స్, సిరిపురం అధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ వారు 50 యూనిట్స్ బ్లడ్ సేకరించారు. 3వ శిబిరం బిజేపీ యూత్ బిజేపీ పార్టీ ఆఫీస్ నందు గవర్నమెంట్ విక్టోరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ వాళ్ళు 20 యూనిట్స్ బ్లడ్ సేకరించారు. 4వ శిబిరం ఆంధ్ర మెడికల్ కాలేజీ మెడికల్ స్టూడెంట్స్ కేజీహెచ్ బ్లడ్ సెంటర్ ద్వారా 50 యూనిట్స్ బ్లడ్ సేకరించడం జరిగింది. 5వ శిబిరం వన్ టౌన్ ప్రాంతంలో శాంతి విశాఖ బ్లడ్ సెంటర్ ద్వారా 13 యూనిట్స్ బ్లడ్ సేకరించడం జరిగింది. 6వ శిబిరం హుకుంపేట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ద్వారా 35 యూనిట్స్ బ్లడ్ సేకరించడం జరిగింది. మొత్తంగా ఈ 6 శిబిరాల నుండి 182 యూనిట్స్ రక్తాన్ని సేకరించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారి అధ్వర్యంలో అవయవదానం కొరకు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి వారి కార్యాలయ సిబ్బంది 9 మంది నమోదు చేసుకుని ధృవపత్రాలు పొందారు.

## విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యురాలుగా ఎంపీ మాధవి రెండవ సారి ఎన్నిక కావడం అభినందనీయం



### దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి రెండవ సారి విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటేరియట్ నుండి ఉత్తర్వులు జారీ చేయడంతో గూడెంకొత్తవీధి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఎంపీ మాధవికి రెండోసారి ఈ కమిటీలో నియమించటం అభినందనీయమని, ఎంపీ మాధవి తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటంతో ఆమెపై మరింత నమ్మకంతో అధిష్టానం మరొక్కసారి ఈ పదవిని ఇచ్చిందని భావిస్తున్నామని ప్రజల కొరకు, ఎల్లప్పుడూ ఆలోచించే ఎంపీ మాధవి మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ప్రజలకు మంచి సేవ చేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఎంపీ మాధవిపై నమ్మకంతో మరొక్కసారి పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, విజయసాయి రెడ్డికి, మిధున్ రెడ్డికి ఇతర నాయకులకు ఎంపీ మాధవి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశం...

ఎటపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మండల పరిధిలోని సీతపురం గ్రామంలో మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నియోజకవర్గం స్థాయి సీనియర్ నాయకులు ఆర్పి శ్రీను జనసేన లీగల్ సెల్ ఉపాధ్య క్షుడు కాకి స్వామి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి ప్రతి కార్యకర్త సైనికుడులా పని చేయాలని అన్నారు. అలాగే పార్టీ అభివృద్ధికి కోసం అందరు కలిసి సమన్వ యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం లీగల్ సెల్ ఉపాధ్యాయుడు కాకి స్వామి చేతుల మీదుగా సభ్యత్వ కిట్లను కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎటపాక జనసేన పార్టీ మండల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా గుడి-బడి సేవలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ఆదే శాల మేరకు ఆయన శిష్య బృందం ఆధ్వర్యంలో గుడి-బడి కార్య క్రమం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. నగరంలోని పెదగం ట్యాడలో కొలువైన శ్రీ స్వయంభూ కనక దుర్గ ఆలయంలో గుడి- బడి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణను, అక్కడ ఉన్న వివిధ విగ్రహాలను వద్దిపర్తి శిష్య బృందం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం కింద నగర పరిసర ప్రాంతాల్లో ఆలయాలు యధాశక్తిగా శుభ్రం చేస్తుంటారు. ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటే కానీ ఆలయం శుభ్రం చేసే భాగ్యం కలుగదని పురోణోక్తి. ఈ కార్యక్రమాన్ని నగరంలో గత ఏడాది జనవరి నుంచి చేపట్టారు. అనేక ఆలయాలను తమ వంతుగా వద్దిపర్తి శిష్య బృందం శుభ్రం చేశారు. గురుదేవుల ఆశీస్సులు, ఆలయ ధర్మకర్తల సహా కారంతో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. వివిధ జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తోంది.

## అంగన్వాడీలపై నిర్బంధం ఆపండి: సిఐటియు డిమాండ్

అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకై విజయవాడలో తలపెట్టిన మహా ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు చేత ఉద్యమాన్ని నిర్బంధించడం తగదని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటనను సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనంగి చిన్నయ్య పడాల్, వి.ఉమామహేశ్వరరావులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికార రాకముందు పాదయాత్రలో అంగన్వాడీలకు మెరుగైన వేతనాలు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని అంతేకాకుండా తెలంగాణ కంటే అదనంగా వేతనం ఇస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న అమలు చేయలేదని తెలిపారు. హామీలు అమలు చేయమని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన తెలుపు తుంటే మహిళని కూడా చూడకుండా ఇళ్ల వద్దకు వెళ్లి అంగన్వాడి నాయకులను అర్ధరాత్రి పూట నిర్బం ధించడం సమంజసం కాదన్నారు. తక్షణం డిమాండ్లకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.

### అరకులోయలో ఘనంగా లూథరన్ మిషన్

## 30వ వార్షికోత్సవ వేడుకలు : రెవరెండ్ బి.ఇ.సంజీవ్ కుమార్

అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త





అరకులోయలో ఆదివారం రెవరెండ్ బిఇ సంజీవ్ కుమార్ నేతృత్వంలో లూథరన్ మిషన్ 30వ వార్షికోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. 1993 సంవత్సరం సెప్టెంబర్ చివరి ఆదివారం అరకులోయ లూథరన్ మిషన్ బాధ్యతలును స్వర్గీయ రెవరెండ్ అల్లో కుమార్ పాత్రో నుండి స్వీకరించిన 30వ వార్షికోత్సవ స్తుతి, కృతజ్ఞత ఆదివారం ఆరాధన కార్యక్రమం పరిశుద్ధ మేరీ లూథరన్ దేవాలయం నందు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రెవరెండ్ బిఇ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 30సం.లు తోడుగా ఉండి లూథరన్ సంఘములు స్థాపించుటకు, లూథరన్ ప్రార్థన మందిరాలు నిర్మించుటకు సహాయ సహకారాలు అందించిన తోటి పాస్టర్లకు, సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా సంఘ పెద్దలు శాంతి భూషణ్ రాజ్, కిల్లో నారాయణ, కిల్లో రాజు, ప్రధాని అశేరు మాస్టర్, డోంబుర్ధార్ మాస్టారు, గుండు మాస్టారు, బాబ్జి మాస్టర్, శేఖర్ మాస్టర్, సునీత టీచర్, సరస్వతి టీచర్, సంజీవ్ ప్రసాద్ లీలావతి దంపతులు, దొర మనోహర్ కావేరి, అప్పలరాజు జాన్ మేరీ, యువ నాయకులు అనంచంద్, ప్రతాప్, రాజా ప్రసన్న, ఆర్య వర్ధన్, నవీన్, ప్రేమ్, ఆలోక్, సంజయ్, మేరీ మణి, వేరొనిక, లిజ్జా, హర్ష, అభి, శ్రేయష్, విక్కీ, షైనీ, సుకురుగూడ, కరసాలగూడ, పిట్ట మామిడివలస, బెంజిపూర్ సంఘస్థులు పాల్గొని దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గిరిజన గ్రామాల్లో విస్తృత ప్రచారం



అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అరకులోయ మండలం మారుమూల ఇరగాయి పంచాయితీ పరిధిలోకి వచ్చే ఇరాగాయి, పెదవలస, ఉరుములు గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, హుకుంపేట జడ్పీటీసీ రేగం మత్స్యలింగం సందర్శించి గ్రామాల్లో ప్రజలతో కలసి జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి ఆర్థికంగా తొడ్పడాలనే ఉద్దేశంతో రైతులకు రైతు భరోసా, అక్క చెల్లమ్మలకు చేయూత, వాహన దారులకు వాహన మిత్ర, వృద్దులకు వృద్ధాప్య పెన్షన్, విద్యా దీవెన, వసతిదీవెన వంటి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగనన్న రాబోయే 2024 ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రతి వ్యక్తి కోరుకుంటున్నారని, అలాగే ప్రతి వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుడు అంకిత భావముతో పార్టీ పటిష్తకు కృషి చేయాలాన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తభల్లుగూడ ఎంపీటీసీ స్వాభి రామ్మూర్తి, పెదలబుడు ఎంపీటీసీ-3 సమర్ధి శత్రుఘ్న, లోతేరు ఎంపీటీసీ కిల్లో నెభో, మాదల ఎంపీటీసీ స్వాబి రాంచందూర్, లోతేరు మాజీ సర్పచులు,జర్ర.రఘునాద్ జర్ర లక్ష్మణావు, వార్డ్ సభ్యులు పూజారి రామారావు, పూజారి జయరాం, గ్రామ పెద్ద జర్ర వెంకట్రావు, యువజన సభ్యులు పూజారి రఘురామ్, కిల్లో రఘురామ్, పూజారి చైతోన్, గుబాయ్ సింహాచలం, గూబయ్ ప్రసాద్, ఆదారి బాబురావు, కిల్లో వెంకట్, కిల్లో రఘు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా గణేష్ నిమజ్జనాలు

అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



అరకులోయ మండలంలో ఆదివారం ఘనంగా గణేష్ నిమజ్జన్న కార్యక్రమాలు జరిగాయి. గణేష్ మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటుచేసిన ఘననాధుల్ని మాయా కమిటీల నిర్వాహకులు అంగరంగ వైభవంగా, ఊరేగింపు గణేష్ నిమజ్జనం తెలిపారు. వారం రోజులపాటు కరణానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీలు భక్తి శ్రద్దలతో స్వామివారిని ఊరేగించి నిమజ్జనం చేశారు. దీనిలో భాగంగా శరభగుడ గ్రామంలో 7రోజుల పాటు పూజలు అందుకొన్న వినాయకుని, అలాగే గిరిజన సంఘం కార్యాలయం వద్ద బుర్ర పాడు యూత్ ఏర్పాటు చేసిన గణేష్ని, అలాగే ఇతర ప్రాంతాల వద్ద ఏర్పాటుచేసిన గణనాధులుని ఘనంగా నిమజ్జనం చేశారు. కాగా గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రదర్శించిన దింస్సా నృత్యం చూపరులను ఆకట్టుకుంది. శరభగుడ గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో శరభ గూడ కమిటీ సభ్యులు కీల్లో సహదేవ్ ఆర్గనైజర్, వంతల మోహన్, కీల్లో గోపి, బోయి ధర్మా, కీల్లో జగన్నాధం, మంగు నాయుడు బుర్ర పాడు యూత్ కమిటీ గణేష్ నిమజ్జనంలో సాయి పాత్రో, ఉదయ్, హిమం, కార్య, తిరుమల రావు, సంజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాలకు రక్షణ కల్పించాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్



అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన స్థలాలను పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి పి.రామన్న డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురి అవుతున్న జూనియర్ కళాశాల స్థలాలను ఆదివారం ఎస్ఎఫ్ఐ బృందంతో కలిసి అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయితీ పరిధిలో గల అరకులోయలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గతంలో ప్రభుత్వం 8 ఎకరాలు 50 సెంట్లు భూములు కేటాయించారని ఆయన అన్నారు. అయితే ఈ భూములకు రక్షణ లేకపోవడంతో రాను రాను ఆక్రమణకు గురవుతుందని ఆయన తెలిపారు. ఆక్రమణలను అరికట్టడంలో రెవెన్యూ పంచాయతీ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. కళాశాల స్థలంలో ప్రహరి గోడ లేక, కేటాయించిన భూములు కబ్జా గురి అవుతుందని, ఎస్ఎఫ్ఐ గతంలో విద్యార్థులతో పోరాటాలు చేయడంతో ఫలితంగా నేడు, రూ.1కోటి 30 లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరు అయిందన్నారు. ఈ నిధులతో కళాశాల అభివృద్ధి, భవనాలు నిర్మాణం, పాత భవనాలు మరమ్మత్తులు, మంచినీరు, మరుగుదొడ్లు, మహిళ వసతి గృహం, ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులు చేయవలసి ఉండగా, కళాశాల చుట్టూ ప్రహరీ గోడలు ఏర్పాటు పిల్లర్స్ వేసి పన్నులు ఆపివేయడంతో పరిస్థితి మొదటికి వచ్చిందన్నారు. దీంతోపాటు మిగతా పనులు కూడా ప్రారంభించి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపివేసిన ప్రహరి గోడ వెంటనే పూర్తి చేయాలని కళాశాల విద్యార్థులతో ఎన్నిసార్లు,ధర్నా నిరసన వంటి కార్యక్రమాలు చేసిన ఫలితం లేకపోయింది అన్నారు. జూనియర్ కళాశాల భూములను రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఒకపక్క విజ్ఞాన భారతి ప్రైవేట్ పాఠశాలలకు చెందిన యాజమాన్యం జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు కూడా ఆక్రమించి అడ్డంగా గోడ నిర్మించడంతో విద్యార్థిని, విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఐసు బాబు,ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు. పి రాజు, జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ నాయకులు బి సంపత్,టి.మనోహర్, ఎస్. చరణ్ కళాశాల విద్యార్థులు ఎస్ నాగేష్, సాయి కృష్ణ, జె సందీప్,టి. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాల పంపిణీ....



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదగా శనివారం భూ హక్కు భూ రక్ష శాశ్వత పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ భూహక్కు పత్రాలు, భూ రక్ష పథకాన్ని 2022 అక్టోబర్‌లో జగనన్న ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా రీసర్వేలో జరిగిన భూములకి సరిహద్దురాళ్ళు కూడా ప్రభుత్వమే పంపిణీ చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మన రైతుల కోసం ఇంత మంచి కార్యక్రమం ఏ ప్రభుత్వము ప్రవేశపెట్టలేదని, జగనన్న ప్రభుత్వంలో పలు పథకాలు ప్రవేశపెట్టి రైతులు, ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని, ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలంటే మరలా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన తెలిపారు. తహశీల్దార్ కే.విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ కుమార్, ఎస్.ఐప్రసాద్, ఆర్ఐ వినయ్, వైస్ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, కొణతాల శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని చిన్నగుమ్ములూరు గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు కుటుంబాన్ని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప నాయకుడిని మనం కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ రంగంలోనే కాకుండా కళా రంగంలో కూడా విశేష పేరు ప్రఖ్యాతులు గడించిన వ్యక్తి అని తెలిపారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోవరాజు, పార్టీ నాయకులు అద్దెపల్లి నూకు నాయుడు, మాజీ జడ్పీటీసీ నీలేంద్రరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించండి...

### వినాయక ఆలయంలో టిడిపి నాయకులు పూజలు..

నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం రాత్రి వెంకట నగర్ కాలనీలో వినాయక విగ్రహం వద్ద వినతలను సమర్పించారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పూజలు నిర్వహించి స్వామివారి పాదాలు చెందిన మెమోరాండంను అందజేశారు. ఆయనతోపాటు టిడిపి జిల్లా బీసీల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, జిల్లా నాయకులు నానేపల్లి రాఘవులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజు, పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజుతో పాటు పార్టీ నాయకులు పిక్కి సత్తయ్య, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), పల్లా రాంబాబు, నాగరాజు, పెద్దకాపు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, ఎరుపల్లి అప్పలరాజు, సూరకాసుల పెద్ద గోవిందు, సిరిపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## టిడిపి రాష్ట్రస్థాయి పొలిటికల్ యాక్షన్ టీంలో వంగలపూడికిచోటు

నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయిలో నియమించిన అత్యున్నత రాష్ట్రస్థాయి పొలిటికల్ యాక్షన్ కమిటీలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు చోటు లభించింది. ఈ కమిటీ రాష్ట్ర స్థాయిలో రాజకీయ వ్యవహారాలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఒక వేదికపైకి రాష్ట్ర రాజకీయాలను తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసిన కమిటీ ఈ కమిటీలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ప్రాధాన్యత దక్కింది. ఈ సందర్భంగా వంగల పూడి అనిత మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకొని రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతం కావడానికి కృషి చేస్తానని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ఎన్నిక కావడం ఖాయమని అన్నారు. అనితకి రాజకీయ యాక్షన్ కమిటీలో చోటు దక్కడం పట్ల పాయకరావు పేట నియోజకవర్గంలో టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## లక్ష్మీనగర్‌లో అన్నదానం

రణస్థలం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం లక్ష్మీనగర్ కాలనీలో వినాయక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తిపాటలు ఆలపిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి లక్ష్మీనగర్, గరికిపాలేం, జెఆర్‌పురం, దన్నానపేట, సీతంవలస, రణస్థలం గ్రామాల ప్రజలు హాజరై అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజినాయుడు, కమిటీ సభ్యులు కొప్పిశెట్టి లక్ష్మణ, మైలపల్లి వెంకటేష్, గొల్ల వెంకట గిరిబాబు, శేఖర్, సత్యనారాయణ, అంజిబాబు, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలం విచ్చేసిన శ్రీ పైడితల్లి అమ్మవారు ప్రచార రథం

రణస్థలం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త



విజయనగరంలో జరుగనున్న శ్రీపైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాల సందర్భంగా ప్రచార రథం ఆదివారం రణస్థలం విచ్చేసింది. ఈ సందర్భంగా అమ్మవారి దీక్షపీఠం వ్యవస్థాపకులు ఆర్ సూర్యపాత్రో మాట్లాడుతూ అక్టోబరు 4న ఉదయం 8గంటలకు పైడిమాంబ మండల దీక్ష కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. అక్టోబరు 30న తోలేళ్ల ఉత్సవం, 31న సిరిమాను ఉత్సవం, నవంబరు 7న తెప్పోత్సవం, 14న ఉయ్యాల కంబాల ఉత్సవం, 15న చండి హోమం దీక్ష విరమణ, ఆఖండ కలశజ్యోతి ఊరేగింపు, చండి హోమం పూర్ణాహుతి సిరిమాను ఉత్సవాలు ముగింపు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వేదమూరి ప్రసాద్, రంగారావు పంతులు, భక్తులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడ సృజనాత్మకతను పెంపొందిస్తుంది

### ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ ఎన్ఇఆర్

రణస్థలం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త



చెస్ క్రీడ మెదడకు పదును పెడుతోందని, ఈ క్రీడలో రాణించే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటాయని బీజేపీ పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు, ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్స్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు ఆదివారం రణస్థలం మండలంలోని నడుకుదిటిపాలేంలో గల ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగాయి. రాష్ట్ర నలుమూలల 60స్కూల్స్ నుంచి సుమారు 200మంది క్రీడాకారులు హాజరై ఈ పోటీలకు ఎన్ఇఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడ విద్యార్థుల నైపుణ్యానికి గీటురాయిగా నిలుస్తోందన్నారు. అవసరాలకు, పరిస్థితులకు అనుగుణ ంగా మెదడుకు పని చెప్పి వినూత్న, విభిన్న ఆలోచనలు వెలికితీసే వారే జీవితంలో దూసుకెళ్లగలరని అటువంటి సృజనాత్మకతను పెంపొందించుకోడానికి చెస్ క్రీడ ఎంతో దోహదపడుతోందన్నారు. వివిధ కేటగిరిలో ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. అలాగే ప్రతి కేటగిరి నుంచి 10మంది చొప్పున 60మంది క్రీడాకారులు ర్యాంకింగ్ పొందారు. ఈ పోటీల్లో ఎన్ఇఆర్‌కు స్కూల్‌కు చెందిన లక్ష్మీప్రణవి యూ-10కేటగిరిలో ఎంపికైంది. ఈమెను చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు శర్మ, స్కూల్ యాజమాన్యం అభినందించారు. అనంతరం విజేతలకు ఎన్ఇఆర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ఎన్ తేజ, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవివి శర్మ, రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, చెస్ అసోసియేషన్ కోశాధికారి జ్వాలాముఖి, జిల్లా చేస్ అసోసియేషన్ అధ్యక్షులు బగాధి కిషోర్, కార్యదర్శి జామి రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నేషనల్ ఆర్బిటర్ చలపతిరావు, సీనియర్ కోచ్ అభినవ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ముందుస్తు అరెస్టులు

వేపాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరగనున్న దర్నా కార్యక్రమానికి హాజరు కాకుండా ముందుస్తుగా అరెస్టు చేయడం శోచనీయమని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొట్నాడ వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను రెగ్యులర్ చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్లను పెంచాలని, తదితర తమ న్యాయపరమైన సమస్యలు చెప్పుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌లో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఆదివారం విజయవాడ బయలుదేరాల్సి ఉన్నప్పటికీ, వల్లంపూడి పోలీసులు ఉదయమే ఇంటికి వచ్చి తనతో పాటు మరి కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలు అదుపులోకి తీసుకోవడం విచారకరమన్నారు.

## కోచ్‌ను కలిసిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారిణి పైడిరాజు

శృంగవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



గత నెల ఆగస్టు 19,20 తేదీల్లో శ్రీలంకలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 400 మీటర్ల పరుగు పందెంలో భారతదేశం తరపున పార్వతీపురం జిల్లా సాలూరు మండలం మామిడిపల్లికి చెందిన సెకను పైడిరాజు సిల్వర్ మెడల్ సాధించిన విషయం మనందరికీ తెలిసిందే. ఆమె హైస్కూల్ స్థాయి నుంచి ఈ స్థితికి చేరుకోవడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన తన కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములను ఆదివారం ఎస్.కోటలోని ఇంటి వద్ద పైడిరాజు తన భర్త గణపతి కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు పైడిరాజును అభినందిస్తూ ఆమెకు పెళ్లైన తరువాత కూడా క్రీడ సాధనకు పూర్తిగా సహాయ సహకారాలు ఇస్తున్న భర్త గణపతిని అభినందించారు. పైడిరాజు మాట్లాడుతూ మీరు నా చిన్నతనం నుంచి క్రీడలపై వేసిన పునాది నేటికీ నేను ఎంతో కొనసాగుతున్నాను. మా గ్రామం ముందు నుంచి వ్యాయామ ఉపాధ్యాయులుగా రాకుండా ఉండుంటే మా జీవితాలు వేరే విధంగా ఉండేవని మీ దయవల్ల మా మామిడిపల్లి గ్రామ క్రీడా గ్రామంగా రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నామని అనేక మంది క్రీడాకోటాలో ఉద్యోగులుగా స్థిరపడ్డామని ఏదిఏమైనా మీరే మాకు ఆరాధ్యదైవమని నా ఆజన్మాంతరం మీకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. పైడిరాజు ప్రస్తుతం విశాఖ పట్నం గీతం డెంటల్ కాలేజీలో ఏఎస్ఐగా ఉద్యోగం చేస్తున్నారు.

## అంగన్వాడీల చలో విజయవాడ భగ్నానికి కుట్ర

గజపతినగరం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా అంగన్వాడీ నాయకులను గజపతినగరం పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ల తమ ఆధ్వర్యంలో చేపట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. ఇందులో భాగంగా 25న రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లు పూర్తిగా మూసివేసి హెల్పర్లు, టీచర్లు విజయవాడ బయలుదేరి వెళ్లడానికి సిద్ధపడుతున్న తరుణంలో ముందస్తుగా ప్రాజెక్టు లీడర్ల అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కళ్లేపల్లి వినాయక మండపం వద్ద భారీ అన్న సమారాధన

లక్కవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎల్.కోట మండల ఎంపిపి, సంఘం జిల్లా అధ్యక్షుడు గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు నిర్వహించి అనంతరం అన్న సమారాధనలో స్వయంగా పాల్గొని వడ్డన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దేశంలో ఉన్న యువత పిల్లలకు పెద్దలకు వినాయక పూజలు చేయడం చాలా ఇష్టం బాపిస్తారని అందుకే వినాయక మండపాలు తిరి గ్రామంలో ఉండడేమోనన్నారు. ఇంతగా ఇష్టపడి పూజించే వినాయకుడు తప్పక అందరికీ మంచి చేయాలని కోరుకుంటూ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సందర్భంగా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసు నిబంధనలు పాటిస్తూ ఎంత సంతోషంగా ఈ పూజలు మొదలు పెట్టామో అంతే సంతోషంగా ముగించాలని అందరూ ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోకాడ ముసలినాయుడు, తూర్పాటి అప్పలరాజు, జిన్నిస్ సింహాద్రప్పుడు, నక్కరాజు, నక్కకృష్ణ, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం మెంటాడ హౌసింగ్ శాఖ మాట!



### హౌసింగ్ డీఈకి తెలియజేసిన స్పందన కరువు

మెంటాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణంలో ఎంతో పారదర్శకంగా తీసుకొచ్చిన పథకానికి సంబంధిత అధికారులు తూట్లు పడటం నిబంధనలు గాలికి వదిలి తనకు నచ్చినట్లు బిల్లులో దగ్గర తమ పర్సంటేజీ తీసుకోవడంలో మంచి నేర్పరని చెప్పవచ్చు. లబ్దిదారులు ఏమైనా అడిగినా అంతా మా ఇష్టం.. మీరు చేసింది ఏమీ లేదని కాలయాపనతో సంబంధిత అధికారులు దగ్గర మొరపెట్టుకున్న అదిగో పులి, ఇదిగో సింహం అని కాక మ్మ కథలు చెప్పి కాలం వెల్లడిస్తున్నారు. అయితే మెంటాడ మండలంలో జగన్నాథపురం గ్రామానికి ఎర్రగెడ్డ లక్ష్మి చెప్పలు అరిగినట్లు కార్యాలయం చుట్టూ ప్రదర్శన చేసిన అధికారులు మనసు కరగలేదు. గత తొమ్మిది నెలల నుంచి అదిగో మీకు ఐదు రోజుల్లో పది రోజుల్లో బిల్లు పడుతుందని కల్లబొల్లి కబుర్లు చెబుతూనే ఉన్నారు. గత రెండు మూడుసార్లు స్పందనలో ఆర్జీలు కలెక్టర ఇచ్చామని పది రోజుల్లో పడి పడిపోతుందని తమ గేహానికి వచ్చి తెలియేసిన రోజులు లేకపోలేదు. మా పేదవారు కష్టాలను అర్థం చేసకుని ఆవేదన చెందుతున్నారు. బాధితులు 'ప్రభాతవార్త' ను కలిసి విషయాన్ని తెలిపారు. కనీసం ఇల్లు కట్టకుండా బిల్లులు చేయడం అక్కడక్కడ ఇల్లు బిల్లుకు 15 వేల రూపాయలు నుంచి 30 వేల రూపాయలు వరకు ఇల్లు బిల్లు చేస్తారని డబ్బులు ఇచ్చినట్లు సమాచారం మండలంలో బహరంగంగానే చెప్పుకుంటున్నారు. ఈ విసయం డీఈ, ఏఈ తెలియజేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు తెలిసి తెలెయనట్లు మీరు ఏం చేస్తారులే ఒక చెవులో విని వేరే చెవితో వదిలేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో చాలా ఇల్లు నిర్మాణం చేయకుండా బిఊల్ల జరిగాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మా గృహం బిల్లు మంజూరు చేస్తారని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అధికారులు పని చేస్తారని వారు కోరుతున్నారు. మండలంలో చాలా ఇల్లులు కట్టకుండా బిల్లులు చేశారని డీఈ తెలియజేసిన కనీసం స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మూగజీవులకు బలే శరణ్యమా! ..అక్రమంగా పశువులు రవాణా

దత్తిరాజేరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



జీవహింస చేయరాదు. జీవులను చంప రాదు... గోవులను పూజించాలని శాస్త్రాలు ఘోషిస్తున్నా వారి ఆశయాలకు వ్యతిరేకంగా పశువులను బలి చేయక తప్పడం లేదు. మండలంలోని పెదమానాపురం సంత నుంచి వేలాది పశువులు ఇతర రాష్ట్రాలైన చత్తీస్‌గడ్ కేరళ, మహరాష్ట్రాలకు వాహనాలు, కంటైనర్ ద్వారా అక్రమంగా అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో పశువులను వాహనాలకు ఎక్కించి స్టేషన్ ముందు నుంచి పశువులు లారీలు బొలెరో వాహనాలకు లోడు చేసి టార్పాను కప్పేసి పశువుల రవాణా చేసిన కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఒడిసా నుంచి సాలూరు మీదుగా ఇటు కూనేరు మీద నుంచి బొబ్బిలి, రామబద్రపురం మీదుగా కాలినడకన మానాపురం సంతకు పశువులను తొలుకొచ్చి ఇక్కడి నుంచి వాహనాల మీదకు కిక్కిరిసి పెట్టి ఎక్కించి పశువులను తరలిస్తారు. కొన్ని పశువులకు నీరు దాన గడ్డి అందక చనిపోతాయని వాటిని వ్యాపారస్తులు కోసం మాంసాన్ని అమ్మి కాసులు చేసుకుంటారు. కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో గో మాంసాన్ని అమ్ముతున్నారని అందరికీ తెలుసు కానీ తెలియనట్లు మానవత్వాన్ని చంపుకుని అధికారులు వదిలేస్తారు పేరుకే శనివారం సంత కానీ శుక్రవారం నుంచి పశువుల క్రయ విక్రయాలు చేసి రవాణా చేస్తారు. ప్రతి రోజూ మానాపురం నుంచి పశువులు వాహనాలు ద్వారా వెళుతూ ఉంటాయి. ఒడిసా నుంచి సోమవారం కాలి నడకన బయలుదేరి శుక్రవారానికి చేరకుంటాయి. ఈ మద్యలో చెక్‌పోస్టు పోలీస్‌స్టేషన్లు దాటి వస్తాయి. వాటిని ఆపే నాదుడే కరువయ్యారు. జాతీయ రహదారిపై వేలాది వాహనాలు నడుపుతారు కానీ పశువుల వెళ్లే వాహనాలకు ఇబ్బంది కలిగిన ఎవరు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ప్రకారం పశువులను ఎక్కించాలని అధికారులు చెప్పిన వ్యాపారస్తులు వారి మాటలను లెక్క చేయకుండా ఇష్టాను సారంగా పశువులు ఎక్కించి వ్యాపారస్తులు కాసులు చేసుకుంటున్నారు. సంతలోకి అధికారులు వచ్చి పశువులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని నిబంధనలు పెట్టి వారి మామూలు వాళ్లు తీఉకుని వెళ్లి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువులు అక్రమ రవాణ అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తోటవలసలో జనసేన పార్టీలో పలువురు చేరిక

పాచిపెంట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలో తోటవలస గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన వివిధ కార్యక్రమాలపై ఆకర్షితులై ఆ పార్టీలో చేరినట్లు గ్రామస్తులు తెలిపారు. చేరిన వారిలో రఘుపతిని గౌర్నాయుడు, సింగారపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో సుమారు 40 మంది కుటుంబాల నుంచి వంద మంది వరకు చేరినట్లు తెలిపారు. పాచిపెంట జనసేన నాయకుడు గొర్లె జగదీస్ కండువా కప్పి ఆహ్వానించారు.

## పిడుగుపాటుకు మేకలు గొర్రెలు మృతి



మక్కువ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని దబ్బగడ్డ పంచాయతీ పరిధిలో విజయరాపురం సమీపంలోని ఆదివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు తొమ్మిది మేకలు రెండు గొర్రెలు మృతి చెందాయి. మండలంలోని కోన గ్రామానికి చెందిన ఎ.గంగయ్య వెంకటరమణ తదితరులు గొర్రెలు కాపర్లు మేత కోసం గొర్రెలను తీసుకెళ్ళారు. ఆదివారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన వర్షం పడింది. ఇదే సందర్భంలో చలి పిడుగు కూడా పడటంతో ఒక్కసారిగా మేకల మంద వణికిపోతూ ఒకదాని తరువాత మరోకటి ఇలా వరుసుగా 11 మేకలు గొర్రెలు మృతి చెందాయి. దూరం నుంచి గమనించిన మేకలు కాపర్లు దగ్గరకు వెళ్ళి చూసేసరికి మొత్తం మృతి చెందాయి. దీంతో స్థానిక వెటర్నపేరీ అసిస్టెంట్ రమేష్‌కు సమాచారం అందించారు. ఘటనస్థలానికి చేరుకున్న ఆయన ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎటువటి బీమా లేదని దృవీకరించారు. దీంతో రెవెన్యూ అదికారులు కూడా సమాచారం ఇచ్చారు. ప్రకృతి తమకు కోలుకోలేని దెబ్బతీసిందని గొర్రెల కాపరులు విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## మామిడిబంద కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు


### స్పందించిన అధికారులు

గజపతినగరం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మురికివాడలా మామిడి బంద కాలనీ అంటూ జనసేన నాయకులు, మాజీ మంత్రి పడాల అరుణ, జనసైనికులు శనివారం అధికారులు పత్రికల దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలు పరిష్కారానికి అధికారులు యుద్ద ప్రాతిపదికన స్పందించారు. శనివారం సాయంత్రమే డంపింగ్ యార్డ్‌లో వేసి చెత్తా చెదారాలను జేసిబి సాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. అలాగే కాలువ పనులను, పరిసరాలను శుభ్రపరిచే విధంగా చర్యలకు ఉపక్రమించారు. ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, ఈవోపిఆర్‌డి జనార్ధనరావు, పంచాయతీ ఈవో జనార్ధన్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించారు.

## కొనసాగుతున్న నిరసన



కురుపాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిఎన్‌టియుసి విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి సమక్షంలో రిలే నిరాహారదీక్ష ఆదివారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కురుపాం నియోజకవర్గం పరిశీలకులు ఆరేటి మహేష్‌బాబు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గం అధ్యక్షులు రాంప్రసాద్, కన్వీనర్స్ కలిశెట్టి కొండయ్య, సుధకన్నా, మాజీ సర్పంచ్ రామరాజు, కృష్ణబాబు నియోజవర్గ యువత అధ్యక్షుడు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో డాక్టర్

పార్వతీపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అవకాశం ఉన్న ప్రతి వారు సేవా దృక్పథంతో మెలగాలని ఏదైనా సేవా కార్యక్రమం చేయడంలో ఉన్న తృప్తి ఎందులోని ఉండదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్నాథరావు అన్నారు. ఆదివారం తన కుమారుని ఐదవ పుట్టినరోజు సందర్భంగా గిరి శిఖర గ్రామ గిరిజనులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. చిన్న పిల్లలకు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో మంది అనాథలకు, అపన్నులకు, మనం చేసే కొద్ది సే కూడా ఆదుకునే అవకాశాలు ఉన్నాయని ఉపాధి కరువైపు అన్న వస్త్రాలు సైతం లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, అలాంటి వారికి ఏ చిన్న సాయం అందినా దానికి ప్రయోజనం ఉంటుందన్నారు. సేవ చేసుకునే అవకాశం వచ్చిన ప్రతిసారి ఆ అవకాశం ఇస్తున్న భగవంతునికి కృతజ్ఞడ్ని అవుతానన్నారు. అనంతరం గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ అతని కుమారినికి ఆశీసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, రమేష్‌బాబు, జయగౌడ, బి.వి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఆంధ్రయూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు మెంబర్‌గా డాక్టర్ భార్గవరామ్

శృంగవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



ఆంధ్రయూనివర్సిటీ స్పోర్ట్స్ మెంబర్‌గా మండలంలోని భవానీనగర్ డివీఎల్ కళాశాలకు చెందిన వ్యాయామ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.బార్గవరామ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్రయూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి ప్రసాద్‌రెడి, డైరెక్టర ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ విజయ మోహన, డీన్ ప్రొఫెసర్ ఎ.పల్లవిలు నియామక పత్రంను అందజేశారని డాక్టర బార్గవరాము తెలిపారు. స్పోర్ట్స్ బోర్డు కమిటీ మెంబర్‌గా ఎంపికైన డాక్టర్ బార్గవరామ్‌ను డీవీఎల్ కళాశాల అదినేత డాక్టర్ వరలక్ష్మి, కొలపర్తి రాజేంద్రప్రసాద్ అలాగే డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటరమణ, డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుండిపల్లి రమేష్, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ సందర్భంగా అభినందదించారు.

## కొరటాల స్పూర్తితో ఉద్యమిద్దాం

### సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూరయనారాయణ



విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కొరటాల సత్యనారాయణ స్పూర్తితో పేద,బడుగు బలహీనవర్గాల హక్కులు, పేదలు రాజ్యం కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. కొరటాల సత్యనారాయణ శతజయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎల్.జి.జి.భవనంలో జరిగిన శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం మేధావిగా సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయన పేదల విముక్తి కోసం సీపీఎంలో పని చేయడం జరిగిందన్నారు. సీపీఎం పార్టీ అభ్యున్నతికి ఎనలేని కృషి చేయడంతో పాటు దోపిడీ దారులు పాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపి స్పూర్తిగా నిలిచారన్నారు. విశాఖ స్టీలప్లాంట్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం జరిగిందన్నారు. ధనిక వర్గంలో పుట్టి పేదల కోసం, కష్టజీవులు కోసం ఆలోచించడమే ఆస్తి, మన ఉద్యమాలకు వారు స్పూర్తి అన్నారు. ఆయన మొత్తం ఆస్తిని పార్టీకి అంకితం చేయడం, అప్యాయత, అనురాగాలకి ప్రతీక అన్నారు. అటువంటి స్పూర్తి ప్రదాత అపాయాలను మన ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వార ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం రెడ్డి శంకరరావు మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఉద్యమాలు నడిపిన వ్యక్తి అన్నారు. ఆయన స్పూర్తితో నేటి పార్టీ కార్యకర్తలు నాయకులు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వి.లక్ష్మి, పి.రమణమ్మ, కె.సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం కషాయాలతో అధిక దిగుబడులు



రామభద్రపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని మిర్తివలస యూనిట్‌లో మిర్తివలస గ్రామంలో 400 లీటర్లు జిల్లేడు ద్రావణం సామూహికగా తయారీ చేయడం జరిగింది. ఈ ద్రావణం వరిచేనులో పిచికారి చేయడం ద్వారా పురుగులు తెగుళ్ల రాకుండా నివారిస్తుంది. అలాగే డిఏపి, యూరియా బదులుగా జిల్లేడు ద్రావణం పిచికారి చేయాలని యూనిట్ ఇన్‌చార్జి ఆర్.రమణ అన్నారు. ఇక్కడ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐసిఆర్‌పి కె.ఉమా, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

వేపాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని నీలకంఠరాజపురం, చినగుడిపాల, జమ్మాదేవిపేట గ్రామాలలో ఆదివారం గణేష్ నిమజ్జనోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా మూడు గ్రామాల్లో నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి సుమారు పది వేల మంది వరకు భక్తులు పాల్గొని ప్రత్యక పూజలు జరపడమే కాకుండా స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారిని గ్రామాలలో భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి పేల్చుతూ ఊరేగింపు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రమాదకరంగా కల్వర్టు పనులు చేపట్టారు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని ఆర్ఒబి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఎస్.సి కాలనీ వద్ద కల్వర్టు పనులను నాసిరకంగా చేపట్టారని గ్రామ సర్పంచ్ గుటివాడ దాస్ అన్నారు. కల్వర్టుకు ఒకవైపు గోడ కట్టి రెండోవైపు కట్టకపోవడంతో నిత్యం రద్దీగా తిరిగే వాహనాలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని వాహనదారులు, కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాలువ మీద వేసిన పలకలు కూడా నాణ్యతగా లేవని ఏ వాహనం పలక మీద వెళ్ళే వెంటనే విరిగిపోతుందని దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు అంటున్నారు. రోడ్డు వైపు సిమెంటు కాలువలు చేపట్టారు. ఎస్సీ కాలనీ వైపు సిమెంటు కాలువ నిర్మించకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటువైపు వాహనాలు వెళ్ళేందుకు పలకలు వేయలేదు. గోడ నిర్మించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ఒబి అధికారులు స్పందన ఎస్.సి కాలనీ వైపు గోడ నిర్మించి పలకలు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. అదేవిదంగా నిర్మాణం చేపడుతున్న బ్రిడ్జి కింద నీరు ఎక్కువగా నిల్వ ఉండటంతో దోమలు ఎక్కువగా ఉంటున్నాయని వారుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం : సీపీఎం పార్టీ బైక్ యాత్ర

కురుపాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకించి కాపాడుకుందాం సీపీఎం పార్టీ జిల్లా కార్యదరిశ రెడి వేణు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సీపీఎం పార్టీ చేపట్టిన బైకు యాత్ర ఆదివారం కురుపాం నియోజకవర్గానికి చేరుకుంది. తొలుత కురుపాం పెట్రోల్ బంకు నుంచి రావాడ జంక్షన్ వరకు బైకుయాత్ర నిర్వహించి అనంతరం అక్కడ సభను సభాధ్యక్షులు ఎం.రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ వల్లే ఉత్తరాంధ్రలో వలసలు తగ్గాయని ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్టీల్ ప్లాంట్‌ను మోడీ సర్కార్ ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని, అదానీ పోర్టుకు ఉపయోగపడేలా స్టీలప్లాంట్‌ను మార్చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ కుట్రలకు పాల్పడుతుంటే రాష్ట్రంలో వైసిపి, టీడీపీ, జనసేన నోరు మెదపడం లేదని విమర్శించారు. అనంతరం స్టీల్ ప్లాంట్ యూనియన్ అద్యక్షుడు పి.కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు కాపాడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కటినీ ప్రేవేటు పరం చేస్తున్నాయని విమర్శించారు. బైకుయాత్ర ముగింపు సందర్భంగా విశాఖలో ఈ నెల 29న నిర్వహించనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.లోకనాదం, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్, స్టీల్‌ప్లాంట్ నరల్ సెక్రటరీ కె.ఎం.శ్రీనివాస్, స్థానిక సీపీఎం పార్టీ నాయకులు కోలక అవినాష్, ఎం. శ్రీనివాసరావు, కొల్లి గంగునాయుడు, తిరుపతిరావు, సీపీఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంక్యలో పాల్గొన్నారు.



## భారీ అన్నదాన కార్యక్రమం

భోగాపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని అప్పన్నపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి సందర్భంగా నెల్లిమర్ల నియోజవర్గ జనసేన పార్టీ నాయకురాలు లోకం మాదవి ఆర్థిక సహాయంతో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల స్థాయి సీనియర్ నాయకులు పల్లంట జగదీష్, అప్పన్నపేట గ్రామ జనసేన నాయకులు గురుమూర్తి, జనసైనికులు పాల్గొన్నారు.

25–9Pg 9cheli :Layout 1 1/1/02 6:24 AM Page 1



# ఎర్ర పప్పుతో స్క్రబ్బింగ్..



**విటమిన్లు పుష్కలంగా ఉండే ఎర్ర కందిపప్పు స్క్రబ్బింగ్ చర్మానికి క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలోని మురికిని బయటకు పంపడమే కాకుండా మెరిసేలా చేసి, ముడతలు, గీతలు, వృద్ధాప్యఛాయలను దూరం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు.**


మొదట నాలుగు చెంచాల ఎర్ర కందిపప్పును శుభ్రపరిచి ఒక గిన్నెలోకి తీసుకొని మునిగేలా రోజ్‌వాటర్ వేసి నాలుగు గంటలు నాననివ్వాలి. తర్వాత దాన్ని మిక్సీలో వేసి పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి నీటిని విడిగా తీసేయాలి. పేస్టులో చెంచా పెరుగు, రెండు చెంచాల బీట్‌రూట్ పొడి లేదా కాఫీపొడితోపాటు చెంచా సెనగపిండి వేసి బాగాకలపాలి. ఈ క్రీంతో స్క్రబ్బింగ్ చేయడానికి ముందుగా ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచుకోవాలి. ఇందుకోసం పచ్చి లేదా కాసిన పాలను రెండు చెంచాలు తీసుకొని అందులో దూది ఉండను ముంచి ముఖాన్ని, మెడను శుభ్రపరచాలి. ఆపై మెత్తని వస్త్రంతో ముఖాన్ని తుడిచి, తయారుచేసుకున్న క్రీంను ముఖానికి, మెడకు అప్లై చేసి మృదువుగా అయిదు నిమిషాలు స్క్రబ్ చేయాలి. అయిదు నిమిషాలు ఆరనిచ్చి నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో శుభ్రపరచి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగితే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మంలోని మృతకణాలను దూరం చేస్తే, సెనగపిండి చర్మంలోని జిడ్డు గుణాన్ని పోగొడుతుంది. మచ్చలు మొటిమలను దూరం చేసి తాజాదనాన్ని అందిస్తుంది. ఎర్రకందిపప్పు స్క్రబ్బింగ్‌తో ముఖం మెరుపులీనుతుంది. ❑

# వినూత్న పద్ధతుల్లో విద్యాదానం..

**తరగతి గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెప్తే పిల్లలు వినరు.. అందుకే ఏళ్లకేళ్లుగా వస్తోన్న ఈ తరహా విద్యాబోధనకు స్వస్తి పలికి వినూత్న పద్ధతుల్లో విద్యాదానం చేస్తున్నారు కొందరు టీచర్లు. తమ జ్ఞానాన్ని విద్యార్థులకుపంచుతూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపిస్తున్నారు. సామాజిక అంశాల్నీ బోధిస్తూ జీవిత పాఠాలు నేర్పుతున్నారు. ఇలా వినూత్న పద్ధతుల్లో విజ్ఞానాన్ని పంచుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇటీవలే జాతీయ పురస్కారం కూడా అందుకున్నారు.**

**'పవర్ గర్ల్' ఆశ....** టీచర్ అంటే పుస్తకంలోని పాఠాలు చెబితే సరిపోదు. విద్యార్థుల జీవితానికి ఉపయోగపడే పాఠాలూ బోధించాలి. అంటారు ఆశారాణిసుమన్. గత 18 ఏళ్లుగా టీచర్ వృత్తిలో ఉన్న ఆమె. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఖర్జురా ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. అత్యాచారాలు, నెలసరి సమస్యల కారణంగా.. ఆ గ్రామంలో స్కూల్ మానేసే అమ్మాయిల్ని తిరిగి బడికి రప్పించడంలో సఫలీకృతురాలయ్యారామె. అంతేకాదు. ఆ పిల్లల తల్లులతోనూ మాట్లాడుతూ.. విద్యా ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నారు ఆశ. ఇలా తరగతి గదికే పరిమితం కాకుండా. చుట్టుపక్కల గ్రామాల్లోని బాలికలకు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ కూడా ఇస్తున్నారామె. ఓసారి మా స్కూల్‌కు అర కిలోమీటర్ దూరంలో మానసిక లోపాలున్న ఓ అమ్మాయి అత్యాచారానికి గురైంది. ఆ సమయంలో ఊళ్లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ భయంతో చాలామంది తమ కూతుళ్లను బడి మానిపించేశారు. అప్పుడే ఊళ్లోని విద్యాశాఖ. పోలీస్ శాఖలకు ఆత్మరక్షణ విద్యలపై ప్రభుత్వ ఓ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసింది. అది నాకెంతో ఉపయోగపడింది. ట్రైనింగ్ పూర్తయ్యాక ఊళ్లోని అమ్మాయిలకు, చుట్టుపక్కల గ్రామాల్లోని బాలికలకు ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇవ్వడం ప్రారంభించా. అలాగే మూగ, చెవిటి లోపాలున్న చిన్నారులకు శిక్షణ ఇవ్వడానికి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక ట్రైనింగ్ తీసుకున్నా. అలా ఇప్పటివరకు నా దగ్గర శిక్షణ పొందిన దాదాపు 300 మంది చిన్నారులుఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కోగలిగేంత సమర్థంగా తయారయ్యారు. మరోవైపు ఆన్‌లైన్‌లోనూ ఆత్మరక్షణ విద్యకు సంబంధించిన పాఠాలు బోధిస్తున్నా.. అంటోన్న ఆశ. ఆడపిల్లలకు చదువెందుకన్న కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారు. ఇలా అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఆశను.. అక్కడి వారు పవర్ గర్ల్ ఆశ అని కూడా పిలుస్తుంటారట!

**నెలసరిపై అవగాహన...** లింగ అసమానతలు, బాల్య వివాహాలు, నెలసరిపై ఉన్న అపోహలు.. ప్రస్తుత సమాజంలో ఇలాంటివెన్నో అమ్మాయిల అభ్యున్నతికి అడ్డుపడుతున్నాయి. బాలికల్లో వీటిపై అవగాహన కల్పిస్తూ.. వారిలో సామాజిక చైతన్యం కలిగిస్తున్నారు ఆర్తి క్వానుంగో. ఢిల్లీలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తోన్న ఆమె.. తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు.. తన విద్యార్థులకు సమాజాన్ని, పలు సామాజిక సమస్యల్ని పరిచయం చేస్తున్నారు. బాలికల్లో నెలసరి అవగాహనను పెంచుతున్నారు. ఆయా అంశాల గురించి ధైర్యంగా మాట్లాడే భరోసాను వారికి అందిస్తున్నారు. బాల్య వివాహాలు–వాటి వల్ల కలిగే సమస్యల్ని వివరిస్తూ.. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనే ధైర్యాన్ని వారికిస్తున్నారామె. ఇక బాలికల తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ.. వారి తమ పిల్లల్ని స్కూలుకు పంపించే ఏర్పాటుచేస్తున్నారు. ఇలా విద్యారంగంలో ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా.. తాజాగా 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం'తో పాటు 2020లో 'సిబిఎస్‌ఇ టీచర్స్ అవార్డ్, 2018లో టీచర్ ఇన్నోవేటర్ అవార్డు, 2017లో బెస్ట్ టీచర్ అవార్డు, 2016లో నేషన్ బిల్డర్ అవార్డు.. వంటి పురస్కారాలు అందుకున్నారు. ఆర్తి. అంతేకాదు.. ఈ టీచరమ్మ పర్యావరణ ప్రేమికురాలు కూడా! ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తోన్న ఆర్తి.. సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అంబాసిడర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే 2019లో గ్లోబల్ టీచర్ ప్రైజ్ టాప్–50 ఫైనలిస్టుల్లో ఒకరిగా నిలిచారు. ఈ ఘనత సాధించిన మొదటి ఢిల్లీ ప్రభుత్వోన్నత పాఠశాల టీచర్ కూడా ఆమె.





**60: 40 పద్ధతిలో బోధిస్తూ...** ప్రత్యక్ష బోధన కంటే ప్రయోగాత్మకంగా పాఠాలు చెబితేనే విద్యార్థుల్లో సబ్జెక్ట్‌పై పట్టు పెరుగుతుందంటున్నారు సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్హీన్ బానో. ప్రస్తుతం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం టెక్నికల్ యూనివర్సిటీలో విధులు నిర్వర్తిస్తోన్న ఆమె. తన విద్యార్థులకు 60.40 పద్ధతిలో పాఠాలు చెబుతున్నారు. అంటే.. ఫీల్డ్ ట్రిప్స్, లైవ్ ప్రాజెక్టుల ద్వారా 60 శాతం సబ్జెక్టును కవర్ చేస్తూనే.. 40 శాతం తరగతి గదిలో పాఠాల రూపంలో బోధిస్తున్నారు. ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం అదుకోవడం గర్వంగా ఉంది. నన్ను అడుగుడునా ప్రోత్సహించిన నా భర్త, కళాశాల యాజమాన్యానికి ఈ అవార్డును అంకితమిస్తున్నా.. అంటున్నారు బానో. మరోవైపు ఆర్కిటెక్ట్‌గానూ అనుభవం ఉన్న ఆమె.. ఇంటర్నేషనల్ బెస్ట్ రీసెర్చర్ ఇన్ ఆర్కిటెక్చర్ అవార్డునూ అందుకున్నారు. ❑

# పొట్ట తగ్గించే పానీయాలు

**ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, కూర్చుని గంటల తరబడి పనిచేయడం, జంక్‌ఫుడ్ వంటి వాటివల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది.** దీంతో నిచ్చన దుస్తుల్ని వేసుకోలేక, నలుగురిలోనూ కలవలేక ఇబ్బందిపడుతుంటాం. అధిగమించాలంటే ఈ పానీయాలు తాగి చూడండి..



**బ్లాక్‌కాఫీ:** రోజూ ఉదయాన్నే బ్లాక్ కాఫీని తాగడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఇందులోని పోషకాలు కొవ్వుని త్వరగా కరిగిస్తాయి.

**యాపిల్ సిడార్ వెనిగర్:** గ్లాసు నీటిలో స్పూన్ యాపిల్ సిడార్ వెనిగర్ కలిపి తాగాలి. ఇది పొట్ట చుట్టూ ఉన్న కొవ్వుని తగ్గించడమే కాదు.. రక్తంలో చక్కెర స్థాయులనూ నియంత్రిస్తుంది.

**గ్రీన్ టీ:** ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు నిల్వలు త్వరగా కరిగేలా చేస్తాయి. రోజూ అన్నం తిన్న నలభై నిమిషాల తర్వాత దీన్ని తాగితే మేలు.

**గోరువెచ్చని నీళ్లు:** ఉదయం ఖాళీ కడుపుతో గ్లాసు గోరువెచ్చని నీళ్లను తాగడం అలవాటు చేసుకోండి. ఇవి జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. మెటబాలిజం రేటుని పెంచుతాయి. పొట్ట కూడా తగ్గుతుంది.

**సోంపు:** బరువు తగ్గడానికీ, పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు తగ్గి, నడుము నాజూగ్గా మారడానికీ సోంపు బాగా పనిచేస్తుంది. రాత్రంతా ఈ గింజల్ని నీళ్లల్లో నానబెట్టి ఉదయాన్నే తాగితే సరి.

## చెలి చిట్కా

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# అందమైన గాజు తోటలు!







గాజుసీసా లేదా ఖాళీ అక్వేరియంలో పెరుగుతున్న తోటలే.. ఈ సొగసైన టెర్రారియం తోటలు. అడగున గుప్పెడు కంకర రాళ్లు వేసి, పైన కాస్తంత బొగ్గు సమానంగా పరిచి, ఆపై కోకోపీట్ పరిస్తే చాలు, ఈ బుల్లి తోటకు బేస్ వేసినట్లే. ఆ తర్వాత మట్టతోపాటు వర్మికంపోస్ట్ కలిపి వేసి ఫెర్న్, పైలియా, కలబంద, కాక్టస్ వంటి మొక్కలను నాటితే చాలు. ఈ తోటలు సిద్ధం. వీటిని గది మధ్యలో వేలాడదీసినా, బల్లపై ఉంచినా ప్రత్యేకంగా కనిపిస్తాయి.








## ఆధ్యాత్మికం

# పూర్వజన్మ సంస్కారాలు

జేతవనంలో బుద్ధభగవానుడు ప్రసంగిస్తున్నాడు. ఆ రోజే అయిదుగురు శిష్యులు బౌద్ధ సంఘంలో చేరారు. వాళ్లు కూడా ఆ ప్రవచనానికి హాజరయ్యారు. ఒక శిష్యుడు కొద్ది సేపటికే నిద్రలోకి జారుకున్నాడు. రెండో వ్యక్తి పరధ్యానంగా నేలమీద గీతలు గీస్తున్నాడు. మూడో వ్యక్తి పక్కనున్న చెట్టును ఊపేందుకు ప్రయత్నిస్తున్నాడు. నాలుగోవ్యక్తి ఆకాశాన్ని చూస్తూ, చేతివేళ్లను జపం చేస్తున్నట్లు ఆడిస్తున్నాడు. అయిదో శిష్యుడు మాత్రం భక్తిశ్రద్ధలతో వింటున్నాడు. వీళ్లందరిని దూరం నుంచి గౌతముడి ప్రధాన శిష్యుడు ఆనందుడు గమనిస్తున్నాడు. ప్రవచనం పూర్తయ్యాక 'గురవర్యా! ఆ అయిదుగురిలో మీ ప్రబోదాన్ని శ్రద్ధగా ఆలకించింది ఒక్కరే. నలుగురు ఎందుకో పరధ్యానంగా ఉన్నారు. అన్నాడు ఆనందుడు.

అప్పుడు గౌతమబుద్ధుడు 'ఆనందా! వాళ్ల పూర్వజన్మ సంస్కారాలు అలా ప్రవర్తింపజేశాయి. మొదటి వ్యక్తి గత జన్మలో పాము చుట్టుచుట్టుకుని నిద్రపోయే సర్ప స్వభావం వల్ల అతను కూర్చోగానే నిద్రలోకి జారుకున్నాడు. రెండోవ్యక్తి బొరియల్లో జీవించిన ప్రాణి నుంచి వచ్చాడు. అందుకే నేలపై దృష్టితో గీతలు గీశాడు. మూడోవ్యక్తి గతజన్మలో కోతి. అందుకే చెట్టును ఊపటంలో నిమగ్నమయ్యాడు. నాలుగోవ్యక్తి పూర్వ జ్యోతిష్యుడు. అందుకే ఆకాశం చూస్తూ వేళ్లతో గణించాడు. ఐదోవ్యక్తి గడచిన జన్మలో విద్వాంసుడు. అందుకే శ్రద్ధగా విన్నాడు. మన ప్రవర్తనను నిరంతరం పరిశీలించుకుంటూ పట్టుదలతో సాధన చేస్తేనే గత జన్మల సంస్కారాల నుంచి బయటపడగలం'అని ఉద్ఘాటించాడు.



# గోడలపై మరకలు పోవట్లేదా !

**దుస్తులు, టైల్స్‌పై మరకలు తొలగించడం సులభమే. కానీ పెయింట్ వేసిన గోడపై మరకలను తొలగించడం కొంచెం కష్టమైన పనే.** అందులోనూ నూనె మరకలు పడితే ఇంకా కష్టం కదా! వీటిని శుభ్రం చేయడం శ్రమించాల్సిన పనే అయినప్పటికీ కొన్ని ఇంటి చిట్కాలతో వీటిని చక్కగా వదిలించ వచ్చు.



- ఒక స్పూను బేకింగ్ సోడాను తీసుకుని కొద్దిగా నీరు కలిపి పేస్టులా చేసి నూనె మరకలున్న చోట రాయాలి. అరగంటాగి శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే నూనె మరకలు తొలగిపోతాయి.
- లిక్విడ్ డిస్‌వాషర్ను గోడలపై బాటిల్‌తో స్ప్రే చేసి గంటపాటు వదిలేయాలి. తర్వాత వేడినీటితో కడిగి మెత్తని క్లాత్‌తో శుభ్రం చేస్తే సరి.
- వంటల్లో ఉపయోగించే వెనిగర్ కూడా గోడలపై నూనె మరకలను తొలగించడానికి ఉపయోగపడుతుంది. వెనిగర్, నీళ్లు సమాన పరిమాణంలో తీసుకోవాలి. ఒక స్పాంజ్ తీసుకుని మరకలున్న చోట రాయాలి. ఇరవై సమాన పరిమాణంలో తీసుకోవాలి. ఒక స్పాంజ్ తీసుకుని మరకలున్న చోటరాయాలి. ఇరవై నిమిషాల తర్వాత మెత్తని వస్త్రంతో తుడిస్తే సరి.
- నూనె మరకలు ఎక్కువగా ఉంటే గోడపై ఒక పేపరు ఉంచి దానిపై ఐరన్ బాక్స్, హెయిర్ డ్రయ్యర్‌ను ఉపయోగించి వేడి చేయాలి. ఇలా చేయడం వల్ల పేరుకుపోయిన నూనె మొత్తం బయటకు వచ్చేస్తుంది. శుభ్రం చేయడం తేలికవుతుంది. ❑

**స్టీలు గిన్నెలు శుభ్రంగా ఉన్నప్పుడు తళతళలాడుతూ ఎంత మంచి లుక్‌ని ఇస్తాయో, వాటి మీద గీతలు పడినా లేదా వాటిని సరిగ్గా శుభ్రం చేయక పోయినా పాత వాటిలా కనిపిస్తాయి. ముఖ్యంగా మనం రోజువారీ ఉపయో గించే స్టీలు గిన్నెలను శుభ్రం చేసే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవ హరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వాటిని శుభ్రం చేయడమే కాకుండా కొత్తవాటిలా మెరిపించేందుకు ఉపకరించే కొన్ని చిట్కాలు మీ కోసం.**

# స్టీలు పాత్రలు తళతళలాడుతూ..



**గోరువెచ్చని సోప్‌వాటర్‌తో..** రోజువారీ ఉపయోగించే స్టీల్ పాత్రలను శుభ్రం చేసేందుకు కూడా ఓ పద్ధతి ఉంది. దీని ప్రకారం ముందుగా చల్లని నీళ్లతో ఆ పాత్రపై ఎలాంటి పదార్థాలు లేకుండా పైపైన కడిగేయాలి. తర్వాత మెత్తని స్పాంజ్‌తో గోరువెచ్చని నీళ్లలో కలిపిన సోప్ మిశ్రమాన్ని ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఒకవేళ స్టీల్‌పాత్రలపై ఏవైనా పదార్థాలు గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే వాటిని తొలగించేందుకు స్టీల్ లేదా ఐరన్ స్క్రబ్‌ను ఉపయోగించకూడదు. ఇందుకు నైలాన్ స్క్రబ్‌ని మాత్రమే ఉపయోగించాలి. ఫలితంగా పాత్రలపై ఎలాంటి గీతలు పడకుండా జాగ్రత్త పడచ్చు. అలాగే స్టీల్ గిన్నెలను శుభ్రం చేసిన తర్వాత వాటిని మెత్తని వస్త్రంతో తుడుచుకొని కాసేపు ఆరబెట్టాలి.

**మాడిపోయినప్పుడు...** సాధారణంగా స్టీల్ పాత్రలు మాడిపోయినప్పుడు బ్రౌన్ కలర్‌లో మరకలు పడడమే కాకుండా అవి పాత్ర ఉపరితలానికి చాలా గట్టిగా అతుక్కుని కూడ ఆఉండిపోతాయి. ఇలాంటి వాటిని తొలగించాలంటే ముందుగా ఆ పాత్రలో నీళ్లు పోసి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత అందులో రెండు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. ఇలా చేయడం వల్ల పాత్రకు అంటుకున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగిపోతాయి. తర్వాత నైలాన్ స్క్రబ్‌తో పాత్రలను శుభ్రం చేయడం ద్వారా మాడిపోయిన మరకలన్నీ పూర్తిగా వదిలిపోతాయి.

**వెనిగర్‌తో...** పాత్రల్లో పాలు లేదా నీళ్లు ఎక్కువగా మరిగించినప్పుడు ఖనిజాలు ఎక్కువగా చేరడం వల్ల అడుగుభాగం అట్టినట్లుగా తయారవుతుంది. ఇలాంటప్పుడు మూడువంతుల నీళ్లలో 1/3 వంతు వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలో పోయాలి. తర్వాత కాసేపు కదపకుండా పక్కన పెట్టాలి. కొద్ది సేపటి తర్వాత వేడినీళ్లతో ఆ పాత్రని శుభ్రం చేయడం ద్వారా అడుగుభాగంలో చేరిన ఖనిజాలను పూర్తిగా తొలగించవచ్చు.

**స్టీల్ మెరవాలంటే...** స్టీల్ పాత్రలు ఎప్పుడూ మెరుస్తూ ఉండాలంటే అందుకోసం బేకింగ్ సోడా, నీళ్లు కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ఒక క్లాత్ సహాయంతో పాత్రలకు అప్లై చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నీటి మరకలు పడకుండా మెత్తని వస్త్రంతో తుడిచి ఆరబెట్టు కోవాలి. ఇలా చేయడం వల్ల స్టీల్ పాత్రలు ఎప్పుడూ కొత్తవాటిలా మెరుస్తూ ఉంటాయి.❑

## డొంకలపర్తిలో 2వేల మందికి అన్నదానం



బూర్జ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

బూర్జ మండలం డొంకలపర్తి గ్రామంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. వరసిద్ధి వినాయక పూజ మహోత్సవాల సందర్భంగా సుమారు 2వేల మందికి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జద్దు కృష్ణ, చిన్నంనాయుడు, బాలరాజు, గుమ్మడి రామునాయుడు, అప్పలనాయుడు, యువకులు, స్థానికులు, పరిసర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. అలాగే జీడీవలస గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

## గణేష్ పూజలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి



టెక్కలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

టెక్కలి మండలం గంగాధరపేటలో గ్రామపెద్దలు ఏర్పాటు చేసిన గణేష్ పూజల్లో ఆదివారం మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, గొరంట కృష్ణారావులు పాల్గొని పూజలు చేసి అనంతరం అన్న ప్రసాద వితరణలో సేవలందించారు.

## ఐటి ఉద్యోగులను అడ్డుకోవడం అన్యాయం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టుకు నిరసనగా నిరసన తెలిపేందుకు తెలంగాణ నుంచి వచ్చిన ఐటి ఉద్యోగులను ఆంధ్రా పోలీసులు అడ్డుకోవడం విచారకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సామూహికంగా శాంతియుత నిరాహారదీక్షలు టీడీపీ శ్రేణులు చేపడుతున్నారు. దాంట్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఉన్న ముందుచూపుతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి ఐటి రంగాన్ని ముందుకు తీసుకు వచ్చారన్నారు. ఫలితంగా ఎంతో మంది ఐటి రంగంలో ఉపాధి కలిగించారన్నారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడితే వెసులుబాటు ఉండన్నారు. ఈ నిరాహారదీక్షల్లో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావులు, తర్ర రామకృష్ణ, మట్ట సుందరమ్మ పురుషోత్తం, సంతబొమ్మాళి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, బగాది శేషగిరి, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టీఎన్‌టీయూసీ టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, బోర అప్పారావు, రెడ్డి అప్పన్న, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## భారీ అన్నసంతర్పణ



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని విద్యుత్ నగర్‌లో వినాయక నవరాత్రులు పురస్కరించుకుని ఆదివారం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే శ్రీసూర్యతేజ మోడరన్ రైస్‌మిల్లు ఆవరణలో మిల్లు యజమాని సకలాబత్తుల వైకుంఠరావు వారి కుమారుల ఆధ్వర్యంలో వందలాదిమంది భక్తులకు అన్నప్రసాదాన్నందజేశారు. ఈ కార్యక్రమాల్లో లఖినేని శ్రీనివాసులు(న్యాయవాది), ఉపాధ్యాయులు సామ సంజీవరావు, లఖినేని కరుణకుమార్, అప్పన్న, ఎల్.గోవిందరావు, పి.మాధవరావు, ఆర్.రంగారావు, భక్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అమ్మోరు వ్యాధితో పశువులు మృతి



కంచిలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కంచిలి పంచాయతీ పరిధిలో గల గొల్లకంచిలి గ్రామంలో పశువులకు అమ్మోరు వ్యాధి సోకి మృత్యువాత పడుతున్నాయి. గత కొంత కాలంగా పాడి రైతులు తమకు చెందిన పశువులకు అమ్మోరు వ్యాధి సోకడం వల్ల విలువైన పాడి పశువులు మృత్యువాత పడుతుండడంతో పాడి రైతులంతా లబోదిబోమంటున్నారు. 20, 30వేల విలువ గల పశువులు ఆదాయాన్ని ఇస్తాయని ఆశ పడుతుంటే మరో పక్క ఈ వ్యాధి సోకి రోజుకో పశువు మృత్యువాత పడుతున్నాయి. వైద్యులు చికిత్స అందజేస్తున్నప్పటికీ తమ విలువైన సంపద పోతుండడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక్కో ఆవు నుంచి మరో ఆవుకు ఈ వ్యాధి సోకడంతో ఒక దాని వెంట మరొకటి చనిపోతున్నాయి. పశువైద్యాధికారులు పూర్తిస్థాయిలో గ్రామాల్లో పర్యటించి రైతులకు సూచనలు చేసి ఈ విలువైన సంపదను కాపాడాలని కోరుతున్నారు.

## బదిలీ అధికారులకు ఘన సన్మానం



కంచిలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కంచిలి మండలంలో వివిధ సచివాలయాల్లో పనులు చేస్తూ బదిలీ అధికారులకు ఘన సన్మానం జరిగింది. ఆదివారం ఎంఎస్‌పల్లి గ్రామం వద్ద సచివాలయంలో బదిలీపై వెళ్లిన ఆరుగురు సంక్షేమ విద్యాసహాయకులకు మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తూ బదిలీ అయిన బృందావన మహాపాత్రోకు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి దుశ్శాలువ, బొకేతో ఘనంగా సన్మానించారు.

## చర్చిలో టీడీపీ నేతలు ప్రార్ధనలు



వంగర, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్ ఆదేశాల మేరకు ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం కార్యక్రమంలో భాగంగా మండలంలో గల అరసాడ చర్చి వద్ద తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు లచ్చుబుక్తల ధనలక్ష్మి, మండల తెలుగు యువత అధ్యక్షులు బెజ్జిపురపు రవి, సీనియర్ నాయకులు లచ్చుబుక్తల కృష్ణమూర్తి, చింత అప్పలనాయుడు, వేగిరెడ్డి మురళి, పడాల రవి, బెవర భాస్కరరావు, తిర్లంగి సింహాచలం, కె.నరసింహులు, బౌరోతు వైకుంఠరావు, అభిమానులు, కార్యకర్తలు, చంద్రబాబు కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది.

## రిషింగిలో అన్న సంతర్పణ



వంగర, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలో గల రిషింగి గ్రామంలో అన్న సమారాధన జరిపించారు. హైదరాబాద్‌లో ప్రముఖ కంపెనీలో డైరెక్టర్‌గా పని చేస్తున్న శ్రీలంక రామకృష్ణ, పుష్పలత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 2వేలు వరకూ ఆ గ్రామ, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వినాయకుని అన్న ప్రసాదాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమం రుషింగి గ్రామపెద్దలు ఎలకల శ్రీనివాసరావు, అన్ననాయుడు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ఎలకల సాయికిరణ్, బెవర దేవిప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వినాయక లడ్డును రూ.16,001కి కైవసం చేసుకున్న బాడాన



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆదివారం వినాయక లడ్డును వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు చేపట్టిన ఈ కార్యక్రమంలో బాడాన జగ్గారావు 16,001 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. జగ్గారావుకు మాజీ ఉపముఖ్యమంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట నియోజకవర్గం సీనియర్ శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకుడు గొండు మురళి ప్రసాదాన్ని అందజేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



కొత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కొత్తూరు మండలానికి చెందిన మారుమూల గిరిజన గ్రామమైన కాకరగూడలో ఎపి సిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మరియు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పి ఎస్.వెంకటరావుల ఆధ్వర్యంలో ఆదిఆరం ప్రకృతి వ్యవసాయంపై గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచమంతా ప్రకృతి వ్యవసాయం వైపే చూస్తుందని గుర్తు చేశారు. రసాయన ఎరువులతో పండించే పంటలు తిని ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నామని రైతులకు వివరించారు. పూర్వం గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాలు పండించే వారు ఎక్కువగా ఉండేవారని అన్నారు. కానీ ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాల పంటల ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక దిగుబడులు కోసం రసాయన ఎరువుల వెంటపడే రైతులు ఎక్కువయ్యారని తెలుపుతూ రసాయనిక ఎరువులతో పండించే పంటల వాడకం ఎక్కువై మనిషి అనేక అరారోగ్యాల బారిన పడి ఆసుపత్రుల పాలయ్యే వారి సంఖ్య రోజురోజుకు ఎక్కువవుతుందని గిరిజన రైతులకు అవగాహన పరిచారు. ఇప్పటికైనా గిరిజన రైతులు మేల్కోని గిరిజన సాంప్రదాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడానికి అసరమైన అన్ని రకాల సదుపాయాలు పండించడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ప్రాజెక్ట్ ద్వారా కల్పిస్తామని తెలుపుతూ గ్రామంలో ప్రాజెక్ట్ సిబ్బంది, ఐసిఆర్‌పి ఎస్.వెంకటరావు సేవలు నిత్యం అందుబాటులో ఉంటాయని ఆయన తెలుపుతూ గ్రామంలోని ప్రతి రైతు ఐసిఆర్‌పి సేవలు సద్వినియోగ పర్చుకుని ప్రకృతి వ్యవసాయంతో గ్రామాల్లో ఆదర్శవంతమైన గ్రామంగా నిలవాలని మాస్టర్ శిక్షకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పి ఎస్.వెంకటరావు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాయమాటలతో ఉద్యోగులను మోసం చేసింది



నరసన్నపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

నరసన్నపేట పాతతాలుక కేంద్రంలో ఫ్యాఫ్టో అధ్యక్షుడుగా చింతాడ ధర్మారావు ఆధ్వర్యంలో జిపిఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానమే అత్యంత ప్రమాదకరమైనదని, దానిని రద్దు చేస్తానని మాయ మాటలు చెప్పి అంత కంటే ఎక్కువ నష్టంను ఉద్యోగులకు కలిగించే జిపిఎస్‌ను అమలు చేయడంను తీవ్రంగా ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిపిఎస్ ఆమోదించేది లేదని, ఓపిఎస్ మాత్రమే ఆమోదయోగ్యం అని జిపిఎస్‌ను రద్దు చేసి తీరాలని తీర్మానం చేశారు. అనంతరం నిరసన పత్రాన్ని స్థానిక తహశీల్దార్‌కు, ఎంఈఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీరామమూర్తి, బుద్దాల కేశవరావు, కె.వైకుంఠరావు, బాడాన రాజు, చమల్ల వెంకటేశ్వరరావు, సిపిఎస్, ఈపిఎస్ పోరాట సంఘం సభ్యులు రువ్వ నరసింహులు మాస్టారు, వేణు మాస్టారు, ఉమాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై గొర్రెలు మృతి



కొత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం సాయంత్రం పిడుగులతో కూడిన వర్షం పడింది. ఈపిడుగులతో కూడిన వర్షానికి పారాపురం గ్రామానికి చెందిన బమ్మిడి రామారావు బమ్మిడి చిన్నారావు బుద్ధ రామారావులకు చెందిన ఆరు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇదే విషయాన్ని బాధితులను అడుగగా ఆదివారం ఉదయం గూనభద్ర గ్రామ శివారున గొర్రెల మందను మేపుకు తీసుకెళ్లామని సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం రాగా తోటలోకి గొర్రెలను పంపించినా ఫలితం దక్కలేదని బాధిత కుటుంబాలు విలపిస్తున్నాయి. పిడుగుపాటుకు గురై చనిపోయిన గొర్రెల యజమానులకు ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబాలతో పాటు పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## అవగాహనతోనే స.హ చట్టం అమలు

### ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జె.శ్రీనివాసరావు



ఆమదాలవలస, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన కోసం రూపొందించిన సమాచార హక్కు చట్టం-2005 పై ప్రజలకు పూర్తి అవగాహన కల్గినప్పుడే స.హ. చట్టం పటిష్టంగా అమలు జరుగుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి జె.శ్రీనివాసరావు అన్నారు. ఐక్యవేదిక ఆమదాలవలస శాఖ సారధ్యంలో ఆదివారం పట్టణంలోని లక్ష్మీనగర్‌లో స.హ. చట్టంపై అగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులు, బాధ్యతలపై ప్రజలు అవగాహన పరులు కావాలన్నారు. వ్యవస్థలోని అలసత్వం పోవాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంగటి వెంకటరమణ మాట్లాడుతూ సమాచారం కోరుతూ ధరఖాస్తు చేయడం ఎలా? అన్న అంశంపై సభ్యులకు అవగాహన కల్పించారో ఐక్యవేదిక అధ్యక్షులు యం.రామకృష్ణారావు కార్యక్రమానికి నేతృత్వం వహించారు. కార్యక్రమంలో భాగంగా బేర్‌యాక్ట్ (స.హ. చట్టం 2005)పై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.ధర్మారావు, కోశాధికారి బి.రమణమూర్తి, సమన్వయకర్తలు ఎస్.రాంబాబు, డి.వెంకటకుమార్, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆర్మీ మేజర్ జనరల్ పర్యటన



ఆమదాలవలస, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మేజర్ జనరల్ రాకేష్ మనోచ, సేనా మెడల్, విశిష్ట సేవా మెడల్ సతీసమేతంగా ఆదివారం శ్రీకాకుళం జిల్లా విచ్చేశారు. ఆయనతోపాటు కల్నల్ విజయన్ మరియు స్టేషన్ హెడ్ క్వార్టర్స్ విశాఖ నుంచి కల్నల్ పాండే కూడా వచ్చారని వీరిని జిల్లా హైవే దగ్గర పోలీస్ వారి ప్రోటోకాల్ వెహికల్ ఫాలో అయ్యిందని జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం తెలియజేశారు. మన జిల్లాలో నున్న రెండు మిలటరీ క్యాంటీన్‌లు ఒకటి పలాసలో ఇంకొకటి శ్రీకాకుళంలో ఈ క్యాంటీన్‌లను తనిఖీతో పాటు జిల్లాలో ఉన్న మాజీ సైనికులను, వీర నారీమణుల వెల్ఫేర్ మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేజర్ జనరల్ మాజీ సైనికులకు వీర నారీమణులకు ఏ విషయంలోనైనా నేను ఉన్నానని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో నలుగురు వీర నారీమణులకు ఒక్కొక్కరికి 15వేలు రూపాయలు చొప్పున చైర్మన్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా పూజమనోచా చేతులు మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ, జిల్లా ఇసిహెచ్ఎస్ పోలిక్లీనిక్ అధికారి విశ్రాంత కల్నల్ ఎం.నారాయణరావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ వెటరన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, కటకం జిల్లా యూనిట్ రన్ క్యాంటీన్ మేనేజర్ టి.కృష్ణారావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య హానరరీ చైర్మన్ ఎస్.ఎస్.ఎల్.మూర్తి మరియు జిల్లా నలుమూలల నుంచి మాజీ సైనికులు, వీర నారీమణులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన లక్ష ఉండ్రాళ్ల పూజ



రేగిడి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకాకుళం పట్టణంలో గల విశాఖ ఎ కాలనీలో వేంచేసిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు బాలమురళీశర్మ పర్యవేక్షణలో ప్రసాద్‌శర్మ సహకారంతో శ్రీవినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవినాయకునికి ప్రీతికరమైన లక్ష ఉండ్రాళ్ల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు బాల మురళి శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీవినాయక నవరాత్రి మహోత్సవంలో భాగంగా మొదటి రోజు నుంచి శ్రీలక్ష్మీ గణపతి స్వామికి అభిషేకం కార్యక్రమంతో ప్రారంభించి ఉదయం, సాయంత్రం రెండు పూటలా పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదివారం విద్యార్థులచే శ్రీ మహాగణపతికి ప్రీతికరమైన ఉండ్రాళ్ల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి మహత్తర లక్ష ఉండ్రాళ్ల పూజా కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని విద్యార్థులు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే సోమవారం సామూహిక సత్యన్నారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని మంగళవారం విశేష లక్ష పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజలు నిర్వహించి ఉద్వాసన చెప్పడం జరుగుతుందని సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు బాల మురళిశర్మ, సహాయకులు ప్రసాద్‌శర్మ, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బూర్జ మండలం చీడిలసలో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు. ప్రభాతవార్త-బూర్జ

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో సిరిపురం హవా





మందస, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో మందస మండలం సిరిపురం ఉన్నత పాఠశాలలో ఉన్న విభిన్న ప్రతిభావంతుడు 10వ తరగతి చదువుతున్న పొట్టి రమేష్ అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ దక్కించుకున్నాడు. విభిన్న ప్రతిభావంతుపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారానే సాధ్యమైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులను సమ దృష్టితో అన్ని ఆటలలో పాల్గొనేటట్లు చేయడం ద్వారానే వారిలో మానసిక స్థైర్యం పెరుగుతుందని పాఠశాల వ్యాయామం ఉపాధ్యాయులు బి.బాబూరావు తెలిపారు. పొట్టి రమేష్‌ను ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.

## అండర్ -18 బాలబాలికల రగ్బీ ఎంపికలు



టెక్కలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అండర్ 18 బాలబాలికలు రగ్బీ ఎంపికలు శనివారం ప్రిన్సిపాల్ గోవిందమ్మ ప్రారంభించారు. మొత్తం టీం 24 మందికి ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారులు ఉద్దేశించి ప్రిన్సిపాల్ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి మన శ్రీకాకుళం జిల్లాకి పేరు తెస్తారని దీవించారు. ఈ ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 1, 2 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ 9వ జూనియర్ చాంపియన్ షిప్ కర్నూలులో జరుగుతుంది. శ్రీకాకుళం రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు వారణాశి గోవిందరాజు ప్రధాన కార్యదర్శి పొన్నాడ పార్వతీశం, ట్రెజరర్ డొంకాన రామకృష్ణ, బాడాన నారాయణరావు, కె.కె.రామిరెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎన్.రమేష్, రాజా, కాపుల రఘునాథరావు, నీలకంఠేశ్వరరావు, ఎస్.శైలజ, శ్యామలరావు, పి.జగదీష్, ఎస్.రమేష్, ప్రియాంక, సీతయ్య, పూర్ణచంద్రరావు, తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థలతోనే సమస్యల పరిష్కారం సాధ్యం



కొత్తూరు/సారవకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సారవకోట మండలం గొర్రిబంద సచివాలయ పరిధిలో బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం సచివాలయ స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ ఇంటర్‌ఫేస్ మీటింగ్‌కు గొర్రిబంద సచివాలయం నుంచి గ్రామ రెవెన్యూ అధికారి మరియు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. ఇంటర్‌ఫేస్ మీటింగ్ ముఖ్య ఉద్దేశాన్ని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వెంకటరమణ వివరించారు. అలాగే గొర్రిబంద సచివాలయ పరిధిలో పని చేస్తున్న బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ ఎన్‌టైటిల్‌మెంట్ కోఆర్డినేటర్లు ఎం.గౌతమ్ సిద్ధు, టి.ధర్మారావులు మాట్లాడుతూ మండలంలో ప్రాజెక్ట్ దత్తత గ్రామాల్లో అర్హత కలిగి సంక్షేమ పథకాలకు మినహాయించబడి దూరంగా ఉన్న కుటుంబాల సమస్యలను సంబంధిత సచివాలయ మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అర్హుల సమస్యల పరిష్కారానికి లబ్ధిదారులకు, ప్రభుత్వ అధికారులకు మధ్య సందానకర్తగా వ్యవహరిస్తూ అవసరమైన వేదికను ఏర్పాటు చేయడమే బ్రెడ్స్ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కమ్యూనిటీ అందరూ ఇటువంటి ఇంటర్ ఫేస్ మీటింగులను సద్వినియోగ పర్చుకోవాలని సచివాలయ సిబ్బంది, బ్రెడ్స్ వాహిని ప్రాజెక్ట్ సిబ్బంది సమావేశానికి హాజరైన సభ్యులకు సూచించారు. అనంతరం గొర్రిబంద సచివాలయ పరిధిలో ఉన్న పలువురు వారి సమస్యలను సచివాలయ అధికారుల దృష్టికి ధరఖాస్తుల రూపంలో తీసుకెళ్లారు. ధరఖాస్తులను పరిశీలించిన సచివాలయ సిబ్బంది పరిష్కారానికి అలాగే ప్రాజెక్ట్ ఎన్ఎఫ్ కోఆర్డినేటర్లు మహేష్, సూర్యనారాయణలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతల గురించి వివరించారు. అదే మాదిరిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు లాభాలు తదితర అంశాలపై సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. కృషి చేస్తామన్నారు.

## చంద్రబాబు కోసం త్యాగాలు చేస్తాం.. మా నాయకుడే మాకు ముఖ్యం



-వీరఘట్టం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు కోసం తామంతా త్యాగాలు చేస్తామని ఎప్పటికీ ఆయనతోనే పయనిస్తామని చెబుతూ వీరఘట్టం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. తమ ప్రియతమ నాయకులు నారా చంద్రబాబునాయుడుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా ఎంతో ఉత్సాహంగా సెలవు రోజు ఆదివారం కూడా మండల కేంద్రం వీరఘట్టంలో రిలే నిరాహారదీక్షను కొనసాగించారు. ఎప్పటికీ చంద్రబాబునాయుడుతోనే ఉంటామని, ఆయన వెంటే నడుస్తామని తెలుగుదేశం పార్టీతో కార్యకర్తలను ఎవరూ విడదీయలేరంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ గుర్తించారని వారన్నారు. ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 12వ రోజు స్టేట్ బ్యాంక్ పక్కన పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ చేపడుతున్న నిరాహారదీక్షలో మాజీ ఎంఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మండల శాఖ అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులు బల్ల హరిబాబు, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, టిడిపి నాయకులు వెలగాడ శ్రీనివాసరావు, వావిలపల్లి కుమారస్వామి, నీలకంఠం, జామి సింహాచలం, రాయిపల్లి రత్నాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయకచవితి వేడుకలు



మెళియాపుట్టి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏడవ రోజు కావడంతో మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వాహకులు యువత పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పలువురు యువత మాట్లాడుతూ ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించుదామని ఇందు కోసం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.

శ్రీకాకుళంలోని ప్రముఖ కెమికల్ యూనిట్ కొరకు ఫ్యాక్టరీల చట్టం 76 (B) నియమం ప్రకారం పనిచేయుటకు

వెల్ఫేర్ ఆఫీసర్ కావలెను

- అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీలో ఏదైన విభాగములో గ్రాడ్యుయేట్ అయి ఉండాలి.
- ఏ.పి. రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి పారిశ్రామిక సంబంధాలు / సిబ్బంది నిర్వహణ లో రెండేళ్ల వ్యవధికి తక్కువ కాకుండా డిగ్రీ/డిప్లొమా తో లేబర్ వెల్ఫేర్ ప్రత్యేక సబ్జెక్టుగా కలిగి ఉండాలి.
- తెలుగు బాష పై తగిన పరిజ్ఞానం కలిగి ఉండాలి.
- పై అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈ దిగువ ఇచ్చిన పోస్ట్ బాక్స్ నెంబరుకు సెప్టెంబర్ 30వ తేదీ లోగా పంపవలెను.

Box No : 1569
Door No. 1-187, Near Anjineya Swamy Temple, By-Pass Jn, Kushalapuram village, Etcherla mandalam, SRIKAKULAM.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.